# లోకానికి నేనే వెలుగు



# శ్రీసభ - మరియ

(మరియ శాస్త్రం: రక్షణ క్రియలో మరియ పాత్ర)

సంపుటి-44 జూలై - సెప్టెంబర్ 2021 సంచిక-3

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం, హైదరాబాదు

## ప్రచురణ

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయ ప్రచురణలు
రామాంతపురం, హైదరాబాదు.

## సంపాదక వర్గం

ఫాదర్ పిల్లి అంతోని దాస్
ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్
ఫాదర్ దాసి సురేష్ కుమార్
ఫాదర్ కుర్మ తామస్

## గురువిద్యార్థుల బృందం

బ్రదర్ కొప్పర దేవిడ్
బ్రదర్ గోన పీటర్
బ్రదర్ కంకిపాటి అనిల్
బ్రదర్ బొమ్ము మత్తయి
బ్రదర్ కదిరేపోగు జయన్న
బ్రదర్ రామంచ శరత్ కుమార్
బ్రదర్ బాపనపాటి అలెక్స్
బ్రదర్ కంది కిషోర్
బ్రదర్ కొడగంటి శౌరి నిఖిల్ తేజ
బ్రదర్ చాట్ల అలెగ్జాండర్
బ్రదర్ నెకూరి జాయ్ చందు
బ్రదర్ పెండేల ఉమేష్ చంద్ర
బ్రదర్ వంపుగళ్ళ ప్రదీప్ కుమార్

## చందా వివరములు

సంవత్సరానికి మీ చందాను రూ॥ 100/- యం.ఓ., డి.డి.ల ద్వారా
**St. John's Regional Seminary Society, Hyderabad**
పేరున పంపించి మమ్మల్ని ప్రోత్సహించమనవి. అన్ని సంప్రదింపులకు
మరియు మీ విరాళము పంపవలసిన అడ్రస్:

**St. John's Regional Seminary**
Ramanthapur, Hyderabad - 500 013.
Ph: 040-27201427, 27200370, Fax: 27209505
e-mail: stjohnshyd2@gmail.com

# లోకానికి నేనే వెలుగు

సంపుటి : 44 జూలై-సెప్టెంబర్ 2021 సంచిక: 3

# శ్రీసభ - మరియ

## (మరియశాస్త్రం: రక్షణ క్రియలో మరియ పాత్ర)

ఫాదర్ పిల్లి అంతోని దాస్

ప్రధాన సంపాదకులు

మరియు

సంచిక సంపాదకులు

భక్త యోహాను ప్రచురణలు, భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం,

రామాంతపురం, హైదరాబాదు-500 013.

ఫోన్ : 040-27201427, 27200370

E-mail: stjohnshyd2@gmail.com

Website: stjohnseminary.org

# విషయసూచిక

సంపాదకీయం 5

*– ఫాదర్ పిల్లి అంతోని దాస్*

1. మరియ శాస్త్రము – సంక్షిప్త చరిత్ర 7

   *– ఫాదర్ పిల్లి అంతోని దాస్*

2. మానవ రక్షణ ప్రణాళికలో మరియమాత పాత్ర 28

   (లోకానికి వెలుగు శ్రీసభ: 52–59)

   *– బ్రదర్ అక్కురోడ సుధీర్*

3. మరియమాత – శ్రీసభ 41

   (లోకానికి వెలుగు శ్రీసభ: 60–69)

   *– బ్రదర్ ఈగలపాటి ప్రవీణ్*

4. మరియ: మహిళల ఔనత్యం 52

   **(Mulleries Dignitatem - 1988)**

   *– బ్రదర్ గుండ బాలకిరణ్*

5. మరియ: స్త్రీల పరిచర్యలకు ఒక చిహ్నం 63

   **(Mulleries Dignitatem-1988)**

   *– బ్రదర్ కచ్చు వెళంగణి రాజు*

6. గొప్ప సంకేతం 83

   **(Signum Magnum)**

   *– బ్రదర్ కొప్పార డేవిడ్*

**7.** క్రీస్తుని రక్షణ క్రియలో మరియ **91**

**(Redemptoris Mater)**

*– బ్రదర్ చింతగుంట్ల ప్రభుదాస్*

**8.** శ్రీసభ యాత్రలో మధ్యవర్తిగా దేవుని తల్లి **102**

**(Redemptoris Mater)**

*– బ్రదర్ గోలి బాలస్వామి*

**9.** మరియ ఆధ్యాత్మిక మాతృమూర్తి– మధ్యవర్తిత్వం **111**

**(Redemptoris Mater)**

*– బ్రదర్ లక్కా హృదయరాజు*

**10.** దైవార్చనలో మరియ భక్తి ప్రపత్తులు **124**

**(Marialis Cultus)**

*– బ్రదర్ నాగిపోగు వినోద్‌కుమార్*

**11.** పున: ప్రతిష్ట మరియ మాత భక్తి కార్యములు **130**

**(Marialis Cultus)**

*– బ్రదర్ రామంచ శరత్ కుమార్*

# సంపాదకీయం



దేవుని రక్షణ ప్రణాళికలో, పరిశుద్ధ గ్రంథ ప్రవచనాలలో మరియ పాత్ర మహోన్నతమైనది. ఆమె ఎన్నిక అమోఘం: దేవుని సంకల్పంలో నుండి ఆమె జనించింది. ఆమె వ్యక్తిత్వం విశిష్టం: ఆమె పిలుపు పాత్రను స్వీకరించడంలో చూపిన ఔదార్యం ఆదర్శనీయం. ఆమె సమర్పణం సాహసోపేతం: అగోచరమైన ప్రక్రియలో ఎటువంటి అవిశ్వాసం చూపకుండా, సందేహానికి దాసోహం కాకుండా, దేవుని వైపు ఉండాలని నిర్ణయించుకుంది. మాటలు అర్థం కాకున్నా, మౌనంగా అంగీకరించింది. మహిమ అదృశ్యమైన ఉన్నా, మోదముతో ఆహ్వానించింది.

మొత్తం మానవాళి చీకటి లోకంలో నిద్రిస్తున్న వేళ, ఆమె నిరీక్షణ కళ్ళతో దైవరాజ్య ఆగమనముకై ఆకాంక్షించింది. ఆ దైవరాజ్య ఆవిష్కరణకు తానే అంకురార్పణ చేయాలి అని పిలుపు అందినపుడు, వెనకడుగు వేయకుండా, వెనుదిరిగి చూడకుండా, ఆ 'దైవ వాక్కు' ను తన గుండెలో, తన గర్భంలో పదిలపరచుకుంది, ప్రపంచానికి అందించింది. కొట్టం నుండి కొయ్య (పశువుల కొట్టం - యేసు జననం, సిలువ కొయ్య - యేసు మరణం) వరకు తన విశ్వాస ప్రయాణమును ఆపలేదు.

అందుకే మామూలు స్త్రీ దేవుని మాతృమూర్తి అయ్యింది. అందుకే క్రీస్తుని తల్లి, అయన శరీరమైన మనకు తల్లి అయ్యింది. అందుకే ఒక మానవ మాతృరాలు ఒక మహోన్నత రాజ్ఞి అయ్యింది. అందుకే ఆ నూతన ఏవ శ్రీసభకు సుమాతృక అయ్యింది. ఆమె వలె శ్రీసభ కూడా రెండు నైజాలను కలిగి ఉంది: అమ్మ, కన్య. ఆమె వలె శ్రీసభ కూడా జ్ఞానస్నానం ద్వార అనేకమంది బిడ్డలకు జన్మనిస్తుంది. ఆమె వలె శ్రీసభ కూడా పవిత్రాత్మ

శక్తి ప్రభావమున ఎప్పటికీ 'నిత్య కన్య' గా ఉండిపోతుంది. ఇందుకు నిదర్శనం: శ్రీసభ మరియకు ఆపాదించే బిరుదులు, ఆమెకు అందించే భక్తిపూర్వక గౌరవం.

నాటి నుండి నేటి వరకు మరియకు సంబంధించిన ప్రతీ అంశము విశ్వాసుల హృదయాలలో ఆనందమును అధికం చేస్తుంది, భక్తికార్యములను రెట్టింపు చేస్తుంది. మరియ – దేవుని తల్లి అని, మరియ – నిత్య కన్యక అని, మరియ – నిష్కలంక ఉద్భవి అని, మరియ – మోక్షారోపణం అని, లేదా ఇతర ఏ నామమును ఆమెకు ఆపాదించినా, ప్రజల మనసు ఉత్సాహంతో ఉప్పొంగేది, ఆమె యెడల భక్తితో పరవశించి పోయేది. సామాన్య ప్రజల సాధారణ విశ్వాసంలో మరియ పట్ల అసాధారణ గౌరవం కన్పించేది. కొన్నిసార్లు ఇతరులకు ఇది 'అతిగా' – 'అనాలోచితంగా' కనిపించగలదు. కాని, అమ్మలోని మాధుర్యము ఎరిగిన వారు అంతకంటే ఏమి చేయగలరు! మరియలోని మహిమాన్విత జీవితమును గ్రహించినవారు అంతకు మించి ఎలా ప్రవర్తించగలరు! ఆమె ద్వారా పరలోక అనుగ్రహ ప్రభావమును అనుభూతి చెందిన వారు ఇంతకంటే ఎలా కొనియాడగలరు!

మరియ పట్ల చూపించే భక్తి గౌరవం సహేతుకమైనదే అని మనం బలంగా విశ్వసిస్తున్నాము. ఆ భక్తిని పెంపొందింప జేయడానికి, ఒక 'వేదాంత సత్యముగా' ఆమె పాత్రను నిర్మించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. ఆ ప్రయత్నాల, ఆ విశ్వాస పత్రాల సారాంశమే ఈ 'శ్రీసభలో మరియ'. ఇందులో మరియ శాస్త్ర చరిత్రను సంక్షిప్తంగా అధ్యయనం చేయడంతో ఆరంభించబడుతుంది. మరియ పట్ల భక్తిని అధికం చేసుకొని, ఆమెకు పునః ప్రతిష్ట ఆవశ్యకతతో ముగించబడుతుంది. తమ రచనల ద్వార ఈ త్రైమాసిక పత్రికకు సహకరించిన గురువిద్యార్థులందరికి నా కృతజ్ఞతలు. విశ్వాస ఆసక్తితో 'నేనే లోకమునకు వెలుగు' అను భక్త యోహాను ప్రచురిత పత్రికను అధ్యయనం చేస్తూ, ప్రోత్సాహిస్తున్న పాఠకులందరికీ నా శుబాభివందనములు.

ప్రేమతో ... ప్రార్ధనతో... **ఫాదర్ పిల్లి అంతోని దాస్**

# 1. మరియ శాస్త్రము - సంక్షిప్త చరిత్ర



కతోలిక మరియ శాస్త్ర చరిత్రను మనం అవగాహనం చేసుకోడానికి చేసే చిన్ని ప్రయత్నం ఇది. ఆది శ్రీసభ కాలము నాటినుండి ఇరువది ఒకటవ శతాబ్దం వరకు మరియ శాస్త్రమునకు సంబంధించి అనేక వేదాంత సంస్కరణలు, పలువిధాల అధ్యనాలు చోటుచేసుకున్నాయి. వేదాంత శాస్త్ర పరిధిలో మరియ శాస్త్రము ఒక భాగము. మరియ దేవుని తల్లిగా, శ్రీసభ తల్లిగా ఎటువంటి స్థానమును, ఎంతటి విశ్వాస ప్రభావమును చూపుతున్నదో అవగతం చేసుకోవడమే మరియ శాస్త్ర ప్రధాన విశేషము. వేదాంతపరంగా ఈ శాస్త్రము మరియ జీవితమును, శ్రీసభ ఆమెను గౌరవించు విధానమును, పైగా శ్రీసభ పరిచర్యలో, ప్రార్ధనలో, సంగీతంలో కళాఖండాలలో ఆమెకు ఉన్న విశిష్ట స్థానమును పరిశీలిస్తుంది.

చరిత్రలో గమనించదగినది: ప్రాచీన విశ్వాసము నుండి కతోలికులు పరిశుద్ధ కన్య మరియ నామమున అలయములను నిర్మిస్తూనే ఉన్నారు. మరియ పేరిట నెలకొనిన ఆలయాలు ప్రపంచ నలుమూలలా కనిపిస్తాయి. ఆ ఆలయాల నిర్మాణం, అందులోని కళ మరియు చిత్రలేఖనముల ముద్రితములు 'మరియ మాట పట్ల భక్తి' ని వెల్లడి చేస్తున్నాయి. వివిధ దశలలో మరియ శాస్త్రము ఏవిధంగా అభివృద్ధి చెందుతూ వచ్చిందో మనం తెలుసుకుందాం.

## ఆది శ్రీసభలో మరియ:

రెండవ జాన్ పౌలు పాపుగారు అంటాడు: “మరియ గురించి కొన్ని సత్యాలను బాహాటముగా ప్రకటించడానికి అనేక సంవత్సరములు పట్టింది”. మరియ పాత్ర, మరియ శాస్త్రం ప్రాధాన్యత మూడవ శతాబ్దం నుండే ప్రారంభమయ్యింది. మొదటి శతాబ్దపు చివరి అంకంలో లిఖించబడిన నూతనగ్రంధ సువార్తలలో మరియ మొదటి ప్రస్తావన గోచరమవుతుంది. అంతకు ముందు లిఖించబడిన ‘లేఖల’ లో మరియ నామము ఎక్కువగా కనిపించదు. కేవలం గలతీయుల లేఖలో ఒక వచనంలో ‘మరియ’ ప్రస్తావన కనిపిస్తుంది. రెండవ శతాబ్దంలో పునీత ఇరేనేయుసు మరియను ‘రెండవ ఏవ’ అని సంబోధిస్తాడు. మరియ దేవుని సంకల్పమును విధేయతతో అంగీకరించింది. తొలి ఏవ అవిధేయత వలన మానవాళికి శాపగాయము సంభవించింది. మరియ స్వచ్ఛందమైన దైవ ప్రణాళిక అంగీకారము ద్వార దేవుడు ఆ గాయమును రూపుమాపాడు. అందుకే ఆమె ‘రెండవ ఏవ’ అయ్యింది.

మూడు, నాల్గవ శతాబ్దాలలో మరియ గురించి దైవార్చన గేయములు రచించబడినాయి. మూడవ శతాబ్దంలోనే మరియ ‘చిత్రలేఖనములు’ రోములోని ప్రిసిల్లా సమాధులలో కనిపిస్తాయి. నాల్గవ శతాబ్దంలో పునీత అంబ్రోసు మరియను ‘శ్రీసభ మాత’ గా అభివర్ణిస్తాడు. ఈ పిలుపును ద్వితీయ వాటికన్ మహాసభ కూడా రెట్టింపు ఉత్సాహంతో అంగీకరించింది. ప్రాచీన సాంప్రదాయంలోని మరియ శాస్త్రము నేటి ఆధునిక యుగంలో కూడా ఎటువంటి ప్రభావమును చూపుతుందో ఇది తెలుపుతుంది. ఈ విషయాన్నే రెండవ జాన్ పౌలు పాపుగారు 1997లో మరోసారి ధ్రువీకరించడం చూడగలం. నేటికీ కతోలికులు మరియను ‘శ్రీసభ మాత’ గా, ‘మోక్ష రాజ్ఞి’ గా పరిగణించడం చూస్తూనే ఉన్నాము.

ఐదవ శతాబ్దంలో, మూడవ క్రైస్తవ మహాసభ ఒక ప్రశ్నను ఎదుర్కొంది: మరియను ‘దేవుని తల్లి’ (తియోటోకోస్) గా పిలవాలా? లేదా ‘క్రీస్తు తల్లిగా’ (క్రీస్తోటోకోస్)గా సంబోధించాలా? మరియ జన్మనిచ్చిన యేసు, ఒకే వ్యక్తిలో ఇమిడియున్న దేవుడు మరియు మానవుడు. అందుకే ఆమెను ‘దేవుని తల్లిగా’

పిలవాలని అభిప్రాయబడ్డారు. అయితే నెస్తోరియుస్ 'క్రీస్తుతల్లి' కే మొగ్గు చూపాడు. అతడు యేసుని దైవత్వమును శంకించడంలేదు. కాని పుత్రదేవుడు లేదా 'ఆదిలో వాక్కు' (లోగోస్) మరియ కంటే ముందునుండే ఉన్నవాడు కాబట్టి, మరియ కేవలం యేసు అను 'మానవునికి' మాత్రమే జన్మనిచ్చింది కాబట్టి, 'దేవుని తల్లి' అని ఆమెను పిలవడం ఒక అయోమయంగాను, ఒక అబద్ధముగాను అనిపిస్తుంది అని నెస్తోరియుస్ విబేధించాడు. అయితే ఇరువర్గాలు – సభ మరియు నెస్తోరియుస్ – యేసు తండ్రి దేవుని నుండి తన దైవత్వమును స్వీకరించాడని, తన తల్లి నుండి మానవత్వమును స్వీకరించాడని అంగీకరించాయి. సభ అధిపతి పాపుగారు ఇంకో ఆలోచన ముందుకు వేసాడు. మరియను 'దేవుని తల్లిగా' అంగీకరించకపోతే రెండు ఇబ్బందులు వస్తాయి: మొదటిది, యేసులో దైవత్వం లేదు. రెండు, యేసులో 'దేవుని కుమారుడు' మరియు 'మరియ కుమారుడు' అను ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. అందువలన మరియను దేవుని తల్లిగా పిలవాలి. ఇందుకు ఆ సభ మొత్తం ఆమోదం తెలిపింది. యేసులో అవిభజనమైన దైవత్వం మానవత్వం మిళితమై ఉన్నాయి అని దృవీకరించింది. వాస్తవంగా ఈ ప్రశ్న 'క్రీస్తు శాస్త్రము' నకు – క్రీస్తు తత్త్వమునకు చెందినది. ఈ ప్రశ్నను నాల్గవ క్రైస్తవ మహాసభ పరిశోదిస్తుంది. అయితే మరియకు సంబంధించి ఆమె 'దేవుని తల్లి' అని అనేక విశ్వాస సంఘాలు అంగీకరించాయి. అందులో రోమను కతోలిక సంఘము, తూర్పు మరియు పశ్చిమ అర్థడాక్ష్ సంఘాలు, లూథరన్, ఆంగ్లికాన్ సంఘాలు ఉన్నాయి. ఇతర క్రైస్తవ సంఘాలు నాటికి ఈ బిరుదును అంగీకరించలేదు.

## మధ్య యుగంలో మరియ:

మధ్య యుగంలో మరియ శాస్త్రము అభివృద్ధి పథంలో సాగింది. ఆరవ శతాబ్దంనుండి 'మరియ మోక్షరోపణం' పై విశ్వాసం అధికమవుతూ వచ్చింది. తూర్పుదేశాలలో, పశ్చిమ దేశాలలో ఈ పండుగను ఆగస్టు 15న జరుపుకోవడం ప్రారంభించారు. ఈ యుగంలో మరియ శాస్త్రమును ముందుకు తీసుకొని వెళ్ళిన వారు అనేక మంది ఉన్నారు. వారిలో ప్రముఖులు: సిరియా దేశ ఏప్రాయిం మరియు జాన్ దమసిన్.

సంవత్సరాలుగా 'నిష్కళంక ఉద్భవి' అను విశ్వాస ప్రకటనకు సంబంధిత అంశాలు ఎప్పటికప్పుడు ప్రచారంలో ఉంటూనే ఉన్నాయి. ఇంగ్లాండ్ లో ఈ 'నిష్కళంక ఉద్భవి' మహోత్సవం తొమ్మిదవ శతాబ్దం నుండే అధికారిక దైవార్చన పండుగగా నిర్వహింపబడుతుంది. ఈ యుగంలోనే, మరియ 'పరిశుద్ధమైంది', 'నిష్కళంకమైనది' అని పునీత అన్సేలం సహచరుడు ఈడ్మేర్ బాహాటంగా ఉద్ఘాటించాడు, మరి ఆ తర్వాత చిన్న అన్సేలం దానిని వ్యాపింప జేశాడు. ఈ విశ్వాస ఆచారం ఇంగ్లాండ్ నుండి వచ్చింది కాబట్టి దీనిని పునీత బెర్నార్డ్, హేల్స్ నుండి అలెక్షాండరు మరియు పునీత బోనవెంతుర్ 'ఒక పరదేశీ విశ్వాసం' – అన్య విశ్వాసం – గా భావించి, నిరాకరించారు. పునీత థామస్ అక్వినాసు కూడా 'మరియ నిష్కళంక' అను ప్రకటనను తృణీకరించాడు. అయితే శ్రీసభ దృఢమైన సంకల్పమును అంగీకరించాడు. అక్వినాసు మరియు బోనవెంతుర్ ఇద్దరు కూడా 'మరియను ఎటువంటి పాపకళంకము సోకలేదు' అని విశ్వసించారు. అయితే ఈ అనుగ్రహము ఆమె గర్భధారణ సమయంలో ఇవ్వబడలేదు అని వారు అభిప్రాయమును వెలిబుచ్చారు.

ఈ మధ్యయుగంలో మరియను గురించి రచనలు చేసిన వారు ఎక్కువగా మఠజీవితమునకు చెందినవారు. పన్నెండు పదమూడు శతాబ్దాలలో ఐరోపాలో కన్యమరియ పట్ల భక్తి అధికం అయ్యింది. ముఖ్యంగా, పునీత బెర్నార్డ్ మోక్షరోహణ పండుగ వేడుకలలో భాగంగా 'రక్షణలో మరియ పాత్ర' గురించి బోధించాడు. 'కన్యతల్లి స్తుతులు' అను మరియ శాస్త్రమును గురించిన ఒక పుస్తకమును కూడా ఆవిష్కరించాడు. ఈయన మరియ శాస్త్ర ప్రబోధనలు అనేకమందిని ప్రేరేపించాయి. 1953లో పన్నెండవ భక్తినాథ పాపుగారు కూడా 'మరియ, సంద్రముల నక్షత్రమా' అను బెర్నార్డ్ వాక్యమును గుర్తుకు చేసుకున్నాడు. ఈ యుగంలోనే మరియ చిత్ర లేఖనములు కూడా కనిపిస్తాయి. మరియ 'జ్ఞానపీఠము' అని సంపూర్ణ దైవజ్ఞానం కల్గిన బాలయేసుని తన ఒడిలో మోయు మరియగా చిత్రీకరించారు.

వేదాంత పరంగా ఈ యుగంలో చోటుచేసుకున్న ఒక గొప్ప విభేదము: 'నిష్కలంక ఉద్భవి మరియ' అను ప్రకరణము. పునీత పాదువ అంతోని (1195–

1231) మరియకు పాపం సోకలేదని, ఆమె కళంకం లేనిదని గట్టిగా బోధించాడు. మరియ గురించి అయన చేసిన అనేక బోధనలు ఆయన మరణానంతరం కూడా మరియ శాస్త్ర రూపు రేఖలను మార్చివేశాయి.

ముఖ్యముగా జాన్ డన్ స్కాటస్ ఈ విశ్వాస ప్రకటనకు ఊతమిచ్చాడు. ఈ ప్రకటనకు ఉన్న అభ్యంతరాలను తొలగించడానికి స్కాటస్ ఒక పరిష్కారము సూచించాడు: “మరియ ‘నిష్కలంక అనుగ్రహము’ ఆమెను క్రీస్తు విమోచన నుండి వేరు చేయలేదు. పైగా క్రీస్తు సిలువ మరణ ఫలము బట్టి ఆమె ముందస్తుగానే రక్షింప బడింది.” తర్వాత ఆయన అనుచరులు దీనిని ఉటంకిస్తూ దృఢముగా ప్రకటించారు: “దేవుడు చేయగలడు, దేవుడు చేస్తే మంచిది, అందుకే అయన చేసాడు.” అక్కడనుండి ఇక ఈ ఆలోచన ప్రచార వేగమును అందుకుంది: మరియ గర్భధారణ క్షణములోనే ఆమె జన్మపాపమునుండి ప్రక్షాళన కావించబడింది. ఇది దైవ సంకల్పం. ఇది దైవ కార్యం: మొదటినుండి మరియ జన్మ పాపమునకు దూరంగా ఉంచబడింది.

దాదాపుగా మధ్య యుగ ముగింపు సమయానికి నాల్గవ క్లెమెంట్ పాపుగారు మరియ పండుగలను దైవార్చన క్యాలండర్ లో పొందుపరచి, సుస్థిరం చేసాడు. అయన ‘మరియ ఏడు ఆనందాలు’ అని కూడా ఒక పద్యమును రచించాడు.

## పునరుజ్జీవము – శిల్పకళా శైలి యుగము: మరియ(1400–1700)

పదమూడవ శతాబ్దం నుండి ‘పునరుజ్జీవ యుగము’ లో బాగంగా మరియకు సంబంధించిన ‘చిత్ర కళా, శిల్ప కళా’ వ్యక్తీకరణం ప్రారంభం అయ్యింది. ఆకాలంలో మరియ పేరిట నిర్మితమైన దేవాలయాలలో ఈ కళా శైలి కనిపిస్తుంది. ఈ కళా గురువులు బొత్తిచెల్లి, లియోనార్డో దా వించి, రాఫయేలు ముందు ఉంటారు. పునీత అస్సిసి ఫ్రాన్సిస్ కూడా ఇటువంటి నైపుణ్యమును కనబరిచాడు. ‘పశువుల కొట్టము’, ‘శ్రమల మార్గం – సిలువ మరణము’ అను కళాప్రదర్శన అయన సృజనాత్మకలో జనించినవే. ఈ ఫ్రాన్సిస్కన్ సభ నుండి మరియ గురించిన ఆధ్యాత్మికత అభివృద్ధి చెందింది. ముఖ్యంగా కొన్ని పండుగలు: మరియ సమర్పణ పండుగను పరిచయం చేయడం (1472), అంతవరకు కొంత భాగానికి పరిమితమైన ‘మరియ సందర్శన’

(1475) ఇప్పుడు సమస్త శ్రీసభ పండుగగా విస్తరించడం, 1263 నుండి ఈ సభ జరుపుకుంటున్న 'మరియ నిష్కళంక' పండుగ అధికారికంగా చేయడం ఇందులోని ప్రధాన అంశాలు. 1453 వ సంవత్సర కాలంలో కాంస్తంటినోపుల్ సామ్రాజ్యం పతనమైనపుడు తూర్పు దేశాల నుండి అనేకమంది మతాధిపతులు/ గురువులు ప్రాశ్చాత్య దేశాలకు వలస వెళ్ళినపుడు, తమతో పాటు 'చిత్రకళా సంప్రదాయము' ను వారు తీసుకొని వెళ్లారు. ఈ కాలంలో మనకు కనిపించే గొప్ప కళాఖండం: కారుణ్య మాత లేదా 'మాతేర్ దోలరోస' లేదా 'వ్యాకుల మాత'.

ఇక ప్రోటేస్టంటు సంస్కరణ ఉద్యమం, కతోలిక మరియ శాస్త్రమును 'ఒక దైవద్రోహం' గా, 'ఒక మూర్ఖమైన ఆచారం' గా తప్పు పట్టింది. ఉద్యమ నాయకులు మార్టిన్ లూథర్, జాన్ కాల్విన్ ఒకవైపు మరియ పట్ల, ఆమె నిర్మలత్వం, నిష్కళంక ఉద్భవం పట్ల విశ్వాసం ప్రకటిస్తూనే, మరోవైపు మరియను కొనియాడడం యేసుక్రీస్తు దైవత్వ పాత్రను తగ్గించడమే అని భావించి, మరియ శాస్త్రమును నిరాకరించారు. వారి ఉద్యమం మరో రూపాన్ని సంతరించుకుంది. మతపరమైన కళలను, మరియ స్వరూపములను, చిత్ర పటములను ద్వంసం చేయడం మొదలుపెట్టారు. పైగా, దీనిని విగ్రహారాధనగా చిత్రీకరించి, ఎటువంటి పటములను, స్వరూపములను చేయరాదని తిరస్కార ధోరణి వ్యక్త పరచారు. అయితే 'ట్రెంటు మహాసభ' కతోలిక సాంప్రదాయమును పునర్నిర్మించింది. కళాఖండాలు, చిత్ర లేఖనములు, స్వరూప నిర్మాణాలు 'విగ్రహ ఆరాధన' కాదు అని ధృవపరచి, వాటిని పునరుద్ధరించింది.

అదే సమయంలో కొన్ని యుద్ధాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా టర్కీ దేశం పై యూరోపు యుద్ధం చేసింది. లెపంతో యుద్ధంలో పొందిన విజయమును మరియ సంరక్షణకు ఆపాదించారు. అక్కడ నుండి మరల మరియ 'కళా' ప్రదర్శనం మొదలైంది. మరియను 'పరలోక భూలోక రాజ్ఞి' గా, 'అనుగ్రహ మధ్యవర్తి' గా కొనియాడడం శుభ పరిణామం. 17 వ శతాబ్దంలో ఫ్రాన్సిస్కో సూరేజ్ 'క్రమబద్ధ మరియ శాస్త్రము' నకు నాంది పలికాడు. ఈ మరియ శాస్త్రమును అనేక మంది పాపుగార్లు కూడా అంగీకరించారు. ఐదవ పౌలు

(1617), పదునైదవ గ్రెగొరీ (1622) లో 'మరియ కళంకంతో జన్మించింది అను అంశము సరియైనది కాదు, దాని మేము అంగీకరించము' అని ప్రకటించారు. 1661 లో ఏడవ అలెక్షాన్డర్  పాపుగారు 'మరియ ఆత్మ జన్యపాపము నుండి విముక్తి చేయబడింది' అని చాటాడు. 1708లో పదకొండవ క్లెమెంటు పాపుగారు 'నిష్కళంక ఉద్భవి' పండుగను సమస్త శ్రీసభ పండుగగా పేర్కొన్నాడు. 1716 లో 'జపమాల మాత' పండుగ, 1727 లో 'ఏడు వ్యాకులముల' పండుగను ప్రకటించారు. త్రికాల ప్రార్ధన – ఈ కాలంలో బాగా ప్రాచుర్యం పొందింది. మరియ పట్ల భక్తి, మరియ దేవాలయాల తీర్ధయాత్రలు, మరియమాత ప్రార్ధనలు, మరియ నాటక ప్రదర్శనలు, మరియ గీతాలు, మరియ ఊరేగింపులు, మరియ సంఘాలు ఇవన్నీ ఈ యుగమునకు చెందిన పురోగతి అంశాలు.

## జ్ఞానోదయ యుగంలో మరియ:

ఈ యుగంలో సాంకేతిక పురోగతి, సహేతుక అధ్యయనం అధికంగా కనిపిస్తాయి. అశాస్త్రీయ విశ్వాసానికి ముగింపు పలికి, ప్రతి విషయాన్నీ సూక్షంగా, హేతుబద్దతతో పరిశీలించడం మొదలయ్యింది. ఈ కాలంలో కతోలిక వేదాంతశాస్త్రం, మరియ శాస్త్రం పెను మార్పులను, పలు సవాళ్ళను ఎదుర్కొంది అని చెప్పగలం. శ్రీసభ ఒకవైపు మరియ కన్యత్వం, అనుగ్రహతత్వం గురించి బాహాటంగా ప్రకటిస్తూనే, మరోవైపు మరియ భక్తి కార్యాలను కొద్దిగా నెమ్మదించింది. కొన్ని గురు విద్యాలయాలలో 'మరియ శాస్త్రము' ను తొలగించింది కూడా. అంతేకాదు, పరిశుద్ధ గ్రంధ ఆధారిత పండుగలు, మరియ మోక్షారోపణ పండుగ తప్ప మిగిలిన మరియ పండుగలను సమూలంగా నిషేధించాలని కూడా కొంతమంది వేదాంత బోధకులు అభిప్రాయపడడం కొసమెరుపు.

ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే. మరోవైపు ఈ కాలంలో ప్రసిద్ధిగాంచిన మరియమాత దేవాలయాలు కూడా అనేకం వెలిసాయి. మరియ చిహ్నాలు, మరియ భక్తి కార్యాలు ఈ దేవాలయాలలో ఎక్కువగా దర్శనమిస్తాయి. ఉదాహరణకు, వేనీసు లోని పరిశుద్ధ ఆరోగ్య మరియ దేవాలయం. ఇది ఒక

అంటురోగంనుండి విముక్తిని దయచేసినందుకు మరియ కు స్తోత్రముగా నిర్మించబడింది. ఇందులో మరియ చిహ్నాలు స్పష్టంగా కనిపిస్తాయి: దాని గోపురం మరియ కిరీటమును, దాని ఎనిమిది దిక్కులు మరియ నక్షత్ర అష్టదిక్కులకు సూచకంగా గోచరిస్తాయి.

మరియ వ్యతిరేక ఉద్యమాలు అనేకం ఈ కాలం చూపుతుంది. ప్రపంచీకరణం (లోకిక వాదం) చాల మఠనిలయాలను, మతపరమైన గృహాలను నిర్భందించింది. మరియ తీర్ధ యాత్రలు బాగా తగ్గిపోయాయి, కొన్ని ప్రాంతాలలో కనుమరుగై పోయాయి. కొంతమంది కతోలికులు సైతం 'జపమాల' క్రీస్తును స్మరించుకార్యం కాదు, అది ఒక యాంత్రికమైన ప్రార్ధన అని కొట్టిపారేశారు. కొన్ని స్థలాలలో గురువులు పూజా సమయాలలో 'జపమాల ప్రార్ధన' ను ఖండించారు. కొన్ని అతివిశ్వాస సాంప్రదాయ ప్రాంతాలలో, ముఖ్యముగా బవేరియా మేత్రాసనాలైన పస్సావు లో మరియ గ్రంధాలను, మరియకు సంబంధించిన ఇతర పటాలను, మెడల్స్ ను 1785 లో నిషేదించారు.

చాలామంది 'బెనేదిక్టు' సభ గురువులు, అనేకమంది విశ్వాసుల, ఉద్యామాల, సంఘాల సహకారంతో, మరియ భక్తిని పెంపొందించదానికి ప్రయత్నించారు. ముఖ్యంగా మరియ శాస్త్రమును ప్రాచుర్యం చేయువారు మాత్రం లిగోరి అల్ఫోన్సు (1696–1787) రచించిన 'మరియ మహిమలు' (Glories of Mary), ఇతర మరియ గ్రంథాలలో ఆశ్రయం తీసుకున్నారు. అయినా ఈ కాలంలో కతోలిక మరియ శాస్త్రం ఎక్కువగా అధోగతిని చవిచూసింది అని చెప్పగలం. అయితే 'మరియ గురించి ప్రధాన, ప్రాథమిక అంశాలు' మాత్రం చెక్కు చెదరకుండా అలాగే ఉన్నాయి. వీటినే 19 వ శతాబ్దం అభివృద్ధి చేసింది.

## 19వ శతాబ్దంలో మరియ శాస్త్రం

ఈ శతాబ్దం మరియ శాస్త్రానికి చాల అరుదైన శతాబ్దం. మరియ నిష్కళంక ఉద్భవ విశ్వాస ప్రకటనము ఈ కాలలోనే జరిగింది. 1854 వ సంవత్సరంలో

తొమ్మిదవ భక్తినాధ పాపుగారు దీనిని ప్రకటించాడు. ఆ ప్రకటన సిద్ధపాటులో భాగంగా, అయన, 1851-53 మధ్య కాలంలో, అత్యధిక కతోలిక మేత్రానుల ఆమోదం పొందాడు. సంప్రదాయంగా ఆది నుండి ఒక విశ్వాస పరంపరగా వస్తున్న ఈ 'మరియ నిష్కళంక ఉద్భవము' అను సత్యం కడకు ఈ కాలంలో అధికార సత్య ప్రకటనగా అందించబడింది. దీనికి ఎనిమిది సంవత్సరాల క్రితం, అనగా 1846 లో అమెరికా మేత్రానుల ఏకీకృత ఆమోద ముద్రతో 'నిష్కళంక మరియ' ను పాపుగారు అమెరికాకు పాలకురాలిగా ప్రకటించాడు. మరియ పట్ల విశ్వాసం అధికం అయ్యింది: 108 మంది మొదటి వాటికన్ మహాసభ సభ్యులు మంగళ వార్త ప్రార్ధనలో 'నిష్కళంక మరియ' అను పదమును జోడించాలని, మరియమాత ప్రార్ధనలో కూడా దానిని జతపరచాలని, ఇంకా, 'నిష్కళంక ఉద్భవము' అను ప్రకటనమును శ్రీసభ విశ్వాస ప్రమాణములో పొందుపరచాలని అభిప్రాయబడ్డారు.

మొదటి వాటికన్ మహాసభలో 'మరియ మోక్షరోపణం' అను అంశాన్ని విశ్వాస ప్రకటనకై మద్దత్తు పలుకుతూ తొమ్మిది మరియ విన్నపాలను పొందుపరచారు. అనేకమంది సభ సభ్యులు తొమ్మిదవ భక్తినాధ పాపుగారి ఆలోచనను సమర్ధించారు. మోక్షరోపణకు సమ్మతిని తెలిపారు. ఈ సమయంలోనే 'మరియ సహరక్షకి' అను బిరుదు చర్చకు వచ్చింది కాని, దాని గురించి ఎటువంటి నిర్ణయం చేయబడలేదు. అయితే మరియ మాతృత్వం, అనుగ్రహాల మాతగా ఆమెను కీర్తించారు.

పదమూడవ లియో పాపుగారిని (1878 - 1903) 'జపమాల పాపుగారు' అని సంబోధించే వారు. కారణం, అయన జపమాల గురించి పదకొండు అధికార పత్రాలను వ్రాసాడు, అక్టోబర్ మాసంలో అనుదిన జపమాలను స్థిరపరచాడు. అంతేకాదు, 1883 లో 'జపమాల రాజ్ఞి' పండుగను ఏర్పరచారు. జాన్ హెన్రి న్యూమాన్ మరియ నిష్కళంక స్థితిని ప్రకటిస్తూ ఏవ-మరియ పోలికను, రక్షణక్రియలో ఆమె పాత్రను, రానున్న జీవిత పరమార్ధమును, ఆమె వేడుదల ప్రభావమును గురించి గ్రంధాలు లిఖించాడు.

## 20వ శతాబ్దంలో మరియ శాస్త్రం

1904 లో పదియవ భక్తినాధ పాపుగారు తన అధికార పత్రమైన 'ఆద్ దియెం ఇల్లుం' ద్వారా 'నిష్కళంక మరియ' వేడుకలను నిర్వహించారు. 1950లో పన్నెండవ భక్తినాధ పాపుగారు 'మోక్షరోహణ' ను ఒక విశ్వాస ప్రకటనగా బాహాటంగా తెలియపరచారు. రెండవ వాటికన్ మహాసభ మరియను 'శ్రీసభ మాత' గా ప్రకటించింది. ఈ కాలంలో అనేక మరియ ఉద్యమాలు, సంస్థలు ఏర్పాటు చేయబడినాయి. మరియ భక్తి ఒక్కసారిగా ఊపు అందుకుంది. జపమాలలను ఉచితంగా పంపిణిచేయడం జరిగింది. అనేక మరియ దేవాలయ యాత్రలు చోటుచేసుకున్నాయి. దక్షిణ అమెరికాలో రెండు గొప్ప మరియ దేవాలయ నిర్మాణాలు జరిగాయి: బ్రెజిల్లో అపరిచిద మాత అను జాతీయ పుణ్యక్షేత్రం, తేపెయాకు కొండపై 'గౌదలూపే మాత' దేవాలయం.

**పదియవ భక్తినాధ పాపుగారు (1903-1914):**

1904వ సంవత్సరంలో ఒక అధికార పత్రమును అందించారు. "క్రీస్తులో సమస్తం పునర్నిర్మితం" అను అంశమును చర్చిస్తూ, మరియ పాత్రను అందులో పొందుపరచారు: ఆధ్యాత్మికంగా మనం మరియ బిడ్డలం, ఆమె మన తల్లి. కావున, ఆమె 'అమ్మలా' గౌరవింపబడాలి. క్రీస్తు మనుష్యవతారమెత్తిన దైవవాక్కు, మానవాళి రక్షకుడు. అయన మావవుల వలె ఒక శరీరమును కలిగి ఉన్నాడు. అయన మానవాళి రక్షకునిగా, అయన ఆధ్యాత్మిక, అగోచర శరీరమైన శ్రీసభను తన దేహంగా కలిగి ఉన్నాడు. ఇంకా మరియను ప్రస్తావిస్తూ పాపుగారు ఇలా అంటున్నారు: దేవుని జనితైక కుమారుడు ఈ లోకంలోనికి వచ్చినపుడు మరియ అంగీకారం తెలుపడం మాత్రమే కాదు, ఆయనకు తన 'మానవ స్వభావాన్ని' పంచింది, అందుకే అయన 'మానవుల రక్షకుడు' కాగలిగాడు. అంతేకాదు, రక్షకుని తన గర్భములో మోయు సమయంలో, అయన ద్వార జీవితమును పొందు ప్రతి ఒక్కరిని ఆమె తనలో మోసింది. అందుకే, క్రీస్తు శిరస్సుగా, అయన దేహమునకు ఐక్యమైన విశ్వసులందరూ ఆమెనుండి ఉద్భవించారు అని చెప్పగలము.

### పదునైదవ బెనేదిక్టు పాపుగారు (1914-1922):

పదునైదవ బెనెదిక్టు మరియ భక్తుడు. పలురకాల మరియ పుణ్యక్షేత్రాలలో తాను యాత్రికులకు తన లేఖల ద్వారా మరియ గురించి మాట్లాడారు. మరియను 'బవేరియ' కు పాలకరాలిగా ప్రకటించారు. మరియ 'సహరక్షకి' అను బిరుదుకు తాను ఎప్పుడూ మద్దత్తు తెలిపారు. 'మరియ అనుగ్రహాల మధ్యవర్తి' అను పండుగను కూడా అధికారికంగా చాటారు. మరియకు గురువస్త్రాలను ధరింపజేసిన స్వరూపాలను, చిత్రపటాలను దుర్వినియోగం చేయు పద్ధతిని ఖండించారు. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో పాపుగారు ప్రపంచాన్ని మరియ సంరక్షణకు సమర్పించారు. ఇదే కాలంలో, మరియ సమాధాన రాజ్ఞి అను బిరుదును లోరెటో మరియ బిరుదులలో చేర్చారు. తన పాలనా కాలంలో అయన దాదాపుగా ఇరవై మరియ పుణ్య క్షేత్రాలను ప్రకటించారు. మే మాస మరియ భక్తిని స్థాపించారు. రెండవ వాటికన్ మహాసభ 'శ్రీసభ' గురించి అధ్యయనం చేసినపుడు, బెనెదిక్టు మరియ శాస్త్రమును పరిగణలోనికి తీసుకున్నారు. మరియ 'సహరక్షకి' అని చెప్పడంలో అయన ఇలా రాస్తున్నారు: 'యేసు బహిరంగ జీవితంలో మరియ పాత్ర కనిపించనప్పటికీ, ఆమె 'సిలువ క్రింద' కనిపించడం దైవ సంకల్పమే. శ్రమల కుమారునిలో శ్రమలు పొందింది. తనే మరణిస్తున్నదేమో అన్నంతగా, మరణించు కుమారుతో ఏకమైంది. మానవాళిని రక్షించడంలో తన కుమారునిపై తనకు ఉన్న 'హక్కును' కూడా వదులుకుంది. ఆయనను దైవన్యాయానికి అర్పించింది. అందువలననే, ఆమె క్రీస్తుతో కలిసి మానవాళిని రక్షించింది అని చెప్పలము.' ఇంత ఘనంగా ఈ పాపుగారు మరియ శాస్త్రాన్ని ప్రోత్సహించారు.

### పదకొండవ భక్తినాథ పాపుగారు (1922-1939):

పదకొండవ భక్తినాథ పాపుగారి కాలంలో 'మరియ మోక్షరోహణ' విశ్వాస ప్రకటన గురించి చర్చ జరిగింది. 1930 లో అయన లోరెటోలో ఉన్న మరియ గృహ వేడుకకు తన రాయబారిని పంపారు. 1931లో ఎఫేసుస్ మహాసభ 1500 సంవత్సరాల సందర్భంగా, శ్రీసభ నుండి విడిపోయిన 'ఆర్థోడాక్స్'

క్రైస్తవులకు పిలుపునిచ్చారు: మరియను గౌరవించమని, అసత్యబోధననుండి బయటకు రమ్మని. తన అపోస్తోలిక లేఖలలో 'జపమాల ప్రార్ధన' కు మద్దతు తెలిపారు. 1931లో 'మరియ మాతృత్వ' పండుగను ఏర్పరచారు. బెర్నార్డ్ సూక్తి అంటే ఈ పాపుగారికి చాల ఇష్టం: మరియ ద్వారా మనకు సమస్తం చేకూరుతుంది.

**పన్నెండవ భక్తినాధ పాపుగారు:**

పన్నెండవ భక్తినాధ పాపుగారు మరియ పాపుగారుగా పిలువబడేవారు. తన పాలనను మరియ సంరక్షణకు సమర్పించాడు. 1943 లో తన అధికార పత్రమైన 'మిస్తిచి కోర్పోరిస్' (Mystici Corporis) లో తొమ్మిదవ భక్తినాధ పాపుగారి హయంలో ప్రకటింప బడిన 'మరియ నిష్కళంక' విశ్వాస ప్రకటనను ఉటంకిస్తూ ఇలా అంటారు: సృజింప బడిన ప్రాణులన్నిటి కంటే అధికంగా, పాపములేని మరియ ఆత్మను యేసుక్రీస్తు దివ్య ఆత్మ ఆవహించింది. మానవాళి తరుపున ఆమె తన అంగీకారమును తెలిపి 'దైవ కుమారునికి, మానవ స్వభావానికి మధ్య ఒక ఆధ్యాత్మిక కలయిక' ను సాధ్యం చేసింది. ఈ విధంగా ఆమె మానవ స్వభావమును భౌతికమైనదానికి అతీతంగా నిలిపింది. పెంతెకోస్తు సమయంలో నూతన శ్రీసభపై రక్షకుని ఆత్మ దిగిరావాలని తన శక్తివంతమైన ప్రార్ధన ద్వారా సహకరించింది. ఆమె క్రీస్తు దేహములోని సభ్యులందరికి పరిశుద్ధ మాత. తన మహిమ గల ఆత్మ శరీరములతో ఆమె పరలోకంలో తన కుమారునితో కలిసి పాలిస్తుంది.

**పన్నెండవ భక్తినాధ పాపుగారు మరియు ఫాతిమా:** యుజేనియో పచెల్లి (తర్వాత పన్నెండవ భక్తినాధ పాపుగారు) మే మాసం 13 వ తేది 1917 లో పదునైదవ బెనెదిక్టు పాపుగారి హస్తాల మీదుగా అగ్రపీఠాధిపతిగా అభిషిక్తులయ్యారు. అదేరోజు ఫాతిమా నగరంలో మరియ మొదటిసారిగా దర్శన మిచ్చింది. ఇది ఖచ్చితంగా యాదృచ్ఛికం కాదు, దైవ నిర్ణయం అని అయన ఎప్పుడూ నమ్మేవారు. తన జీవితంలో దీనిని ఒక అద్భుతమైన సంఘటనగా స్మరించేవారు. తన పాలనాధికారంలో, భయానకమైన ప్రపంచ

పరిస్థితులలో, ఈ దర్శనం ద్వారా మరియ ఒక అమ్మగా, ఒక సంరక్షణగా ఎల్లప్పుడు మనకు తోడుండి నడిపిస్తుంది అని పాపుగారు విశ్వసించారు. మే 13, 1942 లో ఫాతిమా దర్శన మరియు పీఠాధిపతిగ తన అభిషేక ఇరువది ఐదు వసంతాల వేడుకలో భాగంగా, వాటికను ఫాతిమా మాత రహస్యాలను, సందేశాలను ప్రచురించింది. 1946 లో ఫాతిమామాత చిత్రపట అధికార పూర్వక కిరీట ధారణకు తన వ్యక్తిగత రాయభారిని పంపించారు. మే 18, 1950 లో పోర్తుగల్ ప్రజలకు పాపుగారు ఒక సందేశాన్ని పంపించారు: ఓ పోర్చుగల్ దేశమా! ఫాతిమా మాత పరలోక సందేశాన్ని ఎన్నటికినీ మరువకుందువు గాక! దానికి మీ హృదయాలలో నాటండి. మీ చేతలలో చూపించండి.

**పన్నెండవ భక్తినాథ పాపుగారు మరియు మరియ అంకిత సంవత్సరం:** 8 సెప్టెంబర్ 1953 లో తన అధికార పత్రమైన 'ఫుల్జెంస్ కొరోన' తో మరియ అంకిత సంవత్సరమును ప్రకటించిన మొదటి పాపుగారు అయ్యారు. దీనిని తర్వత రెండవ జాన్ పౌలు పాపుగారు కొనసాగించారు. 1987 ను అయన మరియ వత్సరంగా పేర్కొన్నారు.

**పన్నెండవ భక్తినాథ పాపుగారు మరియు లూర్దునగరం:** తన అధికార పత్రమైన "లె పెలేరినజ్ దె లూర్డుస్' (జూలై 2, 1957) లో పాపుగారు శ్రీసభ చరిత్రలో మరియ దర్శనముల గురించి ఒక బలమైన సందేశాన్ని అందించారు. ఇందులో పాపుగారి దూతగా తాను 1937 లో లూర్దునగరమును సందర్శించిన క్షణాలను నెమరువేసుకున్నారు. ప్రతీ క్రైస్తవ దేశము మరియ దేశమే అని, యేసుక్రీస్తు రక్తం ద్వారా రక్షింపబడిన ఏ దేశము కూడా మరియను తన మాతగా, తన పాలకిగా ప్రకటిస్తుంది అని ఫ్రాన్స్ దేశ ప్రజలకు గుర్తుకు చేసారు. అంతేకాదు, క్రైస్తవ కుటుంబాలు 'నిష్కళంక మాత' కు అంకింతం కావాలని, నూతన దంపతులు ఇటువంటి సమర్పణ ద్వారా తమ వైవాహిక బంధాన్ని, ప్రామాణిక జీవితాన్ని నిలబెట్టుకోగలరని, బిడ్డలను నిర్మలంగా పెంచగలరని, పాపుగారు పిలుపు నిచ్చారు. మరియ చిన్నారి బిడ్డలను, ముఖ్యంగా పేదలను, అనాధలను, పీడితులను ఒక ప్రత్యేకమైన అనురాగంతో దీవిస్తుంది అని అన్నారు. భౌతికమైన

లేమిలో బాధింపబడినవారికి, కష్టాల కొలిమిలో కాలుతున్న వారికి, వేదనతో శోధనతో నలిగిపోతున్నవారికి, అసహాయతతో, అనారోగ్యంతో, అంగవైకల్యంతో క్రుంగిపోయినవారికి పాపుగారు ఒక విశ్వాస పిలుపును ఇస్తున్నారు: లూర్దునగరం చేరండి, మరియను వేడండి, ఉపశమనమును విముక్తిని పొందండి.

**పన్నెండవ భక్తినాథ పాపుగారు – నిష్కళంక హృదయానికి సమర్పణం:** అది రెండవప్రపంచ యుద్ధ సమయం. జర్మనీ అప్పటికే ఉత్తర ఆఫ్రికాను ఆక్రమించింది, రష్యా కూడా ఆక్రమణకు గురైంది. ఇటువంటి భయానక స్థితిలో పాపుగారు ప్రార్ధనలో శ్రీసభను నడిపారు. అక్టోబరు 31, 1942 లో పాపుగారు, సమాధానమాతకు ప్రార్థించమని క్రైస్తవులను కోరారు. సమస్త మానవాళిని, తదుపరి రష్యా దేశమును మరియ నిష్కళంక హృదయానికి సమర్పించారు. అదేరోజు పాపుగారు ఆ విషయమును పోర్చుగల్లు ప్రజలకు తెలియపరచారు. డిసెంబర్ 8, 1942 న ఈ సమర్పణను అధికార పూర్వకంగా ప్రకటించారు. మే 1, 1948 న ప్రతీ కతోలిక కుటుంబం, విచారణ, మేత్రాసనం మరియ నిష్కళంక హృదయానికి అంకితం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**పన్నెండవ భక్తినాథ పాపుగారు – మరియ మోక్షరోపణ ప్రకటనం, ఇతర పండుగలు:** పాపుగారు 1950 లో 'మునిఫిచెంతిస్సిముస్ దేయుస్' అను అధికార పత్రము ద్వారా మరియ మోక్షరోపణను ఒక విశ్వాస సత్యంగా ప్రకటించారు. పాపుగారి మరియ శాస్త్రానికి, మరియ భక్తికి ఇది ఒక కలికితురాయి అని చెప్పవచ్చు. ఆగస్టు 22, 1944 లో పాపుగారు 'మరియ నిష్కళంక హృదయ' పండుగను ఏర్పాటు చేసారు. అక్టోబర్ 11, 1954 లో ఒక నూతన పండుగ, 'మరియ మోక్షరాజ్ఞి' ని ప్రకటించారు: మరియ తన కుమారుడు యేసుతో ఉంది, కాబట్టి ఆమెను రాజ్ఞి అని పిలువగలము అని అన్నారు. తర్వాత ఆరవ పౌలు పాపుగారు 'నిష్కళంక హృదయ మరియ' పండుగను 'యేసు తిరుహృదయ పండుగ' తర్వాతి శనివారానికి, మోక్షరాజ్ఞి పండుగను ఆగస్టు 22 కి మార్చారు.

అంతేకాదు, పాపుగారు మరియ శాస్త్రమును గురించిన అధ్యయన కేంద్రాలను ప్రోత్సహించారు. వీరి పాలలనో స్థాపించబడినటువంటి మరియశాస్త్ర సంస్థలు కొన్ని ఉన్నాయి. అందులో ప్రత్యేకమైనవి:

**– సలేసియన్ మరియన్ అకాడమి:** దీనిని ఒక పాపుగారి సంస్థాగత విశ్వవిద్యాలయంగా మనుటకు అనుమతి నిచ్చారు. ఈ అకాడమి ద్వారా పునీత డాన్ బోస్కో విశ్వాస సంప్రదాయం ప్రకారం పరిశుద్ధ కన్య మరియ పట్ల భక్తిని పెంపొందించుటకు అవకాశం కల్పించబడుతుంది.

**– మోంట్ ఫోర్ట్ మరియ కేంద్రం:** 1950లో బెర్గామో నుండి మోంట్ ఫోర్ట్ కేంద్రం రోము కు తరలించబడింది. లూయిస్ దె మోంట్ పన్నెండవ భక్తినాధ పాపుగారి చేతుల మీదుగా 'పునీతుని' గా ప్రకటింపబడినాడు. ఈ కేంద్రం 'అమ్మ మరియు రాజ్ఞి' అను మాస పత్రికను ప్రచురిస్తూ, మరియ భక్తిప్రపత్తులను విస్తరింప జేస్తుంది.

**– మరియానుం:** మరియ శాస్త్రము కొరకు ప్రత్యేకంగా స్థాపించబడిన విశ్వవిద్యాలయం ఇది. 1950 లో ఏర్పాటు చేయబడి, సర్వైట్ సంస్థకు అప్పగింప బడింది. మరియకు సంబంధించిన అనేక అధ్యాయాలకు ఇది తెర తీస్తుంది. వేదాంత శాస్త్రమునకు చెందిన ఏ పట్టానైన ఇక్కడ నుండి పొందే అవకాశం ఉంది. ముఖ్యంగా మరియ శాస్త్రమునకు చెందిన అనేక 'డిగ్రీ' లు, డాక్టరేట్ కూడా ఇక్కడ అభ్యసించగలరు. ఈ కతోలిక విశ్వవిద్యాలయంలో 85 వేలకు పైగా మరియ గురించి పుస్తకాలు కలిగిన గ్రంథాలయం ఉంది. మరియ వేదాంత శాస్త్రము నకు సంబంధించి 'మరియానుం' అను పత్రిక కూడా వెలువడుతుంది.

**– జాతీయ మరియ కూటమి:** పాపుగారి ఆఖరి కార్యము. 1958 లో ఈ జాతీయ కూటమిని స్థాపించడం. ఇటలీలో వివిధ మరియ కేంద్రాలలో జరుగు కార్యక్రమాలను ఇది నడిపిస్తుంది. గురువులకు మరియ విద్యను అందిస్తుంది. మరియ పుణ్య క్షేత్రాలకు యాత్రలను సిద్ధం చేస్తుంది. 'మరియ యవ్వనులు' అను ఒక సమూహమును స్థాపించింది. 'మడోన్న' అను పత్రికను కూడా ప్రచురిస్తుంది.

## ఇరువది మూడవ జాన్ పాపుగారు:

అంజేలో రోంకాల్లి నవంబర్ 30, 1934 లో టర్కీ దేశానికి 'అపోస్తోలిక రాయబారి' గా నియమితుడయ్యారు. ఇస్తాన్బుల్ లోని తన నివాసంలోని దేవాలయంపై 'మరియ ద్వార క్రీస్తు చెంతకు' అను వాక్యాలను పెట్టుకున్నారు. ఆర్థోడాక్స్ క్రైస్తవులకు, కతోలిక క్రైస్తవులకు ఒక 'అనుసంధాన వ్యక్తి మరియ' అని వారు విశ్వసించారు. పాపుగారిగా తన అంతిమ దినములలో ఉదరంలో కాన్సర్ తో బాధపడుతున్న సమయంలో వారు 'మరియ మోక్షరోపణం' పై ధ్యానించే వారు. మరియ మోక్షరోపణం మరణమును, మన మరణమును జ్ఞప్తికి తెస్తుంది. సమస్తమును అర్పించే దిశగా మనలను ప్రేరేపిస్తుంది. మన మరణ వేదనలో క్రీస్తు మన చెంతనే ఉన్నట్టుగా మనకు ధైర్యమును ఇస్తుంది. మన అమరమైన ఆత్మలను స్వీకరించుటకు క్రీస్తు సిద్ధంగా ఉన్నట్టు మనకు ఊరటను కలిగిస్తుంది.

## ఆరవ పౌలు పాపుగారు (1963-1978)

ఆరవ పౌలు పాపుగారు రానున్న రెండవ వాటికన్ మహాసభను ఉద్దేశించి మరియ అధ్యనమును చేపట్టారు. వారి మొదటి అధికార పత్రం 'ఎక్క్లెసియాం సువాం' లో మరియను' క్రైస్తవ జీవిత పరిపూర్ణతకు ఆదర్శం అని బోధించారు. మహాసభ మూడవ భాగ ముగింపు సందేశంలో (21 నవంబర్ 1964) మరియ ను 'శ్రీసభ పరిశుద్ధ మాత' గా ప్రకటించారు. ఆమె దైవ ప్రజలందరికి అనగా విశ్వాసులకు గురువులకు తల్లి అని చాటారు. రెనే లౌరెన్టిన్, వేదాంత విభాగానికి చెందిన వ్యక్తి, అంటాడు: వేదాంతశాస్త్ర విభాగము మరియకు 'శ్రీసభ మాత' అను బిరుదును నిరాకరించింది. ఆ బిరుదు 'తప్పు' అని కాదు గాని, అది అనేక తప్పుడు సిద్ధాంతాలకు దారితీస్తుంది, మరియను 'శ్రీసభ వెలుపల' ఉంచేలా అనిపిస్తుంది అని అభిప్రాయపడింది.

ఏప్రిల్ 29, 1965 లో పౌలు పాపుగారు 'మెంసే మాయియో' (మే మాసం) అను ఒక అధికార పత్రమును అందించారు. అందులో మే మాసంలో మనం చేపట్టు మరియ భక్తి గురించి ప్రస్తావించారు. క్రీస్తుని చేరుటకు మరియ

మనకు మార్గము. మరియను కలిసిన వారు తప్పకుండా క్రీస్తును కలుసుకుంటారు. పరలోక రాజ్ఞి మనకు కనికర ప్రదాయిగా దేవుడు అనుగ్రహించాడు.

1966 లో వియత్నాం యుద్ధము, ఆటోమిక్ సంఘర్షణల సందర్భంగా పౌలు పాపుగారు 'క్రీస్తి మాత్రి' (క్రీస్తు తల్లి) అను ఒక అధికార పత్రమును అందించి, అందులో 'జపమాల' ను ఒక జ్యోతిగా అభివర్ణించారు. ఈ సమయంలో మనం సమాధానరాజ్ఞి, శ్రీసభ మాత మరియను అర్థించాలి అని విన్నవించారు. ఈ సంక్షోభ సమయంలో దేవుని తల్లిని తన అపారమైన మాతృత్వ వరములతో ఆదుకోమని వేడుకోవడం తక్షణ కర్తవ్యం అని వారు ప్రకటించారు. ఈ ప్రార్ధనలు నిరంతరం భక్తితో శ్రీసభ మాతకు చేస్తూ ఉండాలని ఆకాంక్షించారు. జపమాలను సువార్తాసంక్షిప్తం గా తెలియజేశారు. నూతన పూజా పుస్తకం లో వారు క్రొత్త మరియ ప్రార్ధనలను పొందుపరచారు. 1974 లో తన అపోస్తోలిక పత్రం – మరియాలిస్ కుల్తుస్ – లో మరియ యెడల భక్తి మర్యాదల గురించి బోధించారు. త్రికాల జపము, జపమాల అర్ధాలను వివరించారు. మరియ అనుగ్రహాల తల్లి, రక్షణక్రియలో ప్రత్యేక పాత్ర పోషించింది. కావున ఆమెను గౌరవించడం మన భక్తి బాధ్యత అని పలికారు. పౌలు పాపుగారు ఫాతిమాను సందర్శించిన మొదటి పాపుగారు. ఆ యాత్రలో మానవ రక్షణ కు మరియమాత భక్తికి ఉన్న సంబంధం గురించి వివరించారు.

## ద్వితీయ వాటికన్ మహాసభ (1962-1965) లో మరియ:

రెండవ వాటికన్ మహాసభలో మరియ ప్రస్తావన వచ్చింది. అన్ని మరియ సమస్యలను చర్చించక పోయినా, శ్రీసభ అధికార పత్రమైన 'లూమేన్ జెంసియుం' – శ్రీసభ సకల జాతుల జ్యోతి – లో మరియ పాత్రను, మరియ స్థానాన్ని జోడించాలా లేక మరియ గురించి మరో పత్రంలో సమీక్షించాలా అను ఒక సంశయం వచ్చింది. హాజరైన 1114 మంది సభ్యులలో 1074 మంది అనుకూలంగా స్పందించారు. అందుకే ఈ పత్రము – ఎమిదవ అధ్యాయంలో మరియను ప్రస్తావించారు. సంపూర్ణంగా కాకున్నా, మరియ గురించి ఒక సంక్షిప్త అధ్యయనం ఇందులో పొందుపరచారు. ఇతర సంఘస్తులు

ఎక్కువగా తప్పుబట్టే అంశాలు యున్నాయి: కన్య మరియ గురించి శ్రీసభ చేయు అధికార ప్రకటనలు, కతోలిక విశ్వాసులు మరియకు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చి భక్తి ప్రపత్తులతో గౌరవించే పద్దతులు. వీటిని దృష్టిలో పెట్టుకొని మహాసభ మరియ ప్రాముఖ్యత గురించి వివరించింది. మరియ శ్రీసభకు (శ్రీసభలో భాగం) చెందిన వ్యక్తి అని ప్రకటించింది. దీనికి కొన్ని విశ్వాస సత్యాలను అనుసంధానించారు.

- మరియ ఈ లోకంలో క్రీస్తుకు ఒక 'సహకారిణి' గా ఉంది.
- అనుగ్రహ క్రమంలో మరియ శ్రీసభ సభ్యులందరికి ఒక 'పరలోక మాత' గా ఉంది.
- ప్రతీ క్రైస్తవ సభ్యుడు అనుకరించేలా మరియ ఒక 'ఆదర్శ శిష్యురాలు' గా ఉంది.

తన దైవత్వ మాతృత్వం ద్వార మరియ తన కుమారునితో ఐఖ్యమై ఉన్నట్లే, క్రీస్తు దేహమైన శ్రీసభతో కూడా ఆమె ఐక్యమై ఉంది. విశ్వాసంలో, ప్రేమలో, క్రీస్తు పరిపూర్ణ ఐక్యతలో మరియ శ్రీసభకు ఆదర్శంగా ఉంటుంది. 'లూమేన్ జెంసియుం' లో మరియకు రక్షణ రహస్యాలకు మధ్య ఉన్న అనుబంధాన్ని అధ్యయనం చేస్తుంది. క్రీస్తు శరీరమైన శ్రీసభలో మరియ పాత్ర, ఆమె వ్యక్తిత్వం, ఆమె అనుగ్రహ జీవితం, మోక్షరోపణం తర్వాత మన రక్షణకై ఆమె ప్రార్ధనా ప్రభావం అంశాలు ఇందులో ప్రస్తావించబడినాయి. ఈ సమావేశ సందర్భంలో పౌలు పాపుగారు మరియను 'శ్రీసభమాత' గా ప్రకటించారు.

## 20 వ శతాబ్ద తదనంతరం మరియ శాస్త్రం:

వాటికన్ మహాసభ తర్వాత మరియ భక్తి అనేక రూపాలలో వ్యక్తం చేయబడింది: ప్రత్యేకంగా, నూతన మరియ దేవాలయాలను నిర్మించడం, మరియ పుణ్యక్షేత్రాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం. ఇరుదియవ శతాబ్దం చివరిలో అత్యధిక యాత్రికులు గల మూడు పుణ్యక్షేతాలలో రెండు మరియమాతవి కావడం గమనార్హం: ఒకటి, 1974 లో మెక్సికొలో నిర్మితమైన 'గౌదలూపే మరియ' మొదటిది కాగా, 1968లో బ్రెజిల్ లో నిర్మితమైన

'అపరేచిద మాత' అను జాతీయ పుణ్యక్షేత్రం రెండవది. ఇక్కడ సంఖ్య దాదాపుగా రెట్టింపు అయ్యిందని చెప్పగలము.

రెండవ వాటికన్ మహాసభ మరియ అధికార విశ్వాస ప్రకటనల (డాగ్మా)ల గురించి ఎక్కువగా ప్రస్తావించనప్పటికీ, మరియ పట్ల కతోలికుల గౌరవంలో ఎటువంటి తేడా లేదు. 1998 లో నిర్వహించిన ఒక సర్వేలో అనేకమంది యువ్వన కతోలికులు స్పందించారు. మరియ పట్ల విశ్వాసం తగ్గలేదని, రెండవ జాన్ పాల్ పాపుగారు ప్రభావం మేర 'దేవుని ప్రేమ' మరియ ద్వార తెలియజేయబడుతుందని, కతోలిక గుర్తింపులో మరియ తన ముద్ర కలిగి ఉందని అభిప్రాయబడ్డారు.

రెండవ వాటికన్ మహాసభలో మరియ గురించి తక్కువగానే ప్రస్తావించినప్పటికీ, తదుపరి పాపుగార్లు మాత్రం తరచుగా మరియ భక్తి గురించి బోధిస్తూనే వచ్చారు. 1974 లో ఆరవ పౌలు పాపుగారు మరియను గౌరచించాలని నాలుగు సంవత్సారాలు చర్చించి ఒక పత్రమును అందించారు. అదే 'మరియాలిస్ కుల్తుస్'. ఇందులో పరిశుద్ధ గ్రంధపరమైన, దైవార్చన పరమైన, క్రైస్తవ సమాఖ్య పరమైన, మానవదృష్టి పరమైన నాలుగు అంశాల ద్వార మరియ యెడల భక్తిని గురించి ప్రస్తావించారు.

## రెండవ జాన్ పాల్ పాపుగారు:

మరియ పట్ల భక్తి గౌరవం అధికం కావడానికి జాన్ పాల్ పాపుగారు ప్రధాన కారణం అని చెప్పడంలో ఆశ్చర్యం లేదు. అయన మరియ భక్తులు. మరియ సిలువను ధరించేవారు. దీని గురించి ప్రస్తావించినపుడు ఇది 'మరియ సిలువ క్రింద సన్నిధిని, రక్షణ క్రమములో ఆమె సహకారము' నకు సంకేతం అని చెప్పేవారు. యవ్వనస్తునిగానే కరోల్ వైట్ల (పాపుగారి అసలు పేరు), లూయిస్ మరియ దె మోంట్ ఫోర్ట్ గురువుల రచనలకు, ముఖ్యంగా 'మరియపట్ల భక్తి' అను గ్రంధానికి ఆకర్షితుడయ్యారు. మరియ 'పోలాండు రాజ్ఞి' గా పిలువబడేది. అయన కూడా పోలాండ్ నుండి కాబట్టి, మరియ పట్ల అత్యంత భక్తి అక్కడే మొదలయ్యింది.

మే 13, 1981 లో తనపై జరిగిన హత్య ప్రయత్నము నుండి తాను పొందిన విమోచనమును పాపుగారు 'మరియ' కు ఆపాదిస్తారు. ఫాతిమా మాత పండుగ దినమున ఆ మరియతల్లియే తనను కాపాడిందని నమ్మారు. ఆ మరుసరి సంవత్సరమే కృతజ్ఞతగా వారు పోర్చుగల్లును సందర్శించారు. 1987 లో 'రక్షకుని మాత' – రెడెంప్తోరిస్ మాతెర్' అను అధికార పత్రం ద్వారా వాటికన్ సభ అంశాలను విపులీకరించారు, విస్తరించారు. 1988 లో 'ములియేరిస్ దిగ్నితాతెం' పత్రంలో 'దేవుని తల్లిని ఆశ్రయించకుంటే, శ్రీసభ రహస్యాన్ని గ్రహించలేరు' అని అంటారు. సెప్టెంబర్ 17, 1997 లో మరొకమారు మరియను శ్రీసభమాత (మాతెర్ ఎక్లేసియా) గా పునర్ఘాటించారు. రక్షణ ప్రక్రియలో మరియ ఒక ప్రత్యేక పాత్రను పోషించింది. అనుగ్రహ పరిపూర్ణురాలుగా ఆమె దైవకుమారుని తల్లిగా ఎన్నిక అయ్యింది. ఈ ఎన్నిక దైవీకమైనది. అటువంటి మరియ దైవపుత్రత్వంలో భాగస్తులైన వారందరికి ఒక ఆదర్శంగా నిలుస్తుంది. 2002లో తన అపోస్తోలిక లేఖ – రొసారియుం విర్జినిస్ మరియే' లో జపమాల ప్రాముఖ్యతను వివరించారు, కతోలికుల భక్తి కార్యాలలో ఇది ముఖ్యమైనది అని ప్రస్తావిస్తూ, జపమాలలో క్రొత్త రహస్యములను – వెలుగు రహస్యములను – పొందుపరచారు. ఇందులో తన సూత్రమైన 'తోతుస్ తూవుస్' – అంతా నీదే – గురించి మాట్లాడారు. పునీత దె మోంట్ ఫోర్ట్ ఆలోచనలను గుర్తుకు చేసుకున్నారు: మన పరిపూర్ణత క్రీస్తుని పోలికను కలిగియుండడంలో, ఆయనతో ఐఖ్యమై జీవిచడంలో, ఆయనకు అంకితమై సాగడంలో ఉంది. మరియ ఈ విధంగా పరిపూర్ణత సాధించి ఉంది. అందువలన, ఆమె యెడల భక్తి ద్వార, ఆమె ప్రార్ధన ద్వార మనం క్రీస్తునకు అంకితం కాగలము."

## 16వ బెనేడిక్టు పాపుగారు :

బెనేదిక్టు పాపుగారు రెండవ జాన్ పాల్ పాపుగారి ఆలోచనలను, బోధనలను కొనసాగించారు. మరియను గూర్చిన సత్యమును తెలుసుకొనుట ద్వారా క్రీస్తును గ్రహించగలం అని అంటారు. అయన మాటలు గమనిద్దాం:

క్రీస్తు గురించిన సత్యమును, శ్రీసభ గురించిన సత్యమును, మానవుని గురించిన సత్యమును తెలుసుకోవాలంటే మరియను చేరుకోవాలి.

**ఫ్రాన్సిస్ పాపుగారు:** బువేనోస్ ఎయిరేస్ లోని మహిళా ఖైదీలకు ప్రసంగిస్తూ, మరియ సిలువ క్రింద పొందిన వ్యాకులమును గూర్చి మాట్లాడారు. అయితే, ఇంకా ఏమైనా బిరుదులు మరియకు ఇవ్వగలమా? అను ప్రశ్న ఎదురైనపుడు వారు ఇలా అభిప్రాయపడ్డారు: తన కుమారునికి ఇవ్వబడిన బిరుదులు తప్ప, మరియ తనకు తానుగా ఏ బిరుదును కోరుకోలేదు. సహరక్షకి అని తాను ఎప్పుడూ చెప్పుకోలేదు. కొత్త కొత్త బిరుదులు, అధికార ప్రకటనలు ఆమెకు అవసరం లేదు అని భావించారు.

## ముగింపు:

మరియ రక్షణ చరిత్రలో ఒక ప్రత్యేక ఎన్నికను, పిలుపును, స్థానమును కలిగి ఉంది. యేసుతో రక్షణ ప్రణాళికలో, ప్రయాణంలో ఆమె పోషించిన 'లోతైన', 'గాఢమైన' పాత్రను ఎవరూ పోషించలేదేమో! దేవుని తల్లి గా ఉండే భాగ్యము పొందిన ఆమె, 'ఆమెన్' అని – నీ మాట చొప్పున జరుగును గాక! – అని అంతే విశ్వాస బాధ్యతతో క్రీస్తుతో పాటు సిలువ వరకు పయనించింది. ఆమె ద్వార క్రీస్తు ఈ లోకంలో ఉదయించడం తండ్రి సంకల్పం. ఆమె వేడుదల మూలమున 'తన గడియ' ను ముందస్తుగానే ప్రారంభించి కానపల్లెలో అద్భుతం చేయడం రక్షణ పరమ రహస్యంలో భాగం. ఆమె సన్నిధిలో తన సిలువ కార్యము పరిపూర్తి చేయడం, అక్కడే ఆమెను విశ్వాసులందరికి 'తల్లి' గా ప్రకటించడం క్రీస్తు తన తల్లికి ఇచ్చిన గౌరవస్థానం. అదే గౌరవంతో మనం ఆమె యెడల భక్తిని ప్రదర్శించడం మనకు ఇవ్వబడిన విశ్వాస అనుగ్రహం. తల్లిని చేరుకుందాం. ఆమె ద్వారా, ఆమెతో కలిసి క్రీస్తును చేరుకుందాం.

ప్రేమతో.... ప్రార్ధనతో..

**ఫాదర్ పిల్లి అంతోని దాస్**

# 2. మానవ రక్షణ ప్రణాళికలో మరియమాత పాత్ర
## (లోకానికి వెలుగు శ్రీసభ: 52-59)

**ఉపోద్ఘాతం** - బ్రదర్ అక్కురోడ సుధీర్



శ్రీసభ మరియతల్లికి గౌరవం ఇస్తుంది ఎందుకంటే ఆమె యేసు ప్రియమైన తల్లి మరియు దేవుని రక్షణ ప్రణాళికలో ఆమె భాగస్తురాలు. దేవుని తల్లిగా మరియు విమోచకుని తల్లిగా, ఆమె భూసంబంధమైన శ్రీసభలో మరియు పరలోకంలో గౌరవ స్థానాన్ని సంపాదించుకుంది. ఆమె పాత్ర మిగతా మానవాళికి భిన్నంగా ఉంటుంది, ఎందుకంటే ఆమె పాప రహితంగా జన్మించింది. మరియతల్లి పూర్తిగా మానవురాలు, పాపం లేకుండా పుట్టి, పాపం లేకుండా జీవించింది. ఆమె మానవురాలు కాబట్టి ఆమెకు మోక్షం అవసరం. దేవుడు రక్షణ ప్రణాళికలో మరియతల్లి పాత్ర, ఆమెకు బలవంతంగా ఇవ్వబడలేదు. ఆమె “అవును” లేదా “కాదు” అని చెప్పడానికి పూర్తిగా స్వేచ్ఛ ఒసగబడినది. మరియతల్లి దేవునితో తన ప్రేమపూర్వక సహకారం ద్వారా మానవ రక్షణా ప్రణాళికలో పాల్గొంది. ప్రపంచాన్ని రక్షించాలనే దేవుని ప్రణాళికలో మరియతల్లి ఒక సమగ్ర పాత్ర పోషించింది. ఆమె ప్రతి చోట యేసుకు తల్లిగా ఉంటూ, కానాపల్లె పెండ్లి విందు నుండి కల్వరి వరకు ఆయన పరిచర్యలో అతనికి మద్దతు ఇచ్చింది. అతని మరణం తరువాత కూడ ఆమె ప్రార్థనలో విశ్వాసంతో జీవింతాంతం జీవించింది.

## 1. పవిత్ర గ్రంథంలో యేసుతల్లి గూర్చి ప్రవచనాలు

మన మొదటి తల్లిదండ్రులు, పాపంలో పడిపోయిన తరువాత సర్పముపై విజయం సాధిస్తుందని ఆమెను గూర్చి ప్రవచనాత్మకంగా ముందే చెప్పబడింది (ఆది 3:15). అదేవిధంగా, ఆమె గర్భవతి అయి కొడుకుకు జన్మనిచ్చే కన్యగా ముందే పేర్కొనబడింది (యెషయా. 7:14; మీకా 5:2-3; మత్తయి 1:22-23). క్రీస్తు ప్రభువు ద్వారా రక్షాణ భాగ్యాన్ని పొందగలమనే నమ్మకంతో నిరీక్షించేవారు, రక్షణ భాగ్యాన్ని పొందగలిగే వారైన పేదలలో దీనాత్ములలో తొలిపంక్తిలో నిలువగల సౌజన్యమూర్తి మరియమాత. ఆమె ప్రవక్తలు ప్రవచించిన 'సీయోను కుమార్తె'. సుదీర్ఘంగా నిరీక్షణానంతరం సీయోను కుమార్తె ద్వారా రక్షాణ కాలం పరిపక్వమై ప్రభు రక్షణ ప్రణాళిక కార్యరూపం దాల్చింది, దైవకుమారుడు ఆమె ద్వారానే నరావతారుడయ్యాడు, నరరూపధారిగానే లోకాన్ని పాపపు శాపం నుంచి విముక్తి చేయడానికి కారణజన్ముడై అవతరించాడు. (శ్రీసభ లోకానికి వెలుగు, నం. 55)

### 1.1. మానవ చరిత్రలో దేవుని కార్యం

మన చరిత్ర రక్షణ చరిత్రగా రూపాంతరం చెందింది, ఎందుకంటే దేవుడు స్వయంగా తన వంతు పాత్రను పోషించాడు. మానవ చరిత్ర చారిత్రక వాస్తవాల యొక్క అత్యంత ముఖ్యమైన వారసత్వంగా మారింది, దీని ద్వారా దేవుడు మన విమోచకునిగా వ్యక్తమవుతాడు. రక్షణకు సంబంధించిన ఈ ప్రణాళికలో, వాస్తవాలు చాలా ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. వ్యక్తిగతంగా, మతపరంగా, ఇవన్నీ మానవ జాతి రక్షణకు సంబంధించి నిర్ణయాత్మక పాత్రగా నిలుస్తాయి. మనిషి రక్షణను గూర్చిన ఈ చరిత్రలో యేసు అనే మనిషి, నిజమైన మానవుడుగా, చారిత్రక రూపంలో వ్యవహరిస్తాడు. యేసు చరిత్ర దేవుని వ్యక్తిగత జీవితంలో ఒక భాగం అయ్యింది. అందువల్ల ఏ ఒక్క చారిత్రక సంఘటన అయినా త్రిమూర్తుల దైవక జీవితానికి అభివ్యక్తిగా రూపాంతరం చెందుతుంది. ఇది వాస్తవికతగా మనల్ని ప్రభావితం చేస్తుంది. మరో చారిత్రక కోణానికి దారి తీస్తుంది. పూర్తిగా చారిత్రక దృక్కోణంలో, యేసు ఇతర మనుషుల

మాదిరిగానే ఉంటాడు–సంఘర్షణకు దారితీసే మానవ పరిస్థితులలో చిక్కుకునే వ్యక్తి. వాస్తవానికి, యేసు జీవిత చరిత్ర చారిత్రాత్మకంగా షరతులతో కూడిన మానవ చర్యలలో సంభవించే దేవుని మహిమలో ఒక చర్య. ఇది ఒక దైవీక చర్య, ఇది మనపై ప్రత్యక్షముగా చూపబడింది. ఏది ఏమయినప్పటికీ, రక్షణ దైవీక ప్రణాళికలోని దేవుని కార్యం, దాని ఖచ్చితమైన అర్థాన్ని మరియు ప్రాముఖ్యతను మనకు అందిస్తుంది.

నజరేతు నుండి వచ్చిన కన్యక, క్రీస్తు తరువాత, ఈ చారిత్రక సంఘటనల ప్రధాన వ్యక్తి. అందువల్ల మరియశాస్త్రం ఒక ఖచ్చితమైన వ్యక్తి–నజరేయుడైన యేసుతల్లికి సంబంధించినది. చారిత్రాత్మకంగా షరతులతో కూడిన ఈ జీవితం విమోచన యొక్క దైవీక చర్య యొక్క రహస్యం, మరియతల్లి యొక్క కుమారుడైన యేసుతో ఒక చారిత్రక వాస్తవికతగా మారింది.

మరియతల్లి యొక్క రహస్యాన్ని దాని మానవ, చారిత్రక కోణంలో పరిశీలిస్తే, పాత నిబంధన, యూద సాంప్రదాయంలో జీవిత దృష్టిలో మునిగి ఉన్న, ఒక కాలంలో నివసించే ప్రజల ధర్మబద్ధమైన, స్వదేశీ మహిళ యొక్క నిశ్శబ్ద సరళత గురించి మనము ఒక అంతర్ధాన్ని గ్రహించగలము. ఆమె, దేశం రోమా రాజుల ఆక్రమణలో ఉన్నప్పటి చరిత్ర. అందువల్ల, యూద ప్రజలు తమను తాము కనుగొన్న సమకాలీన రాజకీయ, మతపరమైన పరిస్థితుల నుండి ఉత్పన్నమయ్యే లౌకిక సంఘటనల ద్వారా కూడా ఆమె జీవితం ప్రభావితమవుతుంది. కానీ, చరిత్ర ఈ కాలాన్ని చాలా తక్కువగా నమోదు చేయడం వలన, మరియతల్లి జీవితంలో చాలా చారిత్రక వాస్తవాలు లిఖించబడలేదు.

కానీ మరియతల్లి జీవిత చరిత్ర కూడా ఒక బయలు పరచబడిన సత్యంలాటింది. అందరి రక్షణను ప్రభావితం చేసే స్పష్టమైన, కనిపించే, చారిత్రక అంశం. అందువలననే పరిశుద్ధ గ్రంథంలో మరియతల్లి గూర్చి విశేష విషయాలు తెలియజేయబడ్డాయి. ఇతర లక్షణాలు ద్వితీయ ప్రాముఖ్యత కలిగివుంటాయి మరియు ఆమె జీవితానికి నేపథ్యాన్ని తయారు చేస్తాయి. పవిత్ర గ్రంథం

వాటి గురించి మాకు ఏమీ చెప్పదు, ఈ నేపథ్యం గురించి ఖచ్చితమైన చిత్రాన్ని రూపొందించాలని మనము కోరుకుంటే, ఆ కాలంలోని పాలస్తీనా ఆచారాలపై పరిశోధన ద్వారా కాకుండా, లేఖనాత్మక పరిశోధన ద్వారా మనం దీనిన్ని తెలుసుకోవచ్చు.

రక్షణలో నిర్ణయాత్మక పాత్ర పోషించిన మరియతల్లి మానవ చర్యలను పరిశీలిస్తేనే మరియతల్లి నిజమైన ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు. ఈ రూపం, చాలా ప్రత్యేకమైన రీతిలో, దేవుని విమోచన చర్య మానవ చరిత్రలో అంతర్భాగమైనది. మరియతల్లి జీవితం మానవ చరిత్రలో ప్రాముఖ్యత కలిగి ఉన్నది. ఈ ప్రపంచంలో మానవ చర్యలు, సంఘటనల మాధ్యమం ద్వారా మానవాళిని రక్షించాలనే దైవీక ప్రణాళికలో ఆమె సాధారణ, పేద స్త్రీగా మరియతల్లి తన వంతు పాత్రను పోషించిది.

### 1.2. ప్రభు దాసురాలి విశ్వాసం

మరియతల్లి, యోసేపు, యేసు కలిసి నజరేతులోని వారి ఇంటి సాన్నిహిత్యంలో గడిపిన జీవితం ఒక రకమైన అద్భుత కథల ఉనికి అని మనం తరచుగా మొగ్గు చూపుతుంటాము. దేవుని కుమారుని గొంతుతో నిండిన ఇంటిలో, తల్లి తన బిడ్డను కౌగిలించుకున్న ప్రతిసారీ, ఆమె చేతుల్లో దైవత్వాన్ని కలిగి ఉన్న ఇంట్లో, ఎంత సులభమైన, ఎంత అందమైన జీవితం ఉండాలి! కానీ ఇది అసలు విషయం కాదు అని మనం అనుకోవచ్చు. పవిత్ర కుటుంబ జీవన వాస్తవికత ఒక అద్భుత కథల ప్రపంచానికి దూరంగా ఉంది, మరియతల్లి భూసంబంధమైన జీవితమంతా గ్రహించని విషయాలు నందు విశ్వాసం యొక్క ముసుగులో గడిచిపోయిందని మనం భావిస్తాము. కాని దానిపై నమ్మకాన్ని కొనసాగించము. దేవుని ఔన్నత్యాన్ని అర్థం చేసుకోలేని ధోరణి, మరియతల్లి విశ్వాస జీవితం యొక్క అపారమైన భారాన్ని మనం మరచిపోతాము. మరియతల్లి యొక్క విశ్వాస జీవితాన్ని గ్రహించడంలో మనము పూర్తిగా విఫలమవుతాము.

మరియతల్లి తన జీవితమంతా ఈ విశ్వాసం యొక్క తీవ్రమైన అగ్నిపరీక్షలో గడిపింది. కానీ నమ్మకం, ధ్యానం ద్వారా, పెరుగుతున్న బాలయేసుతో సన్నిహితంగా జీవించడం ద్వారా పెరిగిన విశ్వాసంతో జీవించిదని, పునీత లూకాగారు ఈ విషయాన్ని సువార్తలో చెప్పారు. యెరుషలేముకు వార్షిక తీర్థయాత్రలో పన్నెండేళ్ల యేసు తప్పి పోయినప్పుడు, మరియతల్లి, యోసేపు అతనిని వెతుక్కుంటూ మూడు దు:ఖకరమైన రోజులు గడిపినట్లు గ్రంథం చెబుతుంది. అప్పుడు, అతని తల్లి, ఆలయంలో అతనిని కనుగొని, తన తల్లిదండ్రులకు చాలా దు:ఖాన్ని కలిగించినందుకు అతన్ని ప్రశ్నించినప్పుడు, "నేను నా తండ్రి పనిలో ఉన్నానని మీకు తెలియదా?" అని అంటాడు.

దీనికి, పునీత లూకా గారు యోసేపు, మరియతల్లికి క్రీస్తు చెప్పినది అర్థం కాలేదని జతచేస్తారు. (లూకా 2:50) ఈ ప్రేరేపించిన వచనం మనకు ఎంతో ప్రాముఖ్యతనిస్తుంది. మధ్య యుగంలో ముఖ్యంగా మరియతల్లికి క్రీస్తు జనన ప్రకటన సమయంలో క్రీస్తు జీవితం మొత్తం మరియతల్లికి తెలియపరచబడింది.

ఏది ఏమయినప్పటికీ, మరియతల్లి గొప్పతనాన్ని, ఆమె అనుభవించిన వ్యాకుల పరమార్థాన్ని గ్రహించడంలో విఫలమయ్యే ఒక తప్పుడు అభిప్రాయం. ఇది పవిత్ర కుటుంబం చుట్టూ గుమిగూడిన అందమైన ధార్మిక ఇతిహాసాల కంటే ఈ భూమిపై మరియతల్లి విశ్వాస జీవితం మనకు చాలా దగ్గరగా ఉంది. మనము దీనిని గ్రహించినట్లయితే, మరియతల్లి సుమాతృక మన జీవితాలపై చాలా శక్తివంతమైన ప్రభావాన్ని చూపుతుంది. మన జీవితం మాదిరిగానే ఆమె కూడా అదే ఇబ్బందులను అనుభవించింది, కానీ ఎల్లప్పుడూ ఆమె విశ్వాసం మరియు ప్రార్థనలో, ఆమె ఎదుర్కొనే సమస్యలను సృష్టి కర్తకు సమర్పించింది.

యేసు విమోచకుడని, తన ప్రజలను విమోచించే రాజు మెస్సీయ అని దేవదూత సందేశం నుండి మరియతల్లికి తెలుసు. ఈ విషయాన్ని క్రీస్తు ప్రభువు, నెమ్మదిగా అపోస్తలులకు తెలియపరిచారు. క్రీస్తు దైవత్వం పూర్తి సత్యం

పునరుత్థానంతో అపోస్తలులు సంపూర్ణంగా అర్ధం చేసుకోగలిగారు. క్రీస్తు దైవత్వాన్ని అర్ధం చేసుకోవడంలో, ఆమె విశ్వాసం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

## 2. రక్షణ చరిత్రలో మరియతల్లి స్థానం

మొట్టమొదట, ఆమె మనలాగే, విమోచన పొందిన స్త్రీ అనే వాస్తవాన్ని మనం ఎప్పటికీ మరచిపోకూడదు. క్రీస్తు ద్వారా విమోచించబడినదిగా, ఆమె స్థానం క్రీస్తుకు తల్లిగా సర్వ మానవాళికి దగ్గరి సంబంధం కలిగి ఉంది. ఆమె విమోచనం పొందిందనే విషయాన్ని నొక్కిచెప్పడంలో, సత్యానికి సాక్ష్యమిస్తున్నాము. మరియతల్లి వ్యక్తిగత విముక్తి అసాధారణమైన పద్ధతిని మనం మొదట పరిగణించాల్సిన అవసరం ఉంది. రక్షణ చరిత్రలో మరియతల్లి స్థాన్నాని గుర్తిస్తూ శ్రీసభ మరియతల్లిని అనునిత్యం గౌరవిస్తుంది.

### 2.1. మానవాళిపై జన్మపాప యొక్క ప్రభావం

అసలు పాప సార్వత్రిక మరక నుండి మరియతల్లికి మినహాయింపు లభించింది. ఇంకా ఏమిటంటే, ఆమె ఏ సమయంలోనూ వ్యక్తిగతంగా పాపం చేయలేదు, అసలు పాపం లేదా దుష్ట కోరికతో కూడా పరిచయం లేదు. ఇది క్రీస్తు సిలువ బలి ద్వారా మరియతల్లికి సర్వ మానవళికి ప్రసాదించిన అపురూపమైన కానుకగా పరిగణించాలి.

క్రీస్తు చిందించిన రక్తం ద్వారా మరియతల్లికి పవిత్రత ఆపాదింపబడినది. సిలువపై దొంగ క్రీస్తు చిందించిన రక్త ప్రతి ఫలాన్ని చాలా ఆలస్యంగా అనుభవించాడు. దేవుని దయ వలన చేసిన పాపానికి దైవీక క్షమాపణ పొందడం కంటే దేవుని దయ వలన వ్యక్తిగత పాపానికి మినహాయింపు ఇవ్వడం అన్న విషయంలో దేవుని గొప్పతనానికి మరియతల్లి నిర్వవచనములా కనిపిస్తుంది. సిలువపై క్రీస్తు విమోచన బాధను, త్యాగమైన ప్రేమ అన్న కోణంలో పరిశీలిస్తే, ప్రప్రథమముగా మానవ మాత్రురాలైన దేవుని తల్లి కొరకే అని యోచిస్తుంది. అతను సిలువ వేదనను భరిస్తున్నప్పుడు, అతను మరణించినప్పుడు, మరియతల్లితో మాట్లాడిన సన్నివేశం, యేసుప్రభు వ్యక్తపరిచిన భావాలకు

కేంద్రంగా నిలుస్తుంది. తన విమోచన మరణం అత్యంత అందమైన సృష్టిగా, క్రీస్తు తన విమోచన రక్తాన్ని చాలా ఉదారంగా, అత్యంత ఉత్సాహపూరితమైన త్యాగ ప్రేమతో మరియతల్లి కొరకు చిందించారు.

### 2.2. మినహాయింపు ద్వారా మరియతల్లికి విముక్తి

పాపం చేయాలన్న సంకల్పము ఆమెలో ఎప్పుడూ లేదు, అది మనలో ఉంది. పాపాన్ని నివారించడం మరియు ఇప్పటికే చేసిన పాపాలకు క్షమాపణ పొందడం రెండూ కూడా దయను సూచించే ఫలాలు. ఈ లోకములోనికి రాకమునుపే విముక్తి పొందిన మరియతల్లి, ఈ లోకంలోనికి వచ్చిన తరువాత విముక్తి పొందిన మనకు చాలా వ్యత్యాసం ఉంది. మనకంటే మినహాయింపు ద్వారా విముక్తి పొందిన మరియతల్లి పట్ల దేవుని ప్రేమ ఎక్కువగా ప్రస్ఫుటమవుతుంది.

మానవాళిపై వేలాడుతున్న శాపం, ఇది మరియతల్లిని మినహాయించి, విమోచన అందరిని ప్రభావింతం చేస్తుంది. ఇది ఆమె నిజమైన స్థితి యొక్క అద్భుతమైన, ప్రత్యేకమైన, అసాధారణమైన అంశం. క్రీస్తు, ఈ సార్వత్రిక శాపమును తొలగించడానికి సిలువపై తనను తాను బలిగా తండ్రి దేవునికి సమర్పించుకున్నాడు. దాని ఫలితంగా మరియతల్లి కూడా వాస్తవానికి ఈ త్యాగ ఫలం. క్రీస్తు మరియతల్లి కోసం బాధపడ్డాడనే వాదన వేదాంతపరంగా మనకు కొంత అసంతృప్తి కలిగించినప్పటికీ, సిలువపై క్రీస్తు చేసిన త్యాగ ప్రేమను మొట్టమొదటగా, మినహాయింపు ద్వారా మరియతల్లి విముక్తికి అత్యంత ఉత్సాహపూరితంగా క్రీస్తు ప్రభువు తనను తాను అర్పించుకున్నారు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మరియతల్లి యొక్క విముక్తి, ప్రాథమిక సత్యాన్ని పరిరక్షించడంలో శ్రీసభ పాత్ర ఎంతైనా ఉంది. ఎందుకంటే దేవుని సంకల్పమును నెరవేర్చటంలో, క్రీస్తులో మాత్రమే మోక్షము లభిస్తుంది అనే విషయాన్ని మిగిలిన మానవ జాతికి తెలియజేయడంలో ఆమె జీవితం ఒక ఆదర్శం.

## 3. మన రక్షణ కార్యంలో మరియతల్లి పాత్ర

శ్రీసభ లోకానికి వెలుగు చివరి అధ్యాయాన్ని శ్రీసభ తల్లి మరియమాతకు అంకితం చేయబడటం ద్వారా చాలా విశిష్టతను సంతరించుకుంది. అదాము పాపము చేయడానికి ఏవమ్మ ఏ విధంగా తోడ్పడిందో, దానికి భిన్నంగా క్రీస్తు ప్రభు మానవాళి రక్షణకై పాటుపడిన విషయంలో మరియతల్లి ఇంక ఎక్కువగా తన వంతు సహకారాన్ని అందించినదని పితృ పాదుల అభిప్రాయం. అదాము ఏవమ్మల సంబంధం కన్న క్రీస్తు (క్రొత్త అదాము) మరియతల్లికి (కొత్త ఏవమ్మ) మధ్య ఉన్న సారూప్యతలలో విపరీతమైన గొప్పతనం ఉంది. ఉదాహరణకు, పైన పేర్కొన్నదానికి అదనంగా, ఏవమ్మ దేవుని దయ, స్నేహం నుండి మానవాళి పతనానికి సాధనంగా ఉపయోగపడే ఫలాన్ని ఆదాముకి అందించే విషయంలో, దీనికి భిన్నంగా మరియతల్లి క్రొత్త ఏవమ్మ, క్రొత్త అదాము అయిన క్రీస్తును ఈ భువికి అందించడం ద్వారా, అనగా దేవుని దయ, స్నేహాన్ని మానవులకు తిరిగి అందించడంలో మరియు మానవ జాతిని పునరుద్దరించే ప్రక్రియలో మరియతల్లి ఒక సాధనంగా ఉపయోగపడింది.

మానవాళి రక్షణ స్రవంతిలో మరియతల్లి పాల్గొనడం గురించి మాట్లాడుతూ, శ్రీసభ లోకానికి వెలుగు 56 ఇలా చెప్పుతుంది, “తన కుమారునికి తల్లిగా ముందే నిర్ణయించిన ఆమెను మనుష్యవతారానికి ముందు ఆమె సమ్మతి ఉండాలి అని తండ్రి దేవుడు కోరుకున్నాడు. తద్వారా, ఒక స్త్రీ మరణానికి సహకరించినట్లే, మరొక స్త్రీ కూడా జీవం పోయడానికి తోడ్పడాలి”. తొలి పితృ పాదులు చూపిన సారూప్యతలపై మాట్లాడుతూ, పునీత ఇరేనియస్ చెప్పినట్లుగా, ఆమె ‘విధేయురాలై ఉండటం, తనకు మరియు మొత్తం మానవ జాతి మోక్షానికి కారణమైంది.’ అందువల్ల, పితృ పాదులు కొద్దిమంది తమ బోధనలలో సంతోషంగా నొక్కిచెప్పారు: ‘ఏవమ్మ అవిధేయతా ముడి, మరియతల్లి విధేయతతో విప్పబడింది. ఏవమ్మ తన అవిశ్వాసం ద్వారా కట్టిన ముడి, కన్యకయైన మరియమాత తన విశ్వాసం ద్వారా విప్పింది’. ‘మరియతల్లిని ఏవమ్మతో పోల్చి చూస్తే, వారు ఆమెను ‘జీవన తల్లి’ అని పిలుస్తారు, ఇంకా

చాలా తరచుగా, 'ఏవమ్మ ద్వారా మరణం, మరియతల్లి ద్వారా జీవితం' అని వారు చెబుతారు.

మరియతల్లిని 'సహరక్షకి'గా, 'మధ్యవర్తి'గా, 'సహాయకురాలు'గా సంభోధించడానికి కావలసిన వేదాంత ఆధారాలు ఉన్నాయని పితృ పాదుల అభిప్రాయం. సంఖ్య 58 లో, కౌన్సిల్ ఫాదర్స్ సహ-విముక్తి భావనను వివరించడం ప్రారంభిస్తారు: "కన్యకయైన మరియమాత తన విశ్వాస తీర్థయాత్రలో ముందుకు సాగింది, తన కుమారుడితో సిలువ వరకు ఆమె నమ్మకంగా పట్టుదలతో, ఆమె నిలబడి, దైవీక ప్రణాళికలో, తన ఏకైక కుమారుడితో చాలా దు:ఖించడం, కుమారుని త్యాగంలో తల్లి ఏకీభవించడం, ఆమె కుమారుని సిలువ మరణాన్ని ప్రేమతో అంగీకరించడం వంటివి అనుసరించినది" అని మరియమాతను గూర్చి కౌన్సిల్ ఫాదర్స్ తెలియజేశారు.

### 3.1. యేసు ప్రేషిత కార్యంలో మరియతల్లి భాగం

మరియతల్లికి పుట్టబోయే కుమారునికి 'యేసు' అను పేరు పెట్టాలి. ఎందుకంటే యేసు రక్షకుడు కాబట్టి (లూకా 1:31). మత్తయి వృత్తాంతంలో, యోసేపు కుమారుని యేసు అని పిలువమని చెప్పబడింది, ఎందుకంటే "అతను తన ప్రజలను వారి పాపాల నుండి రక్షిస్తాడు" (మత్తయి 1:21) ఆ విధంగా మొదటినుండి మరియతల్లి యేసుని రక్షణ కార్యంలో భాగస్తురాలుగా ఉంది. ఆమె మాతృత్వం, తల్లి బిడ్డల శారీరక సంబంధం కంటే ఎక్కువ. తన "వ్యక్తిగత సంబంధం" ద్వారా ఆమె యేసు పనిలో పాలు పంచుకుంటుంది. సాంప్రదాయం ఈ సంబంధాన్ని బయలుపరచింది. మరియతల్లి 'మానవ రక్షాణార్థం కొనసాగే మహాయజ్ఞంలో అతనికి సేవ చేస్తుంది' అని ద్వితీయ వాటికన్ మహాసభ వెల్లడిరచింది.

### 3.2. మరియతల్లి మధ్యవర్తిత్వం

మొదటి నుండి మరియతల్లి శ్రీసభ ప్రార్థనలో, విశ్వాసుల నమ్మకమైన పూజలో కూడా ఒక ప్రముఖ స్థానాన్ని కలిగి ఉంది. వేదాంతపరంగా మరియతల్లి

మధ్యవర్తిత్వం క్రీస్తు విమోచన కార్యక్రమంలో ఆమె పాత్రను కొనసాగించడానికి కేటాయింపబడిరది. రక్షకుడి తల్లి కావడం, యేసును ప్రపంచానికి ఇవ్వడం ఆమె వృత్తి. నజరేతులో ఆమె అంగీకరించిన పాత్ర ఆమె మరణంతో ముగియలేదు. ఎల్లప్పుడు మరియ తల్లి ద్వారా దేవుడు తన అనంత ప్రేమను ప్రపంచానికి అందిస్తాడు.

ఆమె మధ్యవర్తిత్వం ద్వారా దేవుని ప్రణాళికలో మరియతల్లి పాత్రను నాలుగు ప్రాథమిక స్పష్టీకరణలు ద్వారా అర్థం చేసుకోవచ్చు:

1) మధ్యవర్తిత్వం, సంఘీభావం అను ఈ రెండు సమాజంపై ఆధారపడి ఉంటాయి. మానవ జీవితం వ్యక్తిగతమైనది అయినప్పటికీ, ఇది తప్పనిసరిగా సమాజంతో ముడిపడివుంది. సమాజంలో సభ్యులుగా ఉండడం అంటే దేవుని వాగ్దానములో పాలు పంచుకోవడం అన్న విషయాన్ని దేవుడు యిస్రాయేలు ప్రజలతో చేసుకున్న ఒడంబడిక సంఘటనలో సుస్పష్టము అవుతుంది. కనుక ఇది క్రొత్త నిబంధనలో కూడా ఉంది. పాపములో వున్న మానవాళిని రక్షించడానికి తన సొంత కుమారుని పంపించడం ద్వారా మానవాళితో తన ప్రేమ, శాంతితో కూడిన సంబంధాన్ని స్థాపించడానికి దేవుడు వెనుకంజ వేయలేదు అని ద్వితీయ వాటికన్ మహాసభ తెలియజేస్తుంది. యేసు మనతో "పునరుద్ధరించబడిన మానవాళికి అధిపతిగా ఏర్పడిన దయ, సత్యంతో నిండిన క్రొత్త అదాము" గా ఉన్నాడు. యేసు దేవునికి, మనిషికి మధ్య మాత్రమే కాదు, మానవ కుటుంబ మనుగడకు పునాదిగా ఉన్నాడు.

2) మధ్యవర్తిత్వం దేవుని సార్వభౌమాధికారం నుండి తప్పుకోదు. ఇది ప్రార్థన దేవుని నమూనాలు మార్చడానికి, వాటిని మానవ అవసరాలకు అనుగుణంగా చేయడానికి ఒక ప్రయత్నం అని తప్పుడు అభిప్రాయం. దేవుని నమూనాలు శాశ్వతమైనవి, మార్పుకు లోబడి ఉండవు, కాని అతని శాశ్వతమైన జ్ఞానంలో మన తాత్కాలిక అవసరాలు, మన దైనందిన జీవితంలోని అన్ని పరిస్థితులు, మన ప్రార్థనలో ఇమిడి ఉన్నాయి. దేవునికి మన ప్రార్థన అవసరం లేదు, కాని మన జీవితంలోని వాస్తవాలు దేవునిపై ఆధారపడటం గురించిన

విషయాలలో శ్రద్ధ చూపించడం చాలా అవసరం. విశ్వాసం ప్రార్ధనలలో అలా ఒక వ్యక్తిగత అవసరాల కోసం ఉన్నత అధికారాలు మార్చుటానికి ప్రయోజనకర ప్రయత్నం కానీ దేవుని జ్ఞానం, ప్రేమకు లొంగుబాటు కాదు.

3) మరియతల్లి, పునీతుల ప్రార్థన మనలను దేవునికి దగ్గర చేస్తుంది. చరిత్రలో మరియతల్లి పట్ల భక్తి, మన సొంత అనుభవం ద్వారా, కారుణ్య తల్లికి ప్రార్థన చేయాలని ఇతరులకు తెలియజేస్తాము. యేసు ప్రాణాన్నిచ్చే ప్రేమ అంతా మరియతల్లి సున్నితత్వం, కరుణ, దేవుడు ఎవరో స్వయంగా వెల్లడిస్తాయి. దేవుడు మనతో మానవ భాషలో మాట్లాడుతాడు. మరియతల్లిని ఉద్దేశించిన ప్రార్థనలు ఆమెను మించి దేవుని చేరుతాయి. విశ్వాసులను నిజమైన ప్రార్థన వైపు నడిపించడం ఒక మతసంబంధమైన పని: మరియతల్లి వద్దకు రావడం ద్వారా, వారు దేవుని సన్నిధిలోకి ప్రవేశించి అతని ప్రేమలో ఆశ్రయం పొందుతారు.

క్రొత్త నిబంధనలో మధ్యవర్తిత్వం రెండు భాగాల మధ్య సంబంధం అని తప్పుగా అర్ధం చేసుకోకూడదు: యేసు దేవునికి, మనకి మధ్యవర్తిగా ఉన్నాడు. మరియతల్లి, యేసుకి, శ్రీసభకు మధ్య మధ్యవర్తి కాదు. “మరియతల్లి ద్వారా యేసు దరి’ అనే పురాతన సూక్తి! మరియతల్లి నుండి, యేసు ద్వారా, దేవునికి. మరియతల్లి పూర్తిగా మన వైపు నిలుస్తుంది. ఆమె నిశ్శబ్దం, విధేయత, ప్రమేయం మనం యేసును కనుగొనడానికి, తండ్రిని చేరుకోవడానికి నిర్ధేశింపబడాయి.

4) యేసుక్రీస్తు సుకృత ఫలాల వల్ల ఇతరులు రక్షింపబడినట్లు, యాత్ర శ్రీసభ ద్వారా క్రీస్తు మానవాళికి అందిస్తున్న దేవుని అనుగ్రహాలలో దేవదూతల, పునీతుల ప్రార్థన సహాకారం తోడ్పటుగా ఉంటుదని శ్రీసభ విశ్వాసం.

దేవదూత సందేశాన్ని ఆమె ఇష్టపూర్తిగా అంగీకరించడం ద్వారా ఆమె దేవుని తల్లి అయ్యింది. ఆమె అతన్ని బెత్లెహేములో ప్రపంచానికి అందించింది. ఆమె తన శిశువుగా అతనిని పోషించింది, చూసుకుంది. ఆమె అతని జీవితంలోని అనేక రహస్యాలలో ఆమె కలిసి ఉంది. ఆమె అతనిని ఆలయంలో సమర్పించింది. అతను పన్నెండేళ్ళ వయసులో, అతనిని కోల్పోయిన దు:ఖాన్ని

ఆమె అనుభవించింది. ఆమె కానాపల్లెలో ఉంది, అక్కడ ఆమె ప్రభావ శక్తి అద్భుతానికి సాక్ష్యమిచ్చింది, ఇది నీటిని ద్రాక్షరసంగా మార్చింది. యోహాను సువార్తలో చెప్పినట్లుగా, "యేసు సిలువ దగ్గర అతని తల్లి నిలబడి ఉంది' (యోహాను 19:25). ఇవన్నీ రక్షణ చరిత్రలో మరియతల్లి విశిష్టతను తెలియజేస్తాయి.

కల్వరిపై ఇప్పుడు ఆమె కార్యాచరణ ఏమిటి? కల్వరిపై సాధించిన రక్షణ, ఆమె సహకారం మీద ఆధారపడి ఉందని మనం చెప్పగలమా? ప్రస్తుతానికి మనం విషయాల ఊహాత్మక క్రమాన్ని పరిగణించినట్లయితే, వివిధ అవకాశాలు ఉన్నాయి:

మొదటిది: మరియతల్లి గొప్ప ప్రధాన యాజకుడైన క్రీస్తుతో సహ–పూజారి. ఈ సందర్భంలో విముక్తి కోసం ఆమె సహకారం భౌతికమైనది, క్రియాశీలమైనది. క్రీస్తు అర్పించిన సిలువ బలిలో మరియతల్లిది పూజారి పాత్ర అని సూచిస్తుంది. సాంప్రదాయం, అయితే, దానిని తిరస్కరించడం తప్ప అవకాశాన్ని పరిగణించలేదు. మరియతల్లి వలె క్రీస్తు రాచరికపు యాజకత్వం, క్రీస్తులో బాప్తిస్మం తీసుకున్న వారందరూ అనుభవిస్తారు.

రెండవది: మన విముక్తికి అవసరమైన బలిని అర్పించడానికి మరియతల్లి క్రీస్తును ఒప్పించే అవకాశాన్ని మనం ఊహించవచ్చు. ఈ పరికల్పనలో విముక్తి అనేది క్రీస్తుతో మరియతల్లి యొక్క నైతిక సహకారం యొక్క తక్షణ ప్రభావం.

చివరిగా: కల్వరిపై ఆమె కరుణ, క్రీస్తు బలితో పాటు, విముక్తి మొత్తం ధరతో ఏర్పడిరదనే భావనలో మరియతల్లి వెంటనే మానవ రక్షణ కోసం సహకరించింది. అటువంటప్పుడు, ఆమె తోడ్పటుతో తండ్రి దేవుడు క్రీస్తు సిలువ బలిద్వారా సమస్తాన్ని తనతో సఖ్యత పరుచుకున్నాడు.

## ముగింపు

దేవుని పట్ల, ఆయన ప్రణాళిక పట్ల ప్రేమ మరియు గౌరవం వలన మనము మరియతల్లి పట్ల భక్తి చూపిస్తున్నాము. క్రీస్తు మాత్రమే మన మధ్యవర్తి అనే సత్యాన్ని తగ్గించడానికి ఇది ఉద్దేశించినది కాదు. మనము పవిత్రతకు మార్గం వెతుకుతున్నప్పుడు మరియతల్లి మనకు గొప్ప సహాయకురాలు. ఆమె మానవురాలు కావున ఇహాలోక ప్రలోభాలను ఎదుర్కోవలసి వచ్చింది. ఆమె ప్రలోభాలకు గురికాకుండా అన్ని విషయాలలోనూ ఓర్పు కలిగి ఉంది. ఆమె ధర్మానికి ప్రతిరూపం. ఆమెను ధ్యానించడం ద్వారా, మనము ఆమె కుమారుడిలా పెరుగుతాము. క్రీస్తును బాగా తెలుసుకోవడం, క్రీస్తు కృపలను ప్రపంచం మొత్తాన్ని తెలియజేయడం తప్ప మరే కారణం లేకుండా మనము మరియతల్లి పట్ల గౌరవం, భక్తి కలిగి ఉండాలి. ద్వితీయ వాటికన్ మహాసభ మరియతల్లి పట్ల ప్రేమపూర్వక భక్తిని పెంపొందించుకోవాలని ప్రజలను ప్రోత్సహించింది, మరియతల్లి గౌరవాన్ని పరిగణనలోకి తీసుకోవడంలో స్థూల అతిశయోక్తి, నిర్లక్ష్య విస్మరణకు దూరంగా ఉండాలని వేదాంతవేత్తలు గట్టిగా కోరారు. మరియతల్లి స్థానం పరలోకంలో దేవునితో ముడిపడి ఉంది. క్రీస్తులో అన్ని విషయాలు పునరుద్ధరించబడినట్లుగా, చివరికి సత్యం ప్రభలమవుతుందని మరియ తల్లి చెప్పినట్లుగా క్రైస్తవులు అర్థం చేసుకోవడానికి ఆమె తన జీవితం ద్వారా పిలుపునిచ్చిది. మనం మరియతల్లి వలె ఉత్తమురాలుగా మారడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మనం పూర్తిగా నిమగ్నమయ్యామా అనేది సవాలు. మనం దేవునితో నిమగ్నమైనప్పుడు, క్రీస్తులో ఐక్యమైనప్పుడు ఉత్తమమైనది సాధ్యమవుతుంది. మనం ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి, అంగీకరించాలి. ఎందుకంటే, మానవులకు పాపపు స్వభావం ఉన్నప్పటికీ శ్రీసభ యొక్క పవిత్రత క్రీస్తు నుండి ప్రవహిస్తుంది. శ్రీసభ కూడా లోకానికి వెలుగు అని మనం చూస్తాము – అంటే: లైట్స్ ఆఫ్ ది నేషన్స్. క్రీస్తుకు, ఆయన శ్రీసభకు ఉన్న ఏకత్వం ద్వారానే మనం దేవుని సన్నిధి మహిమతో ఒక రోజు పరిపూర్ణతను సాధిస్తాము.

# 3. మరియమాత - శ్రీసభ

## (లోకానికి వెలుగు శ్రీసభ: 60-69)

- బ్రదర్ ఈగలపాటి ప్రవీణ్



**పరిచయం:**

శ్రీసభ అంతటిలో, మానవాళి అంతటిలో మరియతల్లి తన ఆధ్యాత్మిక మాతృత్వాన్ని క్రీస్తు ఏక మధ్యవర్తిత్వంతో సహ ఏవిధంగా నిర్వహిస్తుందో ఈ శీర్షిక ద్వారా మనం తెలుసుకుంటున్నాము. ముఖ్యంగా రక్షణ కార్యంలో మరియతల్లి సంఘీభావం (శిలువ చెంత తన కూమరుని బాధలతో ఒక తల్లిగా తన బాధలను ఏకంచేసి మానవాళి రక్షణ కోసం శ్రమిస్తుంది). ఆమె మోక్షారోహణం ద్వారా తన కుమారుని మనకోసం విన్నవిస్తూ తన మధ్య వర్తిత్వం కొనసాగించడం గురించి మనము ఈ శీర్షికలో తెలుసుకోబొతున్నాము.

## 1. మరియతల్లి– శ్రీసభ

శ్రీసభ ఆరంభంలోనూ, మధ్యయుగంలోనూ మరియ తల్లి మధ్యవర్తిత్వం పై వివరణలను సవరించారు. మరియతల్లి మధ్యవర్తిత్వము (Mediatrix) గురించి పిత్రుపాదులు కొన్ని సందేహ వివరణలు ఇచ్చారు. వారిలో మూడు సముహాలు మరియతల్లి మధ్యవర్తిత్వము గురించి ఘర్షించుకోవడం చూస్తున్నాము. అందులో మొదటి సముహము ''మరియతల్లి దేవుని అనుగ్రహాలకు మధ్యవర్తిగా'' ఉందని బోధిస్తున్నారు. రెండవ సముహము ''మరియతల్లి మధ్యవర్తిత్వము'' అనే నామకరణం వ్యతిరేకించారు. ఏందుకంటే సమాఖ్య సభలలో, క్రైస్తవ విశ్వాసులలో శీర్షికను తప్పుగా

అర్థం చేసుకోనే పరిస్థితి మరియు క్రొత్త ఇబ్బందులను ఎదుర్కొవలసి వస్తుందని భయంతో వారు నామకరణాన్ని వ్యతిరేఖించారు. అంతేతప్ప, శీర్షికలో వారికి ఏలంటి దోషాలు లేవు. రెండు సముహాల నుండి అర్థవంతమైన విశ్లేషణ ఉన్నందున మూడవ సమూహము వారు ఎవ్వరికి ఇబ్బంది కలుగకుండా రెండు సముహాలను ఒకే అలోచన పైకి తీసుకొచ్చే ప్రయత్నం చేసింది. అటు నామకరణాన్ని తప్పించకుండా మరియ మధ్యవర్తిత్వము గురించి వచ్చే అర్ధరహిత వివరణల భారి నుండి కాపాడింది. ఇలాంటివే మనయుగంలో ఎదుర్కొనే ప్రశ్నలు. వీటికి సంఘాభిప్రాయాలు మరియు వేదాంత శాస్త్ర సఖ్య వివరణలు ఏంతగానో ఉపయోగ పడుతాయి.

అపోస్తులుల ప్రబోదం ప్రకారం, దేవునికి మానవులకు మధ్యవర్తి ఒక్కరే. “దేవుడు ఒక్కడే. దేవుని మనుజులను ఒక చోట చేర్చు మధ్యవర్తియు ఒక్కడే. మనుష్యుడైన క్రీస్తు యేసే ఆ మధ్యవర్తి. మానవాళి రక్షణకై ఆయన తనను తాను అర్పించుకొనెను” (1తిమోతి 2:5-6). అదే క్రీస్తు ప్రభువు మరియను మానవులందరికి మాతగా ప్రసాదించాడు. కనుక మరియ మానవుల మాతగా కొనసాగడానికి, క్రీస్తు మానవులకు దేవునికి మధ్యవర్తిగా వర్ధిల్లడానికి మధ్య ఏలాంటి వైరుధ్యము లేదు. అంటే మరియ మానవ మాతృత్వం, యేసు క్రీస్తు మధ్యవర్తిత్వపు మహత్యాన్ని ఎంతమాత్రమూ కించపరిచేది కాదు, మసగబార్చేదికాదు. నిజానికి దైవ మానవ సంధాత క్రీస్తు ప్రభు దివ్య శక్తినే మరియమాత తన మాతృత్వపు మధ్యవర్తిత్వం ద్వారా వెల్లడిస్తుంది, ప్రభు వాత్సల్యానికి కారుణ్యానికి తానొక వాహికగా నిలుస్తుంది.

మరియ తల్లి ఆధ్యాత్మిక మాతృత్వం లేదా మధ్యవర్తిత్వం ముఖ్యంగా రెండు అంశాలను కలిగి ఉంటుంది. క్రీస్తు విమోచన కార్యంలో మరియమాత చారిత్రాత్మక వ్యక్తిత్వం, నిగూఢత కలిగి వుంది క్రైస్తవులందరికి ఆధ్యాత్మిక తల్లిగా సహకరించింది. రెండవ అంశంలో ఎవరైతే క్రీస్తు కార్యంలో భాగం అవుతారో వారందరికి మరియతల్లి నిత్యం ఆధ్యాత్మిక తల్లిగా కొనసాగుతుంది. ఈ రెండు అంశాలు ఏవిధంగా సంబంధం కలిగివున్నాయో మనకు వివరంగా చెప్పబడలేదు. ఆ పనిని వేదాంత వేత్తలకు, వారి సొంత స్పష్టతకు

వదిలివేసింది. ఒక విధంగా చెప్పాలంటే మరియమాత దేవునికి ఇచ్చిన మాట ప్రకారం, దేవునికే జన్మనివ్వడం, సిలువ మరణం వరకు క్రీస్తు ప్రభువుకి తోడుగా వుండడం ద్వారా ఆమె మధ్యవర్తిత్వం పొందింది. మరియ ఆధ్యాత్మిక మాతృత్వం ఒక వాస్తవికత. దీనిని ఎవ్వరు వ్యతిరేకించలేరు.

## 2. శ్రీసభ పై మరియతల్లి ప్రభావం

ఆలాంటి మహోన్నతమైన మరియ మాతృత్వం నాటికీ నేటికీ ఏనాటికీ నిత్య నూతనంగా కొనసాగుతూ ఉండటమే ఆమెకు దేవుడనుగ్రహించిన కృపా విశేషం. తాను మంగళవార్త నందుకున్న నాడు – దీనాత్మురాలై నిండు మనస్సుతో తన సమ్మతిని తెలిపిన క్షణం నుంచి – మొగ్గతొడిగిన మరియ మాతృత్వపు ప్రస్థానం, అచంచల విశ్వాసంతో సిలువ నీడన నిలచి తన కుమారుని ఆత్మ బలి దానంలో తాను భాగస్వామినిగా మారడంతో పరాకాష్ఠ దశకు చేరి, నేటికీ యథాతథంగా కొనసాగుతూనే ఉంది. దేవుడెన్నుకున్న మానవులందరు నిత్యజీవితం లోనికి ప్రవేశించే వరకు మానవుల మాతగా మరియ పాత్ర నిరంతర చేతనతో కొనసాగుతూనే ఉంటుంది. నేడు – ఆత్మ శరీరాలతో మోక్షానికి కొనిపోబడిన మరియ తాను దైవసాన్నిధ్యానికి చేరగానే, మానవ కారోద్యమంలోను వివరించవలసిన బాధ్యతలనుంచి వైదొలగలేదు. నేటికీ ఆ దేవమాత మనలోని ప్రతి ఒక్కరికోసం ప్రార్థిస్తూ మనకు నిత్యజీవ బహుమానాలను సంపాదించి పెడుతూనే ఉంది. అవును. మరియమాత నేటికీ – తన మాతృ సహజమైన ప్రేమతో వాత్సల్యంతో తనకు సహోదరీ సహోదరులైన విశ్వాసులందరినీ కంటికి రెప్పలా కాపాడడంలో నిమగ్నమై ఉంటూ ఐహిక జీవన యాత్రలో – 'కన్నీటి కనుమ'లో – అనేక కష్టనష్టాలకు ఓర్చుతూ ఆపదల అడుగులు వేస్తూ ఆశానిరాశల ఆగడ్తలలో పడుతూ లేచే భక్తజనులకు ఆ తల్లి ఎల్లవేళలా ఉంటుంది. వారంతా సురక్షితంగా తిరిగి పారలౌకిక నిత్య నివాసానికి చేరే వరకు మరియు అనుక్షణమూ వారి వెన్నంటే ఉంటుంది. గనకనే – మరియమాతను శ్రీసభ– న్యాయవాది' అనీ, 'సహాయకురా'లనీ, 'ఉపకారి 'మధ్యవర్తి' అనీ పలు ఉపనామములతో భక్తి పూర్వకంగా సంబోధిస్తుంది.

ఇలా మనం మరియను "మధ్యవర్తి" అని పిలువడం వల్ల - మానవులకూ దేవునికి ఏకైక మధ్యవర్తి యేసుక్రీస్తు మహత్యానికి గౌరవానికి కించిత్తు హాని కూడా కలుగదనీ, ఆయన రక్షాకార్య నిర్వహణంలో ఎలాంటి లోటూ కనిపించదనీ మనం గ్రహించాలి. నిజానికి - సృష్టింపబడినది ఏదీ సృష్టికర్తకు సమ ఉజ్జీకాదు. అలాగే సృష్టింపబడిన ఏప్రాణి-శరీరధారియైన దేవుని మాటకూ, లోకరక్షకునికీ సమానం కాదు. అయితే-క్రీస్తు యాజక ధర్మాన్ని గురువులు, విశ్వాసులు పంచుకున్నట్లు, దేవుని సౌజన్య మహనీయ అప్పగింతమైన 'దైవ-మానవ' మధ్యవర్తిత్వం కూడా లోక రక్షా మహోత్కార్య సాధనలో మానవులు అందించే సహకార రూపంలో విశ్వాసులందరికీ వర్తిస్తుంది. ప్రభువు ప్రథమ శ్రేణి మధ్యవర్తి అయితే - విశ్వాసులు ద్వీతియ శ్రేణి మధ్యవర్తులవుతారు. శ్రీసభ అనుభవం ప్రకారం, విశ్వాసం ప్రకారం - మరియమాత వహించే మధ్యవర్తిత్వం కూడ ద్వితీయ శ్రేణికి చెందినదే. ఈ సత్యాన్నే శ్రీసభ సవినయంగా ప్రకటిస్తుంది. ఈ సత్యాన్నే సమస్త క్రైస్తవ విశ్వాసులకూ బోధిస్తుంది. మరియమాత మధ్యవర్తిత్వం ద్వారా, ఆ తల్లి వాత్సల్యంతో అందజేసే అధారం సహకారం ద్వారా - విశ్వాసులందరు ఏకైక మధ్యవర్తి లోక రక్షకుడైన క్రీస్తు ప్రభు సాన్నిధ్య సాంగత్య భాగ్యాన్ని పొందగలరన్నది శ్రీసభ విశ్వాసం ఆశాభావం.

## 3. శ్రీసభలో మరియతల్లి పాత్ర

కన్య మరియ - దేవమాత కాబోయే మహత్తరమైన చారిత్రక పరిణామం అని తండ్రి దేవునికి ముందుగానే తెలుసు. దేవుని సంకల్పం ప్రకారం దేవుడు నిర్దేశించిన మానవ రక్షా ప్రణాళిక ప్రకారమే మరియ - దేవుని కుమారునికి జన్మనిచ్చి దేవమాతగా ఆవిర్భవించింది. అలా మరియ మాతృత్వానికి దైవ వాక్కు రూపుడైన క్రీస్తు మనుజావతారానికి అవినాభావ సంబంధం ఏర్పడింది. లోకోద్ధారకుడైన దివ్య రక్షకుని మాతగా మరియ ధన్యురాలు కావడం దైవప్రణాళిక ప్రకారమే సంభవించింది. మానవు లందరిలోను దేవుని సంకల్పాన్ని అచంచల విశ్వాసంతోను అనితర సాధ్యమైన ఔదార్యంతోను తలదాల్చి తనను తాను 'ప్రభుదాసి'గా పరిగణించుకుంటూ

లోక రక్షణ సాధనలో ప్రభువుకు విశ్వసనీయమైన సహచరిగా నిలచింది. సాక్షాత్తూ దైవ కుమారుడుని గర్భానదాల్చి జన్మనిచ్చి స్తన్యమిచ్చి పోషించి, యుక్త సమయంలో తండ్రి దేవునికి తన తొలిచూలు సంతతిని కానుకగా సమర్పించి, మానవ రక్షా ప్రణాళికలో భాగంగా తన కుమారుడనుభవించిన హింసలను సిలువ మరణ వేదనను - తానూ అనుభవించింది. ఆవిధంగా మరియ యావత్ మానవ జాతిలో తాను ఒక్కత్తే తన వినయశీలంతో, విశ్వాసంతో ఆశాభావంతో, అంతరాంతరాలలో జ్వలించే ప్రేమ సేవా సుగుణాలతో లోక రక్షకుడు తల పెట్టిన లోకోద్ధరణ మహత్కార్యంలో తానూ భాగస్వామి కాగలిగింది, శాపగ్రస్తమైన మానవాత్మలకు తిరిగి నిత్య జీవమును ప్రదానం చేయడంలో ప్రభువుకే సహకారమందించి చరితార్థురాలయింది. గనకనే దేవుని కృపావర శ్రేణిలో తొలి వరుసలో నిలచే మరియమాత మానవులందరికీ దైవమిచ్చిన తల్లిగా వర్ధిల్లుతోంది.

## 4.శ్రీసభలో మరియతల్లి ఆదర్శం

కన్య మరియ - తనకు దేవుడు ప్రసాదించిన మాతృత్వపు మహావరం ద్వారా తన దివ్య కుమారుడు, లోక రక్షకుడైన క్రీస్తు ప్రభువుతో ఏకమై ఉన్నట్లే - తనకు గల దేవుని కృపావరాలద్వారా లోక రక్షా విధుల ద్వారా శ్రీసభకు సజీవమైన తేజోవంతమైన మాతృక వంటిదిగా - వుంది. అచంచలమైన విశ్వాసం, ప్రేమ, క్రీస్తు ప్రభువుతో ఏకీభావమనే ఆధ్యాత్మిక సుగుణాలే మరియమాతను శ్రీసభకు మాతృకగా నిలుపుతాయి. దైవజన సంఘ నిగూఢ స్వరూపాన్ని బట్టి శ్రీసభను తల్లిగాను కన్యగాను (వధువుగాను) సంబోధించడం, సమంజమైనది కూడా. ఇలా తల్లిగా కన్యగా శ్రీసభకు వర్తించే మేలి గుణాలన్నీ మరియమాతలోనూ మూర్తిభవించి ఉండటం వల్లనే మరియ శ్రీసభకు అన్ని విధాలా తగిన మాతృకగా వర్ధిల్లుతుంది. "తన అచంచల విశ్వాసం ద్వారా, దైవ విధేయతా గుణం ద్వారా మరియ దేవుని కుమారునికే జన్మనిచ్చి ధన్యురాలయింది. ఇది మానవ సహజమైన జ్ఞానాతిశయంతోనో శక్తి సామర్థ్యాలతోనో సిద్ధించిన వరం కాదు. సాక్షాత్తూ పవిత్రాత్మ అనుగ్రహంతోనే మరియ దేవమాత కాగలిగింది. పూర్వ

నిబంధనంలో ఏవమ్మ సైతాను మాటలకు తలదాల్చి తప్పు చేసి పతనమైతే, 'నూతన ఏవ'గా మరియ దేవదూత అందించిన దైవవాక్కునకు విధేయురాలై మొక్కవోని విశ్వాసంతో దేవుని మాటను శిరసావహించడం ద్వారా లోక రక్షకునికి జన్మనిచ్చి లోకానికి జీవప్రదాయిని కాగలిగింది. మరియ జన్మనిచ్చిన తొలిచూలు కుమారుడే దేవుడు ఆనంతర కాలంలో తాను సమీకరించబోయే అసంఖ్యాకులైన సహోదరులలో తొలిచూలు కుమారునిగా నియమించాడు (రోమీ 8:29). ఆనంతర కాలంలో ప్రభువు సమీకరించబోయే సహోదరీ సహోదరులే ఈనాటి శ్రీసభలోని యావన్మంది విశ్వాసులు. వీరి ఆధ్యాత్మిక ఆవిర్భాంలోను వికాసంలోను సైతం మరియ తన మాతృసహజ ప్రేమావాత్సల్యాలతో దేవునికి సహచారిగా సహాయ కారిణిగా తోడ్పడుతుంది.

మరియమాత శ్రీసభకు మాతృక మాత్రమే కాదు, మార్గదర్శి కూడా. మరియమాత అడుగుజాడల్లోనే శ్రీసభ తన ఆధ్యాత్మిక జీవన యాత్రను కొనసాగిస్తుందనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. మరియమాత ఆంతరంగిక పవిత్రతను శ్రీసభ నిరంతరమూ ధ్యానిస్తూ ఉంటుంది, మరియలో మూర్తీభవించిన ప్రేమ సేవా గుణాలను తూచా తప్పక అనుకరించడానికి శ్రీసభ చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. అలాగే, దేవుని మాటను శిరసావహిస్తూ ఆయన సంకల్పాన్ని నెరవేర్చుతూ మాతృమూర్తిగా పరివర్తనులకు జన్మనిస్తుంది. నవజీవానికి నిత్య నిండు విశ్వాసంతో 'దైవవాక్కు'ను స్వీకరించడం ద్వారా శ్రీసభ తానే ఒక మాతృమూర్తిగా రూపొందుతుంది. వేదప్రబోధం జ్ఞానస్నాన దివ్య సంస్కారాల ద్వారా నూతన దైవజనులకు వారు పవిత్రాత్మ ప్రభావంతో సాక్షాత్తూ దేవుని నుండి ఉద్భవించే దైవ జనులవుతారు, నవ జీవద్భాగ్యానికి వారసులవుతారు. ఇలా విశ్వాసులకు జన్మనిచ్చే శ్రీసభ మరియమాత వలె నిత్యకన్య. తన దివ్యవరుడు యేసు పట్ల తనకు గల విశ్వాసాన్ని నిత్యమూ పవిత్రంగా కాపాడుకుంటూ వస్తుంది. అంతేకాదు పరిపూర్ణితురాలైన శ్రీసభ మరియ మాతృ ధర్మాన్ని అనుకరిస్తూ విశ్వాసం, ఆశాభావం, ప్రేమ సేవా గుణాలు పదిలంగా కాపాడుకుంటూ

తన సంతానాన్ని సద్గతికి మళ్లిస్తూ ఉంటుంది, సత్యం సుందరం మంగళకరమైన జీవన మార్గంలో ముక్తి మార్గంలో వారిని నడిపిస్తూ ఉంటుంది.

ధన్యకన్య మరియమాత సాన్నిధ్య భాగ్యం వలన శ్రీసభ సైతం సకల సద్గుణ సంపూర్ణంగా వెలుగొందుతూ, 'ఒక ముడత అయిన, మచ్చ అయిన లేకుండా' మనుగడ సాగిస్తూన్నప్పటికీ (ఎఫెసీ 5:27) శ్రీసభ సభ్యులైన విశ్వాసులు ఇంకా పాపాన్ని జయించడానికి, పవిత్ర జీవనంలో ప్రగతిని సాధించడానికి, నిరంతరం శ్రమిస్తూనే ఉన్నారు, ఆటుపోట్లకు గురవుతూ కూడా ముందంజ వేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే వారు సకల సద్గుణాలకు మాతృకగా ప్రకాశిస్తూ యావత్ దైవజన సంఘానికి మహాదాదర్శంగా నిలుస్తోన్న మరియమాత వైపు తమ దృష్టిని సారిస్తూ, ఆ తల్లి నడచిన బాటలో నడువడానికి ప్రయత్నిస్తారు. అంతేకాదు దైవవాక్కు రూపుదైన క్రీస్తు ప్రభువు మనుజావతారం దాల్చడంలో మరియమాత వహించిన భూమికను ఏకాగ్రతతో ధ్యానిస్తూ శ్రీసభ దైవకుమారుని మనుష్యావతార పరమ రహస్యాన్ని అవగాహనం చేసుకోడానికి, తనకు మాతృకయైన మరియమాతను సాధ్యమైనంత సన్నిహితంగా అనుసరించడానికి నిరంతర సాధన చేస్తూ ఉంటుంది. మానవ రక్షా చరిత్రలో అంతర్భాగంగా మారిన మరియమాత క్రైస్తవ జీవితానికి మూలాధారము విశ్వాస సత్యాలన్నింటికీ అనుసంధాన బిందువుగా, సార్థకమైన ప్రతిబింబంగా నిలుస్తుంది. తనను ప్రార్థించే వారినీ తన గురించి బోధించేవారినీ, తనను గౌరవించి సన్మానించే విశ్వాసులందరినీ ప్రేమతో ప్రోత్సహిస్తూ తన కుమారుని సన్నిధానానికి, తన కుమారుడు అర్పించిన రక్షాబలి సమర్పణకూ, సేవా ధర్మాల నిర్వహణంలో పరః అసభ సైతం క్రీస్తు మహిమార్థం కృషి చేసే క్రమంలో తనకు పరమాదర్శమైనకు రూపంలా మనుగడ సాగించే ప్రయత్నం చేస్తుంది. విశ్వాసం ఆశాభావం ప్రేమ నిర్వహణంలో ప్రగతిని సాధించడానికి నిరంతరం కృషి చేస్తూంటుంది, తాను చేసే ప్రతి పని దైవ సంకల్పానికి అనుగుణంగా చేయడానికే ప్రాధాన్యమిస్తుంది. కాదు తన అపోస్తోలిక

ధర్మ నిర్వహణంలో కూడా శ్రీసభ మరియతల్లి మాతృకనే విశ్వాసనీయంగా అనుకరిస్తుంది. కన్య మరియ పవిత్రాత్మ ప్రభావము వలన గర్భము దాల్చి క్రీస్తు ప్రభువుకు జన్మనిచ్చినట్లే, ప్రభువు విశ్వాసుల హృదయాలలో జన్మించి దిన దిన ప్రవర్ధమానుడవ్వాలన్నది శ్రీసభ ఆకాంక్ష. చివరిగా మరియమాత తన జీవితకాలంలోనే మాతృ సహజమైన ప్రేమ ఔన్నత్యానికి మమతాను రాగాలకు మాతృకగా రాణించింది. అలాగే శ్రీసభ అపోస్తోలిక ధర్మ నిర్వహణంలో నిమగ్నులైన విశ్వాసులందరూ ఈనాడు కూడా మరియమాత మాతృత్వపు ప్రేమా వాత్సల్యాలను చవిచూస్తూ, చైతన్యవంతులై శక్తిమంతులై యావత్ మానవజాతి పునరుజ్జీవానికి కృషి చేయాలని తల్లి శ్రీసభ ఆశిస్తోంది.

## 5. శ్రీసభలో మరియ 'భక్తి' సంప్రదాయం

దేవమాతగా, క్రీస్తు నేతృత్వంలో నడచిన మానవ రక్షణోద్యమంలో భాగస్వామినిగా మరియు దేవుని కృపవలననే భూ పరలోకాలలో మహోన్నతమైన గౌరవపీఠాన్ని అధిష్ఠించగలిగింది. దేవదూతల కంటే, మానవులందరికంటే సమున్నతమైన స్థానాన్ని పొందగలిగింది. తాను జన్మనిచ్చిన క్రీస్తు భగవానుడిది అగ్రస్థానమైతే ద్వితీయ స్థానంలో మరియమాత నిలచింది. గనకనే మరియమాతను సముచితంగా సన్మానించడానికి శ్రీసభ ప్రత్యేకమైన 'భక్తి సంప్రదాయాన్ని' నెలకొల్పింది. ఆ శ్రీసభ తొలిదశ నుంచీ క్రైస్తవ సంఘాలు మరియను 'దేవమాతా!' అని నోరారా పిలుస్తూ తమ భక్తి ప్రపత్తులను చాటడం ఆనవాయితీ అయింది. ఈతి బాధల్లోను తమ జీవితావసరాలలోను దేవమాత శరణు వేడుతూ విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు చేసేవారు. ఎఫేసులో జరిగిన మహాసభల అనంతరం – శ్రీసభలో ఎల్లెడల మరియమాత పట్ల భక్తి భావన ముప్పిరి గొన్నది. దేవమాతను గౌరవించడం, దేవమాతపట్ల ప్రత్యేక ప్రేమాభిమానాలను ప్రదర్శించడం, కమనీయమాత సహాయాన్ని అర్థిస్తూ ప్రార్థనలు చేయడం, మరియమాత పుణ్య జీవన మార్గాన్ని నిష్ఠగా అవలంభించడం. ఇది ఒక సాంప్రదాయంగా స్థిరపడి శ్రీసభ దశ దిశలా వ్యాపించింది. ఇలా శ్రీసభలో అనాదిగా కొనసాగుతూ వస్తోన్న 'మరియ గౌరవ సంప్రదాయం'

దేవునికి క్రైస్తవ విశ్వాసులు చేసే "ఆరాధనా సంప్రదా"యానికి పూర్తిగా భిన్నమైనది. మరియను మనం సముచితంగా గౌరవిస్తాం. మరియమాతతో కలసి త్రియేక దేవుని ఆరాధిస్తాం. దైవవాక్కురూపం క్రీస్తు ప్రభువుకు, తండ్రి దేవునికి, పవిత్రాత్మ భాగవానుడికీ భక్త జనులు చేసే ఆరాధనా అర్చనాదులకు మరియమాత పట్ల ప్రదర్శించే భక్తి గౌరవాలకు స్పష్టమైన తేడా ఎప్పుడూ ఉంటూనే ఉంది. ఈ విధంగా శ్రీసభ ఆమోదంతో మత మౌలిక సిద్ధాంతాలకు విధేయంగా కొనసాగే 'మరియ భక్తి సంప్రదాయాలు' అన్నీ ఏక కాలంలో దేవమాతనూ దైవకుమారుణ్ణి సగౌరవంగా స్తుతించే రీతిలో సమతుల్యంగా రూపుదిద్దుకుంటాయి. మరియతల్లిని గౌరవించే భక్త జనులంతా - సృష్టిలోని సమస్తానికి మనుగడ కల్పించిన కుమారుణ్ని (కొలొస్సీ 1:15-19), తండ్రి దేవుని సంకల్పానుసారం సంపూర్ణ దైవ స్వభావం మూర్తీభవించిన కుమారుణ్ణి (కొలొస్సీ 1:15-16) ఆయన తత్త్వ మహాత్యాలను నోరారా ప్రకటిస్తారు, ఆయన పట్ల తమకు గల ప్రేమాతిశయాన్ని వెల్లడిస్తారు, ఆయనను మహిమ పరుస్తారు, ఆయన ఆజ్ఞలను చిత్తశుద్ధితో పాటిస్తారు.

## 6. సమావేశ ఆచరాణాత్మక వివరణలు

వేద పండితులు, వేద బోధకులు పవిత్ర గ్రంథాన్ని భక్తి శ్రద్ధలతో పరిస్తూ, శ్రీసభ పితృపాదుల రచనలను, శ్రీసభ పండితుల రచనలను శ్రద్ధతో అధ్యయనం చేస్తూ, శ్రీసభ దైవార్చనా సంప్రదాయాలను నియమబద్ధంగా పాటిస్తూ, శ్రీసభ అధిష్ఠానం వారు జారీ చేసే మార్గదర్శక సూత్రాలకు మగుణంగా వారు శ్రీసభలో మరియమాత నిర్వర్తించే విశిష్టమైన పాత్రను దైవజన సంఘంలో దేవమాతకు గల గౌరవ హోదాలను సక్రమంగా సహేతుకంగా నిర్వచించి విపులీకరించాలని మహాసభ వారిని ప్రత్యేకంగా కోరుతోంది. మరియమాత పట్ల మనం చూపే భక్తి ప్రపత్తులు గౌరవ మర్యాదలన్నీ కుమారభగవానుడు క్రీస్తు ప్రభువుకే చెందుతాయని విశ్వాసులకు విశదపరచాలి. సత్యసర్వస్వానికి సకల పవిత్రతకూ సమస్త ఆరాధనలకు మూలమైన క్రీస్తు ప్రభుసన్నిధికే తన తల్లి మరియ నామమున

మననం చేసే భక్తి కృత్యాలన్నీ చేరుతాయని స్పష్టం చేయాలి. అంతేకాదు కతోలిక వేదాంతులు వేద బోధకులు తమ మాటల ద్వారా గానీ, చేతల ద్వారాగానీ, కతోలికేతర క్రైస్తవులకు అన్యమతాలవారికి మరియమాత గురించి శ్రీసభ వెల్లడించే విశ్వాస సత్యాలపట్ల దురభిప్రాయాలు అపోహలు కలుగకుండా జాగ్రత్త వహించాలి. మరియతల్లి తత్త్వ మహత్వాలకు సంబంధించిన శ్రీసభ సాధికార ప్రబోధాలను యథాతథంగా సత్యనిష్ఠతో విపులీకరించాలే తప్ప వక్రీకరణకు తావీయరాదు. అలాగే కతోలిక విశ్వాసులు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. (మరియమాత పట్ల) నిజమైన భక్తిభావం కలిగి ఉండటమూ అంటే అర్థం లేని అనురాగాన్ని ప్రదర్శించటమూ కాదు, ఇవేళ భక్తిని చూపి రేపటికి విరక్తి చెందే చిత్తచాంచల్యమూ కాదు. అలాగే వివేచనారహితంగా మూఢనమ్మకాన్ని ఏర్పరచుకోవడం కూడా కాదు. నిజమైన భక్తి భావం నిండైన విశ్వాసం నుంచి పుడుతుంది. నిండైన విశ్వాసం కలిగి ఉంటేనే మనం దేవమాత మహత్వాన్ని గుర్తించగలుగుతాం, మరియతల్లి పట్ల ఆత్మీయమైన అనురాగాన్ని గలవు. పెంచుకోగలుగుతాం. అప్పుడే మనం ఆ తల్లి సద్గుణాలను అనుకరించగలము.

## 7. యాత్రిక శ్రీసభకు ఆశాదీపం - మరియమాత

ఇకపోతే ఆత్మ శరీరాలతో మోక్షానికి కొనిపోబడి మహిమాన్వితురాలైన యేసు జనని మరియమాత శ్రీసభకు సజీవ ప్రతీక, రాబోయే కాలంలో అవతరించబోయే విశుద్ధీకరణ పొంది సంపూర్ణ తేజోమయిగా విరాజిల్లబోయే శ్రీసభకు మరియ మహోజ్వలమైన ప్రతిరూపంగా నిలుస్తుంది. శ్రీసభ నూత్నీ కరణకు తానే శుభారంభం మవుతుంది. అదేరీతిగా మరియరాజ్ఞి ప్రభు పునరాగమన దినం వరకు యాత్రిక శ్రీసభలోని దైవజనులకు దారిదీపంగా, మొక్కవోని ఆశాభావానికి సంకేతంగా ఉంటుంది (2 పేతురు 3:10).

ఈ నేపథ్యంలోనే ద్వితీయ వాటికన్ మహాసభకు ఆనందాన్ని సంతృప్తినీ ఓదార్పును కలిగించే మరో పరిణామం గురించి ప్రస్తావించాలి. అదేమిటంటే కతోలిక శ్రీసభ నుంచి విడిపోయిన క్రైస్తవ సంఘాలలో కొన్ని

తిరిగి రక్షకుడైన క్రీస్తుయేసును కన్న పుణ్యమూర్తిగా మరియమాతపట్ల సముచితమైన గౌరవాన్ని భక్తి ప్రవత్తులను చూపనారంభించాయి. ముఖ్యంగా తూర్పు దేశాలకు చెందిన క్రైస్తవ శ్రీసభలు నిత్యకన్య దేవమాతపట్ల నిర్మలమైన మనసులతో నిజభక్తిని నిస్సంకోచంగా ప్రదర్శించగలుగుతున్నాయి. ఈ విధంగా క్రైస్తవ విశ్వాసులందరు దేవమాత శరణు వేడుతూ తమ జీవన సమస్యలను ఆశలను అవసరాలను ఆ తల్లికి విన్నవిస్తూ ప్రార్థనా సహాయాన్ని కోరుతున్నారు. అలాగే దేవునికీ సకల మానవులకు తల్లిగా వెలుగొందే మరియు ఆనాడు అపోస్తులులతో కలసి ప్రార్థించి ఏవిధంగా శ్రీసభ ప్రాదుర్భానికి దోహదం చేశారో, అదే రీతిగా సకల దూతలు పునీతులకన్నా అగ్రశ్రేణి మహిమోన్నతిని పొందిన తాను పునీతులతో కలసి మానవులందరి కొరకు తన కుమారుని నిరంతరమూ మొరపెడుతూనే ఉంటారు. వారు క్రైస్తవులు కావచ్చు. ఇంకను క్రీస్తు ప్రభును ఎరుగనివారు కావచ్చు. మానవులందరు శాంతి సామరస్యాలతో జీవిస్తూ ఆనందంగా సంఘంలో చేరి – పరమ పావనుడైన త్రిత్వైక దేవునికి గౌరవ మహిమలను వొనగూర్చే వరకు ప్రణాళిక సంపూర్ణంగా నెరవేరే వరకు మరియమాత లోకమాత – లోక కల్యాణం కోరుతూంటారు!

**ముగింపు:**

క్రీస్తు రక్షణ కార్యంలో ప్రభువు మన కొరకు తెచ్చిన పరిపూర్ణ రక్షణలో మరియతల్లి పాత్ర సహకారినిగా, మనము ఆధారిపడిఉండేలా ఉంటుందని గ్రహించుకోవాలి. ప్రభువు తన ఆనంతమైన శ్రేష్టత్వంలో, దయలో తనవారు అనుకొన్న వారందరు క్రీస్తు యొక్క ఆధ్యాత్మిక శరీరంలో జ్ఞానస్నానం ద్వారా క్రీస్తుయొక్క గురుత్వంలో బాగస్వాములవుతారు. అప్పుడు మన ప్రార్థనలు క్రియలు మరియు బాధలు క్రీస్తుతో, క్రీస్తుద్వారా, క్రీస్తుయందు తండ్రికి ఆధ్యాత్మిక బలిగా అర్పించవచ్చు. మరియను ఆశ్రయిద్దాం. ఆనందం పొందుదాం.

# 4. మరియ: మహిళల ఔనత్యం

## (Mulleries Dignitatem - 1988)

– బ్రదర్ గుండ బాలకిరణ్



తిరుసభను ప్రభావితం చేసిన ప్రతి ప్రాపంచిక సంజ్ఞ్య/గురుతు యొక్క అంతరార్ధాన్ని గ్రహించకుండ ఆమోదించకూడదు. 1988 లో జాన్ పౌలు పాపుగారు అందించిన తన అపోస్తొలిక లేఖ 'ముల్లేరియిస్ దిగ్నితాతెం' లో మరియతల్లి స్త్రీల ఔనత్యానికి మాతృక అని వివరించడమైంది. మహిళల గౌరవం, లోకంలో మరియు శ్రీసభలో వారి పరిచర్య గురించి అనేక అంశాలు తెలియజేయడమైనది. అందులోని మొదటి భాగము క్షుణ్ణంగా ఈ వ్యాసంలో పొందుపరచమైనది. మొదటి అధ్యాయంలో స్రీల గొప్పతనం గురించి, రెండవ అధ్యాయంలో దైవ పిలుపులో స్త్రీల గురించి మరిము మూడవ అధ్యాయంలో స్త్రీ దేవుని మాతృమూర్తి అనే అంశాల పై వివరించడమైనది.

### మొదటి అధ్యాయం: మహిళల ఔనత్యం

క్రీస్తు తన పరిచర్యలో స్త్రీల గొప్పతనాన్ని యోచించి మూడు మార్గాలలో వారిని నడిపించారు. అవి ఏమనగా: 1. క్రీస్తు బోధనలను చాటడంలో 2. వారికి సత్య వేదములను బోధించడంలో 3. స్త్రీలను తమ జీవిత మరియు సువార్త ప్రచారంలోను భాగస్వామ్యం కల్పించడం. దీనిని బట్టి క్రీస్తు పరిచర్య స్త్రీలకు సమాజంలో గౌరవ మర్యాదలను కల్పించింది అనిమనం అర్ధం చేసుకోవచ్చు.

## దేవుని పోలిక మరియు సంకల్పం పునరావృతము

క్రీస్తు సాధించిన ఘనతలో స్త్రీలకు ప్రాముఖ్యతను ఇవ్వడం గొప్పతనం. దేవుని పోలిక, సంతతి మరియు ఆదిపత్యం అన్న ఈ మూడు అంశాలలో స్త్రీల యొక్క పాత్రను గురించి చర్చిద్దాం. ఆదాము అవిధేయత వలన పాపకూపంలో పడిన మానవజాతిని, క్రీస్తు విధేయత మరియు తన మరణం ద్వారా మానవ జాతిని తిరిగి పాప రహితమైన దేవుని పోలికగా చేసాడు. క్రీస్తు అదృశ్యుడైన దేవుని యొక్క ప్రత్యక్ష రూపము (కొలస్సీ 1:15). క్రీస్తు స్త్రీ, పురుషులను తిరిగి దేవుని పోలికగా సృజింపజేసి, ఒక క్రొత్త మానవాళి “నూతన స్వభావమును” చేసెను (ఎఫెసీ 4:24).

స్త్రీ అని, పురుషుడుని, బానిసని, స్వతంత్రుడని, యూదుడని, అన్యుడని సమాజ వర్గ భేదాలు చూపించే విధముగా, అణగదొక్కే విధముగా కాక, క్రీస్తు  భిన్నంగా మానవాళిని దేవుని దత్తత పుత్రులు అగునట్లు ఒక క్రొత్త సృష్టిని చేసెను (ఎఫెసీ 2:14-18). అంతేగాక ఇకమీదట “నేను మిమ్ములను దాసులని పిలువక స్నేహితులని పిలుతును” (యోహాను 15:15). కనుక మీరు ఫలించి ఉండవలెను (యోహను 15:16). ఈ “ఫలభరితం” అనేది జీవ సంబంధం కాక ఆధ్యాత్మికతకు ఒక క్రొత్త ఒరవడిని జతచేస్తుంది. ఈ శిష్యరికం ద్వారా “క్రైస్తవులు” వనిత పురోగతికి అంకురార్పరణ చేసారు.

క్రీస్తు మనుష్యవాతరం, పరిచర్య, మరణం, పునరుత్థానం వలన సైతాను తల చితకకొట్టారు (అది 3:15). క్రీస్తు మానవజాతికి ప్రతినిధిగా రాజ్యాధికారం ఒసగారు (మత్తయి 28:18, దానియెలు 7:14). ఎలాగైతే ఆదాము ఏవలకు భూమిపై ఆధికారాన్ని ఒసగారో అధేవిధంగా తన శిష్యులైన స్త్రీ, పురుషులకు సరిసమానంగా తన అధికారాన్ని ఒసగారు. క్రీస్తు పితృస్వామ్యమైన సంస్కృతికి చెందినవారైనప్పటికి, తన పండ్రెండు మంది శిష్యులు పురుషులైనప్పటికి, స్త్రీలను కూడా తన స్నేహితులుగా, సువార్తీకులుగా అహ్వానించారు ఉదా: సమరియ వృత్తాంతం, క్రీస్తు పెంతుకొస్తు తిరుసభ తరువాత ఎల ఉండబోతుందొ వివరించిచూపారు. క్రీస్తు పునరుత్థాన, మోక్షరోహణ వలన స్త్రీ, పురుషులకు సమానత్వాన్ని

ఏర్పరిచారు. ఆనాధికాలం నుంచి కూడా తన రక్షణ ప్రణాళికలో ఉపయోగించారు. పేతురు నుడివిన విధముగా అంత్య దినములందు ఇట్లు జరుగునని దేవుడు చెబుతున్నాడు: "మానవులందరి మీద నా ఆత్మ కుమ్మరించెదను. నీ కుమారుడు, కుమార్తెలు ప్రవచించెదరు. మీ యువకులకు దర్శనములు, మీ వృద్ధులు కలలు కనెదరు" (అపో 28:15-18, యావేలు 2:28).

## కన్య మరియతో ఏవ యొక్క పోలిక

అది 3:15 వచనంలోమానవ విమోచన ప్రమాణమును మనం చూస్తాము. క్రీస్తు మనుషావాతరం ఆ ప్రమాణాన్ని సూచిస్తూ తన ప్రాణ త్యాగ మరియు మహిమాన్వితమైన పునరుత్థానంలొ పరిపక్వం చెందింది. క్రీస్తు విధేయత మరియు సిలువపై ప్రాణ త్యాగమును సూచిస్తూ కొత్త నిభంధన ఆదాము అవిధేయతను తిరగవ్రాసారు (రోమీ 5:12, 1 కొరింతీ 15:45-59). క్రీస్తు తన శోధనలపై జయించడం ద్వారా రెండవ ఆదాముగా పరిగణింపబడ్డారు. ఏలాగైతే రెండవ ఆదాము ఉన్నారో అలాగే తల్లీ మరియను క్రీస్తు మాతృముర్తి అయినందువలన "రెండవ ఏవగా" చెప్పడంలో ఆతిశయోక్తి లేదు. మరియను రెండవ ఏవగా పరిగణించడం పునీత ఇరేనియస్ బోధనల నుండి గ్రహించబడింది. ఎలాగతై మొదటి ఏవ తన అభీష్టంతో మానవాళిని పాపంలోనికి నెట్టివేసారో, "రెండవ ఏవ" అయిన "కన్య మరియ" సమస్త మానవాళి రక్షణ ప్రణాళికలో భాగస్వామ్యం పొందేలా తన విధేయతతో దేవునికి సహకరించింది.

క్రీస్తు మనుషావాతార ప్రకటన నుంచి సిలువపై మృతి చెందిన వరకు మరియ తన పూర్తి అభీష్టంతోనే దైవ ప్రణాళికను ముందుకు కొనసాగించారు. కతోలిక శ్రీ సభ సత్యోపదేశం 494 ఇలా బోధిస్తుంది: "మరియ విధేయత ద్వారా లోకానికి రక్షణ కారకురాలు అయ్యారు. కొంతమంది తిరుసభ మత పెద్దలు ఏవ యొక్క అవిదేయతను మరియ యొక్క విదేయతను పోలుస్తూ మరియమ్మను జీవులకు తల్లిగా ప్రకటించారు. ఏవ వలన మరణం ఎలా ప్రవేశించిందో మరియ వలన నూతన జీవితం ప్రవేశించింది."

| ఏవ | కన్య మరియ |
|---|---|
| 1. దేవునికి, ఆదామునకు మధ్య మొదటి నిబంధన పుత్రిక | 1. సీనాయి నిబంధన పుత్రిక |
| 2. నిబంధనకు అవిధేయత వహించారు | 2. నిబంధనకు విధేయత వహించారు |
| 3. ఏవ అవిధేయత వలన మానవ జాతిని పాపంలోనికి నెట్టివేశారు. దాని ఫలితం "శారీరిక", "ఆధ్యాత్మిక మరణం" | 3. మరియ తన విధేయత ద్వారా సమస్త మానవులందరిని రక్షణ అనే బహుమానాన్ని ఒసగారు. దాని ఫలితం "నిత్య జీవం". |
| 4. ఏవ యొక్క సంతతి అనగా సమస్త జీవులు మరియు నిక్కముగా సమస్త మానవాళి. | 4. మరియ తల్లి క్రీస్తు సిలువ చెంత నిలిచి ఉండుట ద్వారా క్రీస్తును రక్షకుడుగా ఎవరైతే విశ్వాసిస్తారో వారందరికి అమ్మ మరియ ఒక తల్లిగా నిత్య జీవితాన్ని ప్రసాదించడానికి పూనుకొంటారు. |

## రెండవ అధ్యాయం: దైవ పిలుపులో మహిళలు

మహిళలకు కూడా పురుషులతో పాటు సమానమైన అంతర్గత విలువలు కలవు. క్రీస్తు, ప్రారంభం నుండి సృష్టి కర్త వారిని స్త్రీ, పురుషులుగా సృజించినట్లు మీరు చదవలేదా? అని నుడివెను (మత్తయి 19:4, అది 1:27) స్త్రీలు కూడా పురుషుల వలే దేవుని పోలికలో సృష్టించబడ్డారు. పురుషులకు సమానంగా వారికి కూడా వ్యక్తిగత స్వేచ్ఛ, స్వతంత్ర్య నిర్ణయం మరియు వారి క్రియలకు వ్యక్తిగత బాధ్యతలు కలవు.

## సువిశేషములో మహిళలు

సువిశేషములో కొన్ని సంఘటనలు ఆధారముగా చూసినట్లైతే, మొదటిగా క్రీస్తు సమాజంలో స్త్రీలను క్రమంగా ఉద్దేశించి సంబోధించేవారు, ఇది ఒక్క పురషునికి అసాధరణమైన పని ( యోహాను 4: 27). క్రీస్తు

సికారు భావి దగ్గర సమరియ స్త్రీ తో సంభాషించడం చూసి శిష్యులు ఆశ్చర్యచకుతులైయ్యారు (యోహను 4:7-26) వ్యభిచారంలో పట్టుబడిన స్త్రీ తో కూడా సాధారణంగా మాట్లాడారు (యోహను 8:10-11) ముఖ్యంగా లూకా సువార్తలో మహిళలకు ప్రాధన్యత ఈ ఘటనల ద్వారా విశిధమౌతాయి. నాయినులో వితంతువుతో సంభాషణ (లూకా 7:12-13), రక్త స్రావంతో బాధపడుచున్న స్త్రీ (లూకా 8:4 8,మత్తయి 9, మార్కు 5:34) మరియు జనసమూహంలో క్రీస్తును ఉద్దేశించిన మాటలు (లూకా 11:27-28) అధేవిధంగా 18 సంవత్సరాలుగా నడుము వంగిన స్త్రీని పలకరించడం(లూకా 13:12) మరియు కొంతమంది క్రీస్తు సిలువ మోయుచుండగా ఎదురువచ్చి సంభాషించుట (లూకా 23:27).

రెండవ కోణంలో చూస్తే క్రీస్తు మహిళలను ప్రభావితం చేసిన విషయాన్ని గమనిస్తే స్త్రీలకు పూర్తిగా మరియు పరిపక్వమైన విలువలను ఒసగటం తేటతేల్లం అవుతుంది. తాను చాలా ఆలోచనతో మరియు ఆప్యాయతతో మహిళలతో మాట్లాడారు. రక్త స్రావంతో బాధపడుతున్న స్త్రీని ప్రభువు ఎంత మృధువుగా పరామర్శించారో మరియు "అబ్రహము పుత్రికగా" గణించి (లూకా 13:16) మహిళలకు కూడా పురుషులతో పాటు సమానమైన అధ్యాత్మిక అంతస్తును ప్రసాదించారు.

మూడవదిగా, క్రీస్తు మహిళలతో ఎప్పుడు తప్పులను, పాపాలను ఎత్తి చూపలేదు. పైగా వారికి అర్ధం చేసుకున్నాడు, వారి పక్షమున నిలుచున్నాడు (యోహను 4:16-18), వ్యభిచారంలో పట్టుబడిన స్త్రీ (యోహాను 8:10-11), వ్యభిచార స్త్రీ తన తల వెంట్రుకలతో ప్రభువు పాదములను అభిషేకించడం (లూకా 7:44-50). యేసు వారని ఖండించలేదు. పాపము చేయకండి అని మందలించాడు అంతే. వారి వ్యక్తిగత స్వేచ్ఛను మరియు స్వీయ నిర్ణయ శక్తిని గౌరవిస్తూ, పాపపశ్చాతాపాన్ని మరియు మన్నింపును ఒసగారు. విడాకుల సమస్యను పరిష్కరించినప్పుడు కూడా ప్రభువు స్త్రీ, పురుషులకు సమానమైన విలువలను ఒసగారు (మత్తయి 5:32,19:2, మార్కు 10:11-12) క్రీస్తు స్త్రీలను వస్తువులను గాక మనుషులుగా భావించారు, వారు వాడుకునే వస్తువులు కాదని నిరూపించారు.

## సువిశేషములో మొదటి మహిళల సాక్షులు

క్రీస్తుతో అత్యంత సన్నిహితంగా ఉండుటకు ఎన్నికైన వారిలో ప్రధములు వారి తల్లి మరియ. దూత సందేశంలో పుట్టుక వృత్తాంతం మినహ మరియ తల్లి గురించి సువిశేషాలలో కేవలం 5 సందర్భాలలో మాత్రమే ప్రస్తావించారు. 1. యెరుషలేము ప్రయాణం (లూకా 2:42-51), 2. కానా వివాహం (యోహోను 2:1-11), 3. యేసుతో కఫర్నాము వెళ్ళుట (యోహోను 2:17), 4.యేసును గూర్చి వెదకుట ( మత్తయి 12:46-50) మార్కు 3:31-35, లూకా 8:9-21). 5. సిలువ చెంత (మత్తయి 27:56, మార్కు 15:40, యోహను 19:25-27) మరియ జీవితం ఘనమైనదని తెలియజేయడానికి ఈ మూడు కారణాలు చాలు.

1. మరియ క్రీస్తు దైవ సంభూతుడని, నిజమైన మానవుడని తెలిసిన మొదటి సాక్షి. 2. దైవత్వానికి, విశ్వాసానికి, ఓర్పుకి, పట్టుదలకు మరెన్నో సుగుణాలకు నిలయం మరియ. 3. తోటి స్త్రీలతో పాటు మరియ కూడా పెంతుకొస్తు రోజున శ్రీసభలో నూతన జీవితంలోనికి ప్రవేశించారు. క్రీస్తు జీవితాన్ని స్పష్టంగా చూసిన మహిళలను రెండు వర్గాలుగా విభజించవచ్చు: 1. క్రీస్తు ప్రయాణంలోతోడ్పాటుగా ఉన్నవారు, 2. క్రీస్తు పునరుత్తానమును చూసినవారు.

## సువిశేష సందేశమునకు కాపల దారులు

నలుగురు సువార్తకారులు కూడా స్త్రీలకు గొప్ప గౌరవాన్ని ఇవ్వడం చూస్తాం, ముఖ్యంగా ఎవరైతే ప్రేమతో, వినమృతతో సమాధిలో ఉన్న క్రీస్తు దేహానికి తైలము పూయడానికి వెళ్ళారో వారికి సువిశేషంలో గొప్ప ఘనత లభించింది. (మత్తయి 28:5-8, మార్కు 16:5-8, లూకా 24:2-9, యోహను 20:1-2) ఈ సువార్త పఠనాలలో చూచినట్లయితే వారు చూచిన దానిని, వినిన దానిని గ్రహించి అశ్చర్యచకుతులైరి. పిదప వారు మరింత విశ్వాసంలో క్రీస్తు పునరుత్తాన్ని గూర్చి శిష్యులకు చెప్పి నిస్సందేహంగా, విశ్వాసాన్ని కాలానికి అతీతంగా గుర్తుండేలా స్థాపించారు. ఒకవిధంగా

స్త్రీల విశ్వాసంతో కూడిన సాక్ష్యంతో, సందేహంతో ఉన్న శిష్యులు పరిక్షిస్తే, ఈ స్త్రీలు నిత్యము విశ్వాసులకు ఒక సుమాతృకగా నిలుస్తారని నిర్ణయానికి రావొచ్చు. "క్రీస్తు పాపాల కొరకై మరణించారు, సమాధి చేయబడి మరల మనలను సజీవులుగా చేయుటకు మూడవ రొజున ఉత్థానులైయ్యారు" అని స్త్రీలు తమ ప్రయాణమందు ప్రకటించారు. కనుక క్రీస్తుకు సాక్షి నిలబడే భాద్యత, మరియు అవకాశము ప్రతియొక్క మనిషికి ప్రసాధించబడింది. లింగ వివక్షకు అతీతంగా ఆహ్వానం యేసు పలుకుతున్నారు.

## మూడవ అధ్యాయం : స్త్రీ దేవుని మాతృమూర్తి

దైవమాతృమూర్తి (తియోటకోస్) అన్న పదానికి భావం వాక్కు (యేసు) కు జన్మనివ్వడం. తండ్రీ దేవుడు మరియ తల్లిని మానవాళికి చేసిన ఒక మహత్తర కార్యంలో ఒక గొప్ప బాధ్యతను కల్పించారు. మరియతల్లి దైవానుగ్రహంతో నిండి తన జీవితాంతం వరకు పాపకళంకము లేకుండా జీవించింది. మరియతల్లిని ఒక పరిపూర్ణ నివాస స్థలముగా (తియాంత్రపొస్) "దైవము– మానవుడు". క్రీస్తు మనుష్యావతరమెత్తిన వాక్కు కావున మరియతల్లి నిజమైన దేవుని మాతృమూర్తి. ఇందువలన మరియతల్లి దేవుని ప్రతినిధిగా అతని దయను, అనుగ్రహములను ప్రజలకు అందించినందులకు మరియతల్లి దైవమాతృమూర్తి (తియోటకోస్).

దేవుని కరుణ ప్రవాహములలో మరియ పాత్ర అనంతమైనది మరియు మరియతల్లి దేవుని రక్షణ ప్రణాళిక పరమ రహస్యమును, మానవాళి పట్ల దయను తనలో పొందుపరచారు. మరియ పవిత్ర శరీరము ఆ శిశువు యొక్క భౌతిక దేహ అభివృద్ధికి అత్మ అవసరం. పవిత్రాత్మ వలన మరియ త్రితైక్య దేవులో రెండవ వ్యక్తి (పుత్ర దేవునికి) జన్మనొసగారు. దైవత్వముతో నిండిన ఆ శిశువునకు మానవ స్వభావము కల్పించారు. పునీత అలెగ్జాంద్రియ పురి సిరిల్ గారు (431) ఏఫెసిస్ సభలో తన ప్రసంగం ద్వారా మరియ తల్లిని స్తుతిస్తూ ఆమెను ఎన్నడు నాశనం కాలేని మందిరముతో పోల్చారు.

## దేవునితో ఐక్యత

క్రీస్తు ప్రభువు పరిచర్యను కొనసాగించడంలో మరియ శ్రీసభలో అపోస్తులను నడిపించే కర్తవ్యమును పరిపూర్ణంగా నిర్వర్తించి అమోఘమైన సహకారం అందించారు. దైవచిత్తం నెరవేర్చటంలో తన పూర్తి స్వేచ్ఛను, అభీష్టాన్ని క్రీస్తు మనుష్యావాతరానికి అంగీకరించినందువలన ఆమె సకల గౌరమునకు అర్హురాలు. మరియతల్లిపై దేవుని దీవెనలు మరియు క్రీస్తు (వాక్కు) మానవరూపం ధరించిన వాక్కుపై ఉన్న దీవెనలు సారుప్యతగా పొల్చవచ్చు. క్రీస్తులో ఇమిడి ఉన్నరెండు విభిన్న స్వభావాలు, దైవత్వము, మానవత్వము. కావున మరియ (తియోటకోస్), క్రీస్తు యొక్క ఒక సారంశం అని చెప్పటంలో అతిశయోక్తి లేదు.

వాస్తవముగా వివాహం మరియు కుటుంబం జీవితం క్రీస్తు బోదనలకు సాక్షులుగా నిలుస్తాయి. మరియతల్లి కన్యత్వం యొక్క ప్రతిజ్ఞ తనను తాను పూర్తిగా ఆత్మను శరీరంను, తండ్రి దేవునికి అంకితం చేశారు. అదేవిధంగా కడవరకు జీవించారు. మరియ తల్లి దేవుని దృష్టిలో ఉన్నందువలన అనుహ్యంగా దేవుని దివెనలు పొందారు. యెషయా ప్రవక్త మరియ తల్లిని గూర్చి ప్రవచించాడు: “ప్రభువే నాకు ఒక గుర్తును చూపించెను యువతి గర్భవతియై ఆమె కుమారుని కనెను. అతనిని ఇమ్మానువేలు అని పేరు పెట్టును (యెషయా 7:14). ఈ ప్రవచనం ఒక కన్య గర్భమును దాల్చి శిశువును కనును అను సంకేతమును తెలుపుతుంది. యెహెజ్కేలు ప్రవక్త కూడా “అతడు నన్ను పవిత్ర స్థలమునకు తూర్పున ఉన్న లోపలి ఆవరణపు వెలుపలి గుమ్మమునొద్దకు మరల కొనివచ్చెను. అది మూసివేయబడి యుండెను. ప్రభువు నాతో ‘ఈ ద్వారము మూసివేయబడి యుండునే గాని మరల తేరవబడదు. దీనిగుండ ఎవరును పోజాలరు. యిస్రాయేలు దేవుడను ప్రభుడనైన నేను దీని గుండా ప్రవేశించితిని గనుక ఇది ఇకమీదట సదా మూయబడియుండును’ అని పలికెను” (యెహెజ్కెలు 44:1-3).

## వ్యక్తిగత ఐక్యతతో బహుమతి

అతిదూతయైన గాబ్రియేలు వందనములు " అనుగ్రహ పరిపూర్ణురాలా, నీకు శుభము ప్రభు నీతో ఉన్నారు" (లూకా 1:28). అంతేకాక ధైర్యమును అనుగ్రహిస్తూ "మరియమ్మ భయపడకుము నీవు దేవుని అనుగ్రహము పొందియున్నావు" (లూకా 1:30) అని చెప్పెను. మరియ క్రీస్తుని పోలి తన జీవితము ఆరంభం నుంచి పాపరహితంగా జీవించారు. కావున మరియతల్లి అనుగ్రహ పరిపూర్ణాలుగా కొలువబడ్డారు (లూకా 1:28) ఈ ఏకైక లక్షణాలు ఉండడం వలన మరియ దైవమాతృమూర్తిగా నిలిచారు.

మరియ భౌతికంగా కూడా పాపరహితంగా నిలిచి నిష్కలంకమైన ఏ తప్పు లేకుండా మోక్షరోహణం చెందారు. మరియకు జన్మపాపం కూడా లేదు. పునీత ఆంబ్రోసు గారువిధంగా పలుకుతున్నారు:ఆదాము ఏవలు ఏదోను తోటలో ఉల్లంఘించిన నియమాలకు ఫలితంగా పాపానికి పురుడు పొసారు. కాని మరియ తండ్రి దేవునిచే పాప రహితంగా సృష్టించబడ్డారు. మరియ వినయ విధేయత వలన క్రీస్తు మనుష్యావతారానికి అంగీకారం తెలిపి తండ్రి దేవుని ప్రణాళికను నెరవేర్చారు. మరియ తల్లి ఈ లోకంలో ప్రవేశించినప్పటి నుండి ప్రభువు తనను ఎన్నుకొని పవిత్రతను ఒసగారు. మరియ కూడా ఏంతో సంతోషంతో "ఇదిగో నేను ప్రభువు దాసిరాలను నీ మాట చొప్పున నాకు జరుగునుగాక" (లూకా 1:38) అని అంగీకరించారు. ఈ భావ వ్యక్తీకరణ వలన మరియ తల్లి మానవాళికి పరిపూర్ణమైన ఆదర్శ ప్రతిరూపంగా నిలిచారు.పునీత ఆంబ్రోసు అంటారు: పవిత్ర మరియ క్రీస్తుని ప్రసాదించునందువలన ప్రవిత్రాత్మ ఆగనమనానికి ఒక ప్రవేశ ద్వారముగా నిలిచారు.

ఉదా: క్రీస్తు పూర్వం 395లో తియోడొసియస్ చక్రవర్తి అంత్యక్రియల ప్రసంగంలో పునీత ఆంబ్రోసు గారు, హెలీన రాణి కాన్స్టాటంటైన్తల్లి క్రైస్తవ మతానికి తగిన స్థలం కల్పించే విధంగా తన పాత్రను పోషించారు అని చెప్పారు. ఈకోణంలో చూచినట్లైతే హెలిన మరియు మరియ సారుప్యత కలిగిన మాతృమూర్తులుగా నిలుస్తున్నారు.

మరియ స్త్రీలందరిలో ధన్యరాలు. దైవచిత్తానికి విధేయించడంలో పరిపూర్ణ ఆదర్శవంతురాలు మరియను మాతృమూర్తిగా గుర్తించడం వలన ప్రభు అయిన దేవుని దివ్య శరీరంగా మార్చబడుతుంది.

## తియోటకొస్

మూడవ క్రైస్తవ సమావేశంలో 381లో ఎఫెసుస్ కూటములో పాల్గొనిన గురుపుంగవులు పవిత్ర గ్రంథ సహయం ద్వారా క్రీస్తు దైవ స్వభావాన్ని తిరస్కరించిన నెస్టోరియన్ దైవదూషనము ఎదురుకొన్నారు. నెస్టోరియన్ ప్రకారం మరియ క్రీస్తుకి జన్మనిచ్చింది. కావున ఆయనకు దైవ స్వభావం లేదు అని నెస్టొరియన్ వాదనను తిప్పికొట్టి మరియతల్లిని క్రిష్టోటోకోస్ అన్న వాదనను తీవ్రంగా ఖండించింది.

క్రైస్తవ ఆధ్యాత్మిక సమావేశంలో మరియతల్లి నిక్కముగా తియోటకోస్ అని తీర్మానించింది. అప్పటి నుంచి మరియతల్లి క్రీస్తు దైవ మానవాస్వభవానికి మాతృమూర్తి అయినందువలన మరియతల్లిని తియోటికోస్ అని అధికారంగా ప్రకటించారు. ఈ తియోటికోస్ అనే పదం గ్రీకు భాష నుండి వెలువడింది. సాహిత్య పరం ఆంగ్లంలో తర్జుమ చేసినట్లైతే 'దైవాన్ని మోసేవారు' మరియు దైవానికి జన్మనిచ్చినవారు అని అర్థం. రెండు గ్రీకు పదాలు మితర్ తోయ్ అనగా దేవుని తల్లి అని అర్థం.

అతిదూత గాబ్రియేలు మరియు ఎలిజబెత్తమ ఇరువురు కూడా మరియతల్లిని స్త్రీలందరిలో ధన్యురాలవు అని చెప్పారు మరియు ఏ స్త్రీ కూడా పవిత్ర గ్రంథంలో అట్టి ఘనతను నోచుకొనలేదు (లూకా 1: 26–28) ఒక స్పష్టమైన అవగహనను కల్పిస్తుంది.తరువాత ఎలిజబెత్తమ్మ పవిత్రత్మ ప్రేరణతో ఆ శుభవచనములు ఏలిజబెత్తమ్మ చేవిన బడగానే ఆమె గర్భంనందలి శిశువు గంతులు వేసేను. స్త్రీలందరిలో నీవు ఆశీర్వదింపబడినదానవు.(లూకా 1:48) తరతరములవారు నిన్ను ధన్యురాలని పిలిచెదరు దానికి ప్రధాన కారణం (మత్తయి 1:20) అతి దూత గాబ్రియేలు యోసేపుకు కలలో కనిపించి కలవరపడవలదు ఆమె పవిత్రాత్మచే గర్భం ధరించింది అని పలికారు.

కొర్నేలియస్ ఈ విధంగా చెప్పారు: క్రీస్తు మానుష్యావతారం అనేది కేవలంతండ్రీ పరిశుద్ధాత్మ శక్తియే కాక మరియతల్లి యొక్క విశ్వాసం మరియు అంగీకారం అని చెప్పవచ్చు. ఏలాగైతే క్రీస్తు ఇష్టపూర్వకంగా మనుష్యావతారం ఎత్తారో అలాగే మరియ తల్లి కూడా ఇష్ట పూర్వంగా దైవచిత్తానికి తలవంచారు. వేదాంత పండితులు గ్రెగొరి గారు ఈ విధంగా చెప్పారు: ఎవరైన పవిత్ర మరియను తియోటకోస్‌గా భావించక పోయినట్ట యితే అ వ్యక్తికి దేవుడు ఎవరో తెలియనట్టే.

## ముగింపు

మానవులందరు దేవుని పొలికలో సృష్టించబడ్డారు. దాని ఫలితంగా మహిళల గౌరవాన్ని సూచిస్తుంది (ఆది 1:27). జీవరాశులలో పురుషుడు, స్త్రీ దేవుని పోలికలో సృజింపబడటం వలన స్త్రీ, పురుషుల సమానత్వానికి ఒక ముఖ్య ఆధారాన్ని ఇస్తుంది. వారివురిని సరిసమానంగా ప్రేమించిన దేవుడు సరిసమానమైన వ్యక్తిత్వ వాగ్దానాన్ని ఏసు క్రీస్తు ద్వారా ప్రసాదించారు (గలతీ 3:8) కావున లింగ వివక్ష గాని, వర్గ బేధముగాని, సమాజ హెచ్చుతగ్గుల వల్లగాని ఎవరినైన అణచివేసినచో, బహిష్కరించిన అది మానవ గౌరవానికి ఉల్లంఘన.

స్త్రీ, పురుషులకు సరిసమానమైన గౌరవమును, ఒసగినట్లయితే ఒక న్యాయమైన, సాంఘీక మరియు రాజకీయ వ్యవస్థను నిర్మించిన వారు అవుతారు. ఈ సిద్ధాంతం తిరుసభ వ్యవస్థలో కూడా వర్తిస్తుంది. మనము కూడా మన క్రైస్తవ సంఘాలు స్త్రీలను గౌరవించటంలో స్వచ్ఛమైన సాక్షులుగా ఆదర్శవంతులుగా నిలవాలి.

చివరిగా, క్రీస్తుకు సాక్షులుగా నిలబడటానికి సత్యాన్ని గెలిపించటానికి కంకణము కట్టుకొని ఎన్ని అవరోధాలు వచ్చిన కూడ మహిళందరును మరియ తల్లిని ఆదర్శంగా తీసుకొని జీవించాలి.

# 5. మరియ: స్త్రీల పరిచర్యలకు ఒక చిహ్నం
## (Mulleries Dignitatem-1988)

– బ్రదర్ కచ్చ వెళంగణి రాజు

## పరిచయం



మానవత గౌరవం మరియు శక్తిసామర్థ్యాలలో స్త్రీఎప్పుడూ బలహీనంగా, ద్వితీయంగా మరియు వెనుకబడినవారిగా పరిగణించబడుతుంది. 20 వ శతాబ్దంలో మహిళా, స్వేచ్ఛ విముక్తి ఉద్యమాల రూపంలో, స్త్రీని ద్వితీయస్థానంగా, బలహీనమైన వారిగా పరిగణించే ఆలోచనతత్వానికి బలమైన వ్యతిరేకత వచ్చింది. రెండవ జాన్‌పాల్ పాపుగారు 1988లో "ములేరియుస్ దిగ్నితాతిం" – మహిళల గౌరవం, పరిచర్య – అను అపోస్తలిక లేఖను అందించారు. నిత్యకన్యక అయిన మరియ మరియు వారి స్త్రీతత్వం మహిళలకు ఒక సుమాతృక, ఒక చిహ్నం. స్త్రీ యొక్క మాతృ పిలుపును ఆధారం చేసుకొని, నిత్యకన్యక అయిన మరియను పవిత్రగ్రంథ ఆధారంగా, క్రీస్తుపరంగా, శ్రీసభ పరంగా మరియు స్త్రాల దృష్టిపరంగా, ఆమె రక్షణ ప్రణాళికలో సరైనస్థానాన్ని సంపాదించుకున్నట్లుగా ఉదహరించబడింది. సమాజంలో మహిళలు ఎక్కువగా బాధింపబడు తున్నారు, అణచివేతకు గురవుతున్నారు. వారి పోరాటంలో నిత్యకన్యక అయిన మరియ ఒక సుమాతృకగా మరియు ప్రేరణగా నిలుస్తుంది. బాధపడే మహిళలు, మరియను బాధలు, కష్టాలకు మాత్రమే, చిహ్నంగా కాకుండా వారి జీవితానికి ప్రవచనాత్మక సవాలుతో చురుకుగా ఎదుర్కోడానికి సుమాతృకగా తీసుకోవాలి.

## 1. ఒడంబడిక పూర్వకమైన మాతృత్వం

ఈ విభాగంలో, నూతన నిబంధన మరియు పాతనిబంధనల ప్రకారం మరియతల్లి మాతృత్వ ఒడంబడిక గూర్చి మరియు మహిళలకు మరియ యొక్క మాతృత్వ జీవితాన్ని అన్వయించడం జరుగుతుంది.

### మాతృత్వం యొక్క భావన

స్త్రీని తల్లిగా మరియు మానవునికి మొదటి గురువుగా భావిస్తారు. ఆమెకు పురుషుడిపై ఒక నిర్దిష్టప్రాధాన్యత ఉంది. మాతృత్వం, జీవ–భౌతిక కోణంలో, పురుషుడిపై ఆధారపడి ఉంటుంది, కాని ఒక క్రొత్తజీవితం ఏర్పడటం కలిగించడం అనేది స్త్రీ శరీరంలో మాత్రమే జరుగుతుంది. మాతృత్వం, దాని వ్యక్తిగత నైతిక కోణంలో, మరియొక జీవిని సృష్టించడములో పురుషుని ముఖ్యమైన సృజనాత్మకతను వ్యక్తపరుస్తుంది. కాని కొత్తమానవుని సృష్టి మాత్రం ప్రధానంగా స్త్రీపైనే ఆధారపడి ఉంటుంది. ఈ కోణంలో స్త్రీమాతృత్వం అందరికీ ప్రత్యేక పిలుపును మరియు ప్రత్యేక సవాలును అందిస్తుంది.

### కొత్త నిబంధన ప్రకారం మాతృత్వం

పునీత యోహాను గారు, కానాపల్లిలో యేసు మరియతల్లి ప్రస్తావనవలే సిలువ క్రింద తల్లి మరియు కుమారుడి సమావేశం గురించి ప్రస్తావించారు. యేసు తన తల్లిని, తాను ప్రేమించిన శిష్యుడు నిలబడి ఉండడాన్ని చూసినప్పుడు, యేసు తన తల్లితో, “స్త్రీ, ఇదిగో నీ కుమారుడు” అన్నాడు. ఆ తరువాత యేసు శిష్యునితో, “ఇదిగో నీతల్లి” అన్నారు. ఆ గంట నుండి, శిష్యుడు ఆమెను తన ఇంటికి తీసుకొని వెళ్లాడు (యోహాను 19.26). యేసు చెప్పిన ఈ మాటలు తన తల్లికోసం చేసిన భౌతిక సదుపాయాన్ని మాత్రమే సూచిస్తాయి. బ్రౌన్గాచెర్, క్రీస్తు శిలువనుండి వచ్చిన మాటలన్నింటికీ లోతైన అర్ధంవుంది అని, అది క్రీస్తు రక్షణ అంశం గూర్చి అని మరియు అతని తల్లికి చెప్పిన మాటలు మినహాయింపుకాదు అని తెలియజేస్తున్నారు. అంతేకాక, అతను ఈ చివరి విధిని చివరి క్షణం వరకు ఎందుకు

విడిచిపెట్టాడు? మరియు అతను తన కుటుంబానికి కాకుండా తన శిష్యుడికి ఎందుకు అప్పగించాడు అని అడగవచ్చు. అతను మరియకు సదుపాయం చేయాలనుకుంటే, యోహానును మాత్రమే సంబోధించడం సరిపోతుంది. బదులుగా, అతను ఆమెను మొదట, 'స్త్రీ' అనే అధికారిక పదంతో సంబోధిస్తాడు, అంటే యోహానుపట్ల తల్లిగా వ్యవహరించమని ఆమెను కోరడం ద్వారా, ఆమెను ఓదార్చడంకంటే, ఆమెపై యేసువిధిని పెడుతున్నాననిగా చూచిస్తున్నారు. ఈ విధంగా, ప్రభువు ఒక సంబంధాన్ని బహిర్గతం చేసాడు అని, అది ఆమెలో ప్రారంభస్థానం కలిగివుండడం మరియు ఆమెకు ప్రధాన బాధ్యత ఉంది అని తెలియజేస్తున్నారు. యోహానుపట్ల మాత్రమేకాదు, విశ్వాసులందరి పైనా సంబంధ పూర్వకమైన భాద్యత వుంది. ఇంకా చెప్పాలంటే యేసు తన సిలువబలి అర్పించే సందర్భంలో, మరియతల్లి మాతృత్వం ఒక కొత్తకోణాన్ని పొందింది. ఖచ్చితంగా ఆమెను "స్త్రీ" అని పిలవడం ద్వారా, యేసు ఆమె శారీరక మాతృత్వాన్ని అనుచరులు అందరకు విస్తరించమని కోరాడు.

రెండవదిగా లూకా సువార్త 11: 27-28లో ఒక స్త్రీ మరియమ్మగారి గూర్చి పొగుడుతూ "నీకు పాలిచ్చిన స్థనములు ధన్యమైనవి" అని గుంపులో స్వరమును వినిపిస్తుంది. ఇది మరియ మాతృత్వంకోసం ఒక రుజువు. యేసు తిరిగి ఇచ్చిన సమాధానం: "దేవుని మాటను ఆలకించి పాటించువారు మరింత ధన్యులు" అనగా వినడాన్ని పాటించడాన్ని ఇక్కడ యేసు శరీర-ఆత్మల మాతృత్వంను సూచిస్తుంది. ఇది దేవుడైన ఆత్మతో చేసుకున్న ఒడంబడిక చిహ్నము. (యోహాను 4:20). అదేవిధంగా, మాతృత్వం అనేది శరీర సంబంధాల భావనలో మాత్రమేకాదు, దేవుని వాక్యాన్ని ఆలకించి పాటించు భావనలో కూడా అర్థం చేసుకోవచ్చు.

## పాతనిబంధన ప్రకారం మాతృత్వం

ప్రభువు పలికిన పదాలకు లోతైన అర్థం కనిపిస్తుంది. శిలువనుండి వచ్చిన పదాలు పాతనిబంధన యొక్క ఒడంబడికను, భవిష్య ద్వాక్యాల

నెరవేర్పును చూచిస్తున్నాయి. యేసునుకు అప్పగించిన కార్యమును సాధించడం కొరకు మరియు భవిష్యత్వాక్యాలు ప్రవచనాలు నెరవేర్పును సాధించిన తదుపరి, “నేను దాహంగా ఉన్నాను” అని చెప్పారు. మరి అంతటి మహాకార్యాన్ని కొనసాగించడానికి మరియను ఎన్నుకొని ఆమె మాతృత్వం ద్వారా సాధించడానికి పూనుకున్నారు. ఆలా క్రీస్తుమాటల ద్వారా నెరవేరిన ప్రవచనము ఆదికాండము 3:15 వచనంలో కనుగొనవచ్చు. “నీకును స్త్రీకిని తీరని వైరము కలదు. నీ సంతతికిని, స్త్రీ సంతటికిని వైరము కలదు” అంటున్నారు. అనగా వారి పాపము కారణంగా, వారు దేవునితో చేసుకున్న ఒడంబడికను కోల్పోయారు. అందువల్ల దేవుడు ఈ ఒడంబడికను మరియొక స్త్రీద్వారా నెరవేర్చాలని కోరుకుంటున్నారు. దేవుడు కోరుకుంటున్న ఆ స్త్రీ మరియతల్లి. కాబట్టి కన్య మరియ రెండవ అవ్వ చిహ్నంగా భావించ బడుతుంది. ఎ.కర్రిగన్, మరోవైపు, ఆదికాండం 3.15 వచనలతో కాకుండా యెషయా యొక్క వచనాలతో (యెషయ 49:14-26; యెషయ 52:1-2, 62.1) పోలుస్తూ, మరియతల్లిని అనేక మందికి తల్లిగా వర్ణించారు. కెర్గాగన్ అవిధంగా ప్రవచనలను లేఖలను నెరవేర్చడానికి యోహానును మరియకు కుమారునిగా, మరియను యోహానుకు తల్లిగా భావిస్తున్నారు. యెషయ 54-13: నీ ప్రజలందరికీ ప్రభువు ఉపదేశము చేయనువారు మీకు అభివృద్ధిచెందుతారు.

## అన్వయం: మరియ మహిళలకు ఆదర్శము, ఒక చిహ్నం

మరియ అనేక కష్టాలు పొందిన తల్లి. ఆమె తొమ్మిది నెలల గర్భంతో వుంటూ కూడా, ఆమెను స్వాగతించని ప్రదేశంకు శ్రమతో ప్రయాణాన్ని సాగించింది. కాని ఒక పరాయిస్త్రీలలా ఆమెపై కరుణలేకుండా బెత్లెహేము సమాజం తిరస్కరించింది. ఆమె అసౌకర్యాలు, కష్టాలు, తిరస్కరణ అనుభవించింది. ఆమె తలదాచుకోవడానికి స్థలంలేదు. జన్మనివ్వడానికి స్థలములేదు. అతిధ్యం ఇవ్వడానికి ఎవరూలేరు. ఎవరు సహాయంలేదు, ఎవరి వైద్య సంరక్షణలేదు. ఇవి అన్ని ఎదురుకుంటూ పశువులశాలలో తలదాచుకున్నారు. ఎవరు తోడులేకుండా ఆమె ఒంటరిగా మిగిలిపోయింది.

కానీ ఆమె నిరుత్సాహబడలేదు. ప్రపంచాన్ని కలిగించిన దేవుడు, ప్రపంచం మొత్తం అయన అధీనంలో ఉన్నప్పటికీ, పశువులశాలలో జన్మనిచ్చింది. ఆ సమయములో మరియ భావోద్వేగాలు, భావాలు మరియు మానసిక పరిస్థితి ఊహించుకుంటే తల్లిప్రేమ ఎంత అమోఘమో తెలుస్తుంది. ఆ విధముగా కుమారుడైన ఏసుకుతల్లి ప్రేమను ఇవ్వడానికి ఆమెఎంతగానో కృషిచేసింది. ఈ సమకాలీన ప్రపంచంలో స్త్రీని స్త్రీగా గుర్తించడంలేదు మరియు పట్టించుకోనివారిగా భావిస్తున్నారు. అటువంటివారికి మరియ ఒక ఆదర్శం. మరిఅటువంటి వారికి మరియ ప్రస్తుత స్త్రీలకు ఒక చిహ్నం. శ్రమలను ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో గౌరవంతో ముందుకు సాగడానికి, దేవుడు ఉద్దేశించిన నిర్దేశించిన మార్గాలలో నడవడానికి ఆమె ఒక సుమాతృక.

## 2. దేవుని రాజ్యముకొరకు నిత్యకన్యక

ఈ విభాగములో పాతనిబంధన మరియు క్రొత్తనిబంధన ప్రకారం మరియకన్యక అని మరియు ఆమె దేవుని రాజ్యముకొరకు అయన రక్షణ ప్రణాళిక కొరకు కన్యగా మారుతుందని తెలుసుకుంటాం.

## కన్యత్వం యొక్క అర్థం

కన్యత్వం, శారీరక సమగ్రతకు గౌరవాన్నిసూచిస్తుంది. ఇది మహిళల్లో మాత్రమే కనిపిస్తుంది. దేవుడు ఈ శారీరక సమగ్రతను అద్భుతంగా సంరక్షించి మరియతల్లిలో పొందుపరిచారని కతోలిక శ్రీసభ విశ్వాసాన్ని మనకు బోధిస్తుంది.

## పాతనిబంధన ప్రకారం కన్యత్వం

కతోలిక గ్రంథపండితుడు రేమండ్ బ్రౌన్, యెషయా 7:14 వచనాలను ఉటంకిస్తూ కన్యకయైన మరియు గర్భము ధరిస్తుందనే భావనను తెలియజేస్తుందని మరియు చివరికి సహజమైన రీతిలో గర్భం ధరిస్తుందని తెలియజేస్తూ ఉన్నాడు. యెషయా 7:14 అనేది ఏడవ అధ్యాయంలోని ఒకభాగము. దీనిలో యెషయ ప్రవక్త, ఆహాజురాజుతో దేవుడు తన

శత్రువులను నాశనముచేసే రాజును వాగ్దానము చేస్తాడు. ఇది ఆయన ప్రవచించిన ఈ వాగ్దానానికి నిజమైన సంకేతం. ఎందుకనగా, అల్మా (alma) అనగా యువతి గర్భం దాలుస్తుంది అని, ఆయనను ఇమ్మానుయేలుగా పిలువబడతాడు అని అనగా 'దేవుడు మనతో ఉంటాడు' అని అర్థము. ఈ బాలుడు పుట్టుకమునుపు శత్రురాజులనుండి వచ్చే ముప్పు అంతమవుతుందని యెషయా ప్రవక్త తెలియజేస్తూ ఉన్నారు. సువార్త రచయితలు కూడా యేసు, ఒక కన్యకు జన్మిస్తాడని సూచించడానికి దీనిని ఉపయోగిస్తున్నారు. రెండవ అధ్యాయం అంతయు కూడా దీనిని గూర్చి తెలియజేస్తూ ఉంది. ఆ విధముగా బ్రౌనుగారు 7:14 వచనాన్ని మత్తయి సువార్తయొక్క మూలం అని అన్నారు. ఇప్పటికే ఉన్న సంప్రదాయాల నెరవేర్పు సూత్రలేఖనాలను జోడించడం మత్తయిగారి ఆచారం.

## కొత్తనిబంధన ప్రకారం కన్యత్వం

మత్తయి 1:18-25: మత్తయి సువార్తకారుడు యెషయా ప్రవక్త ప్రవచనాన్ని ప్రస్తావించడం ద్వారా మరియకన్యత్వం మనకు కనిపిస్తూ ఉంది. మత్తయి కథనం ప్రకారం, మరియజోజప్పల మధ్యలో ఎటువంటి లైంగిక సంబంధాలు లేవని తెలియజేస్తూ ఉంది అనగా మరియ ఒక కన్యక. పాతనిబంధన: దేవుని ప్రజలను అనగా ఇశ్రాయేలీయులను కన్యక అని పిలుస్తారు (యిర్మీయ 31:21). మరికొత్త నిబంధన విషయానికి వస్తే ఈ కన్యత్వం అనేది ఆధ్యాత్మిక ఉపయోగము కొరకు మాత్రమే. మత్తయి 19:10 లో వివాహముగూర్చి యేసు చేసిన ప్రకటనను మనం చూస్తాం. పరిసయ్యులు, వారి శిష్యులు వివాహం గురించి అడిగినప్పుడు వారు వివాహం చేసుకోనకుండా వుండడం మంచిదికాదని ధృవీకరించారు. కానీ బ్రహ్మచర్యం గురించి బోధించడానికి ఇది ఒక సందర్భం అయింది. దేవుని కొరకు తమను తాము నపుంసకులుగా ఉన్నారని చెప్పారు. నాటియుగం యొక్క మధ్య- ప్లేటోనిక్తాత్విక ఉపన్యాస ప్రపంచంలో, జీవితంలోని ఆధ్యాత్మిక మూలకం ఉన్నతమైనదిగా భావించారు. శరీరం యొక్కభౌతిక

మూలకం ముఖ్యముగా శృంగారం తక్కువ స్థాయిగా పరిగణింపబడింది. అందువలన, యేసు లైంగిక సంపర్కం ద్వారా జన్మించడం అనేది యేసుకు సంక్రమించే అవకాశంలేదు. మరియ శాశ్వతకన్య అని పితరులు ఆది వేదాంతవేత్తలు చాలామంది భావించారు. జస్టిన్, మరియ కన్యత్వం గూర్చి తన బోధనలను యొషయ 7:14 పై ఆధారం చేసుకుని గ్రీకు అనువాదం అయిన హీబ్రూ గ్రంథం ప్రకారం, హీబ్రూపదం అల్మాను alma (ఒక కన్య లేదా ఒక యువతి)ను గ్రీకు పదమైన పార్థినోస్ (వర్జిన్)లోనికి అనువదించిన సెప్టుగింట్ (septuagint LXX)ను ఉపయోగించి కన్యత్వాన్ని సమర్థిస్తారు. అదేవిధముగా ఈరోజు కతోలికలు ఉపయోగించిన నూతన అమెరికన్బైబిల్ ఆ వచనాన్ని: "అందువలన ప్రభువు స్వయంగా ఈ సంకేతాన్ని మీకు ఇస్తాడు. కన్యక గర్భము ధరించి ఒక కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు అని" అనువదిస్తుంది.

## అన్వయము మరియ స్త్రీకి ఒకచిహ్నం

కన్య మరియకు తన కన్యమాతృత్వాన్ని ప్రకటించినప్పుడు కలవరపడింది. అయినప్పటికీ ఆమె నిర్ణయం తీసుకోవడంలో అనూహ్యమైన ధైర్యము మరియు దృఢనిశ్చయం ప్రదర్శించింది. ధైర్యవంతురాలుగా మరియు దేవుని ప్రయోజనం కోసం, మానవాళిరక్షణ కోసం ధైర్యంగా నిర్ణయం తీసుకోవడానికి సిద్ధమైంది. విశ్వాసముతో దేవుని ప్రణాళికను ఆమె అంగీకరించింది. ఫలితంగా ఆమె అవమానాలు, నిందలు మరియు తన కుమారుని మరణాన్ని కూడా ఎదుర్కొనవలసి వచ్చింది. అందుకే ఆమె గర్భవతి అన్న విషయం జోజప్పగారికి వెల్లడించలేదు. "దేవుని చిత్తము చొప్పున నాకు జరుగునుగాక" అనే అంగీకరించింది. దైవ సంకల్పముతో ఆమె చురుకుగా సహకరించింది. తరువాత ఆమె ఎలిజబెత్తమ్మను సందర్శించడానికి, దేవుని ప్రణాళికను ధృవీకరించడానికి మరియు మానవాళిరక్షణ కోసం ప్రయాణాన్ని సాగించింది. ఆమె నిస్సందేహముగా స్త్రీకి ఒకచిహ్నముగా ఒకశక్తిగా నిలుస్తుంది. మరియ యొక్క కన్యత్వం నిర్ణయాత్మకంగా ఆమె మాతృత్వముతో ముడిపడిఉంది. రాహ్నర్ ఇలా

వ్యాఖ్యానించాడు: దేవుని శాశ్వతమైన దయను ఈ ప్రపంచానికి తెలియ జేయడానికి దేవుడు మాతృత్వాన్ని ఎన్నుకున్నాడు. దానికి మరియతల్లి ఉచిత సమ్మతిని తెలియజేసింది. కాబట్టి ఒక దైవీక మాతృత్వం అనేది దేవుని దయ మరియు ఆమె సొంత చర్యగా మాత్రమే పరిగణించబడుతుంది. ఇది కేవలం భౌతిక మాతృత్వం మాత్రమేకాదు ఇది ఆమె దయ మరియు ఆమె చేసిన పని. ఆమె ఆత్మ శరీరమును దేవుని సేవలో అర్పించడం మరియు మానవాళికి ప్రభు విమోచన తీసుకు రావడానికి ఆమె అంగీకరించింది. మరియ కన్యత్వం మరియు మాతృత్వం అనేవి రక్షణ పరమ రహస్యంతో ముడిపడి ఉన్నది. మరియ పాత్ర ఏసుక్రీస్తు మనుష్య అవతార పరమరహస్యాలలో మరియు అందరికీ రక్షణ ప్రకటించడం అనే కేంద్రరహస్యాలలో మాత్రమే ఒక తల్లిగా మరియు కన్యకగా విలువను మరియు అర్థాన్నిపొంది ఉన్నది. కాబట్టి మరియ యొక్క కన్యత్వం అనేది యేసుక్రీస్తుపై కేంద్రీకృతమై విస్తృత పరిచర్యపై ఆధారపడాలి.

పరిశుద్ధగ్రంథం ప్రకారం కన్యత్వం అనేది పూర్తిగా దేవుని వాక్యంపై ఆధారపడటం మరియు నమ్మకంగా కట్టుబడి ఉండటం. జీవితాంతం ప్రతిదశలలో దేవునితో ఐక్యతను, సంబంధాన్ని కలిగిఉండటం. కాన్స్టాంటినోపుల్యొక్క రెండవ మండలిలో మరియను 'నిత్యకన్యక' అని పిలుస్తున్నారు. మరియతల్లి తన గర్భములో ప్రభువు ఇచ్చిన వరమును అనగా మనుష్యవతారము అయిన ప్రభువును అందుకున్నది. నూతన ఇస్రాయేలు అయిన ప్రభువు, మరియ గర్భమునుండి వచ్చారు. ఇది ఆత్మద్వారా ఏర్పడిన కొత్తప్రజల విత్తనము. కాబట్టి మరియమ్మ నూతన ప్రజలందరికీ ఒకచిహ్నం ఒక సుమాతృక. మరియ శాశ్వత కన్యత్వాన్ని చరిత్ర ద్వారా తెలియజేస్తుంది. మరియ కన్యత్వం ప్రతి మానవుడి నివాస స్థలముగా ఉంటుంది. మరియ కన్యత్వం అనేది సంపూర్ణజీవితాన్ని ప్రభువుకు సమర్పించడం అనే దానికి సంకేతము. ఇది మానవస్వేచ్ఛ సంకేతం మరియు మనుషులను సృష్టించిన దేవునికి స్వరూపమును, పోలికను అర్థము చేసుకోవడానికి అవసరమైన స్వేచ్ఛగా మారడం. యేసు మార్గంలో నడవాలని

కోరుకునే స్త్రీపురుషులు అందరికీ ఇది ఒక సంకేతం. మరియ యొక్క కన్యత్వం పేదలలో దేవుని యొక్క సర్వశక్తిని కీర్తిని చూపిస్తుంది. హీనులుగా మరియు ప్రపంచదృష్టిలో తృణికరింపబడినవి దేవుని దృష్టిలో ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. కన్యక గర్భములో కుమారుడు మనిషి అవతారం ఎత్తినప్పుడు, తనతల్లి మాతృత్వంవలె, పేదవాళ్లకు తృణికరింపబడిన వారికి దేవుని ప్రేమ స్పష్టమవుతుంది. కనుక మరియు తల్లికన్యత్వం అనేది దేవునికి సంబంధించి నటువంటి పేదవాళ్లకు సంపూర్ణముగా సేవచేయడమే. ఆమె కన్యత్వము అనేది సేవకు చిహ్నం. దీనినే ప్రభువు మానవాళినుండి కోరుకొనేది, ఆశించేది.

## 3. ఆత్మ అనుగుణంగా మాతృత్వం

ఈ విభాగంలో, మరియతల్లి యొక్కమాతృత్వం గురించి, ఆత్మ సహకారంతో శ్రీసభపట్ల ఆమెపాత్ర గూర్చియు మరియు రెండు రకాల మాతృత్వల గూర్చియు తెలుసుకుంటాం.

### ఆత్మపూరితమైన మాతృత్వభావాలు

సువార్త ప్రకారం కన్యత్మం అనగా వివాహాన్ని త్యజించడం, అంటే మాతృత్వాన్ని త్యజించడం. ఈ రకమైన మాతృత్వాన్ని త్యజించడం స్త్రీకి గొప్పత్యాగం. ఈ త్యాగ పూరితమైనటువంటి మాతృత్వాన్ని ఆత్మపూరితమైన మాతృత్వంగా భావిస్తారు (రోమీ 8:4).

### మాతృత్వం మరియు ఆత్మ

మాతృత్వం కల్వరిలో జరుగుతుంది. మరియతల్లి మరియు ఆమె మాతృత్వం అనేది ఒక నిర్ణయాత్మకమైన విషయం. ఆమె బిడ్డలుగా మానవాళిని అంగీకరించడం, శ్రీసభప్రారంభానికి ఆమె వేసినపునాది, ఆమె సంబంధం అనేవి గొప్ప విషయములు. పర్యవసానంగా, మహిమపరచబడిన క్రీస్తును మరియతల్లి చాలాసార్లు చూసి ఉండవచ్చు. యేసు మరియతల్లి ఎక్కడ ఉన్నా కూడా అక్కడ ప్రభువు దర్శనం ఇచ్చేవారు, చివరకు ప్రభు

అర్పించే పాపపరిహారార్థబలి వద్ద కూడా మరియుతల్లి కనిపించడం గమనార్హం. మరియతల్లికి శ్రీసభకు ఎంతో అవినాభావ సంబంధం ఉంది అని దీని అర్థం. ఈ విధంగా ఇది మరియతల్లి యొక్క పాత్రను శ్రీసభతో వున్న సంబంధరూపంలో మాత్రమే అర్థంచేసుకోవచ్చు. మరియ భూలోక సంబంధమైన మరియు కంటికి కనిపించే ఒక హృదయంలా కనిపిస్తుంది. అపొస్తలుల చర్యలలో ఆయన పునరుత్థానము అయిన తరువాత, ఆత్మ భూలోకానికి దిగివచ్చి మరియతల్లిపై మరియు శిష్యులపై దిగి వచ్చింది. ఇక్కడ మరియ తల్లియొక్క పాత్ర గమనిద్దాం (అపో1:14). ఆమె అందరికి అభయంగా కనిపిస్తుంది. క్రీస్తు స్వర్గపు పనిని ప్రారంభమయ్యేటప్పుడు, ఆత్మవారిపై దిగివచ్చి వారిని బలపరచింది. మరియతల్లి, యేసు జీవితములో ఏమిచేశారో అదే పనిదృష్టిలో పెట్టుకొని ఎప్పుడూ శ్రీసభ చేస్తూఉంది. మరియతల్లి మరియు శిష్యుల అపోస్తుల మధ్యన ఉండటం ద్వార మరియతల్లి ఆత్మను ప్రసరించే కేంద్రబిందువుగా మారింది. అందువలన అధికారంగా శ్రీసభ ప్రారంభం అనేది దాని పరిచర్య ప్రారంభంతోనే మొదలయింది (అపోస్త 2). ఇది శిష్యుల బృందాన్ని, ఇతర స్త్రీలు మరియు క్రీస్తుకు దగ్గరగా ఉన్నవారి అందరు కూడా ప్రార్థనలో మునిగియున్నారని వివరిస్తోంది. అలా చేయడంలో, పేతురు మరియు ఇతర అపొస్తలుల పాత్రతో పాటు శ్రీసభలో ప్రేమపూరితరాలైన మరియతల్లి పాత్ర గమనార్థం. ఇది మరియతల్లి యొక్క ప్రత్యేకమైన పాత్ర మరియు ఆమెతో పాటు ఇతర విశ్వాసలు మరియు వినయంకల ఆత్మలు చాలా మంది వున్నారు.

ఈ విధముగా ప్రపంచానికి మరియు శ్రీసభకి జీవనాన్ని ప్రసాదించడం కొరకు మరియతల్లి ఆత్మతో మమేకం అవుతుంది. దేవదూత పలికినటువంటి మాటలను మరొక సారి గమనించుదాం. “పవిత్రాత్మ నీపై వేంచేయను సర్వోన్నతుని శక్తి నిన్ను ఆవరిచెను. అందుచేత ఆ పవిత్రశిశువు దేవుని కుమారుడు అని పిలువబడును” (లూకా 1:35). ఈ విధముగా పవిత్రాత్మ మరియతల్లిపై దిగిరావడం మనము చూస్తూ ఉన్నాం. మొదటిగా పవిత్రాత్మ మరియతల్లిపై దిగి వచ్చారు. దీని ఫలితం: మనలను ఆమెకు బిడ్డలుగా

మారతాము. మనము కుమారుడైన యేసుక్రీస్తుద్వారా దేవునికి బిడ్డలము అవుతాం. ఈ విధముగా పవిత్రాత్మకు దైవిక సంబంధం ఉన్నదని, ఆ సంబంధము మాతృత్వం మరియు దయతో కూడినదని మనకు సుస్పష్టం అవుతున్నది. మరొకమాటలో చెప్పాలంటే మరియ మాతృత్వం శ్రీసభను జాగ్రత్తగా చూసుకోవడానికి మరియు నడిపించడానికి ఒక బాధ్యతను ప్రభు అందిస్తున్నారని అది పవిత్రాత్మకు దైవిక ప్రణాళికల అనుగుణముగా మరియుతల్లి యొక్క పాత్రను నెరవేర్చడానికి ప్రభువు మరియతల్లి యొక్క మాతృత్వాన్ని ఎన్నుకున్నారు.

## వివిధ మహిళల పరిచర్యలు

కన్యల యొక్క ఆధ్యాత్మిక మాతృత్వం (వివాహం కాని మహిళయొక్క కన్యత్వం), వివాహితులు మహిళల పరిచర్యలు (వివాహం చేసుకున్న మహిళయొక్క మాతృత్వం), అనే మహిళల మాతృత్వాలు వున్నాయి.

**కన్యత్వం యొక్క ఆధ్యాత్మిక మాతృత్వం:** ఇది దేవునిరాజ్యం కొరకు అవివాహితులైన స్త్రీయొక్క జీవితవిధానం. ఉదాహరణకు, పవిత్రమైన వ్యక్తుల సంఘాలు. వారు తిరుసభ నియమాల ప్రకారం నివసిస్తారు. వారు ప్రజల కొరకు, ప్రత్యేకంగా అత్యంత అవసరలలో ఉంటున్నవారి కొరకు అనగా జబ్బుపడినవారి కొరకు, వికలాంగులు కొరకు, అనాధలు, వృద్ధులు కొరకు, మరియు యువకులు, పిల్లలు, వృద్ధులు కొరకు, ఖైదీలుగా చేయబడినవారి కొరకు ముఖ్యముగా సమాజపు అట్టడుగువర్గాలవారి కొరకు జీవిస్తూ ఉంటారు. ఈ విధంగా ఒకపవిత్రమైన స్త్రీ తన భాగస్వామిని ప్రతివ్యక్తిలో చూసుకుంటారు. యేసు మాటలు ప్రకారం: "ఈ నా సోదరులులో అత్యల్పుడైన ఏ ఒక్కనికి ఇవి మీరు చేసినను అవి నాకు చేసినట్లే". (మత్తయి 25:40). వారి కన్యత్వం, సంసిద్ధత అనేది క్రీస్తుప్రేమను స్వీకరించిన అందరి ప్రజలకు తెరవబడివుంది. వారు ఇతరులకోసం ఇతరులకు సేవచేయడం కోసం ప్రభుతో ఐక్యం అవుతూ, ఒక కన్యకవలె, వధువువలె వారి శక్తులను వారి హృదయాలలో, గుండెలలో దాచుకుంటూ వారి యొక్క ప్రేమను

పరులకై చూపిస్తారు. క్లుప్తంగా చెప్పాలంటే, ఒక మహిళయొక్క కన్యత్వం ఎల్లప్పుడూ ఒకవ్యక్తి యొక్క వృత్తి – ఇది ఒక ప్రత్యేక, వ్యక్తిగతమైన పిలుపు. అందువలన పిలుపును ఆధ్యాత్మిక మాతృత్వంగా భావించాలి.

**వివాహం చేసుకున్న స్త్రీల పిలుపు:** వివాహం కాని మహిళకన్యత్వం నుండి పెండ్లివైపు అడుగులు వేస్తుంది. ఇది స్త్రీ ఉత్పత్తికి ఒకరూపం. ఈ వివాహములో స్త్రీలు పిల్లలకు జన్మని ఇవ్వడము ద్వారా తల్లిగా గుర్తింపబడతారు. ఇది ఒకరకమైన పిలుపు. దీనికి ప్రారంభస్థానం వివాహం. ఒక మహిళ దివ్యసంస్కారం ద్వారా క్రీస్తుకు వివాహం చేయబడుతుంది. అనగా వివాహము అనేది ఒక వ్యక్తియొక్క హృదయ పూర్వకమైన బహుమానాన్ని చూపిస్తుంది. ఈ విధముగా వివాహము ఆధ్యాత్మికముగా కన్యత్వము మీద ఆధారపడి వుంది అని చెప్పవచ్చు.

## అన్వయం: మరియ స్త్రీజాతికి ఒకచిహ్నం

కన్యక అనేటువంటిది కన్యత్వానికి మరియు మాతృత్వనికి ఒక ప్రముఖమైన ఉదాహరణ. తాను ఎన్నుకున్న వారు తన కుమారుని సారూప్యము కలిగియుండునల్లు దేవుడు ఏర్పరచెను. అనగా ఆమె తీసుకు వచ్చిన దైవకుమారుడు, మొదటిగా జన్మించినవాడు (రోమీ 8:29), అనగా విశ్వాసులలో మొదటిగా జన్మించినవాడు. వారి పుట్టికలోనూ మరియు అభివృద్ధిలోను, ఆమె ప్రేమతో సహకరించుతల్లి. అందుకే మనం మరియతల్లి పవిత్రతను, ఆమె స్వచ్ఛందతను, మరియు తండ్రి చిత్తాన్ని నమ్మకముగా నెరవేర్చుటను అనుకరిస్తాము. దేవుని వాక్యాన్ని అంగీకరించడంద్వారా శ్రీసభ స్వయంగా తల్లి అవుతుంది మరియు జ్ఞానస్నానం ద్వారా మరియు పవిత్రాత్మ ద్వారా మరియు దేవుని ద్వారా పుట్టినటువంటి పిల్లలకు ఆమెకొత్తజీవితాన్ని మరియు నూతన జీవాన్ని తెస్తుంది. ఇది మానవ జాతి కుమారులు మరియు కుమార్తెలు సంబంధించిన ఆత్మసంబంధమైన మాతృత్వం. ఈ మాతృత్వం కన్యత్వంలో కూడా మహిళ యొక్క “పాత్ర” అవుతుంది. శ్రీసభ స్వయంగా ఒక కన్య. ఆమె విశ్వాసాన్ని పూర్తిగా మరియు స్వచ్ఛందంగా ఉంచుతుంది.

ఆమె తన జీవిత భాగస్వామికి ప్రతిజ్ఞచేస్తుంది. అందువల్లనే ఇది మరియతల్లిలో ఖచ్చితముగా నెరవేరింది. కాబట్టి శ్రీసభ పవిత్రాత్మ సహకారముతో ప్రభుతల్లిని అనుసరించడం ద్వారా స్వచ్ఛమైన కన్యత్వాన్ని, సమగ్రవిశ్వాసాన్ని, ఒకరకమైన ఆశను, హృదయ పూర్వకమైన త్యాగాన్ని బయలుపరుస్తుంది.

## 4. మరియ శ్రీసభ యొక్క చిహ్నము

ఈ విభాగంలో మరియతల్లిని శ్రీసభతో పోలుస్తూ, శ్రీసభ ఒక తల్లిగా, ఒక కన్యకగా, భార్యగా మరియు శ్రీసభ యొక్క నూతన అవ్వగా మరియు స్త్రీలకు సుమాతృకగా చూస్తాము.

## మరియ తల్లి మరియు శ్రీసభయొక్క భావన

మరియతల్లి మరియు శ్రీసభ మానవాళికి తల్లిలాంటివారు. వారు ఐక్యబద్ధంగా ఉండాలి. మరియతల్లి మరియు శ్రీసభమధ్య సంబంధాలు రెండువిధాలుగా అర్థంచేసుకోవచ్చు: మొదటిగా, శ్రీసభ అనేది క్రీస్తు, శ్రీసభకు అధిపతి. సభ్యులందరూ కూడా ఆయనతో మమేకమవుతారు. రెండవదిగా రక్షకుడైన దేవునకు మరియు అతని ద్వారా రక్షింపబడిన వ్యక్తుల మధ్య సంబంధము. వారు అతని ప్రేమకు ప్రతిస్పందిస్తారు. కాబట్టి మరియతల్లిని శ్రీసభతో పోల్చడం అనునది రెండవకోణములో అర్థం చేసుకోవచ్చు. పవిత్రగ్రంధము ప్రకారం శ్రీసభ మరియు క్రీస్తు విభిన్నంగా వివిధ రూపాలలో అందిస్తూఉంది. పునీత పేతురు శ్రీసభను ఏకైకదేశం అని పిలుస్తారు. ఇది దేవుని ప్రజలకోసం కొనుగోలు చేయబడినది. అందువలన దేవుని కొత్తప్రజలుగా, కొత్త ఇశ్రాయేలీయులుగా కొనసాగుతుంది. దేవుని సంబంధమైన ఈ కొత్త వ్యక్తి ఆత్మ ప్రకారము అబ్రహాముయొక్క వంశజుడు కాని శరీర రక్తముల ప్రకారముకాదు. విశ్వాసులు తండ్రియొక్క నిజమైన సంతతికి, క్రీస్తుకు అనుచరులు. ఆయన అబ్రహాము సంతానము మరియు దేవుని కొత్తవ్యక్తులు. మరియ ఆదర్శవంతమైన వ్యక్తిత్వము కలిగినది. తన కుమారుడు దేవుడు ద్వారా

ఏమి సాధించాలి అనుకున్నాడో దానికి పరిపూర్ణమైన సంకేతం. (గలతీ 3:16, 29). క్రైస్తవ సమాజం శిరస్సు అయిన కుమారునితో అంటిపెట్టబడుతుంది. కారణం వారి జీవితం ఆయనలో పరిపూర్ణం అవుతుంది. శ్రీసభ క్రీస్తుశరీరం. ఇది ఒక చిహ్నాము. దీని ప్రకారము మరియతల్లి మొదటి మరియు అతి ముఖ్యమైన సభ్యురాలుగా, కుమారునికి దగ్గరగా, సన్నిహితంగా ఉంటుంది. మరియతల్లి రక్షకుడైన యేసుకుతల్లిగా ఆమె స్థానం మిగతా సభ్యులకన్నా గొప్పది.

## శ్రీసభ: క్రీస్తుతల్లి

శ్రీసభద్వారా ప్రదర్శించే మాతృత్వం మరియతల్లి యొక్క మాతృత్వం స్థాపించబడింది. "క్రీస్తుతల్లి" అనే వ్యక్తీకరణకు దేవుని కుమారుడైన యేసు మనుష్యావతారము చెందాడు దానిలోనే అర్థము దాగి ఉన్నది. ఈ మనుష్యావతారము అనేది ఇంకా శ్రీసభలో కొనసాగుతూనే ఉంది. ఎందుకంటే దయ అనేది తను మానవత్వంలో పూర్తిగా కలిగి ఉన్న ఒకజీవితంలో పాల్గొనడంలో ఉంది. కాబట్టి మాతృత్వం అనేది మరియమాతృత్వంపై ఆధారపడి ఉంటుంది. మనము క్రీస్తుసోదరులు మరియు సోదరీమణులుగా పరిగణించబడతాము. అతను మరియతల్లి నుండి పొందిన పవిత్రమైన మానవత్వంలో ఆయన పూర్తిగా దైవికజీవితంలోకి ప్రవేశం పొందారు. ఆ విధముగా మనము మరియతల్లి యొక్కమాతృత్వాన్ని అనుకరిస్తున్నాము. ఆ దయను స్వీకరించడంలో స్వేచ్ఛగా సహకరిస్తున్నాము. ఆ విధముగా మరియతల్లి యొక్క ఆధ్యాత్మిక మాతృత్వాన్ని శ్రీసభతో పోల్చినప్పుడు మనము మరియతల్లి యొక్క మాతృత్వము శ్రీసభయొక్క మాతృత్వంలో సులభంగా కనిపిస్తూ ఉంది. ఎందుకంటే శ్రీసభ మరియతల్లి నుండివచ్చే శక్తిద్వారా మరియతల్లి యొక్క మాతృత్వాన్ని తెలియజేస్తుంది. కాబట్టి దేవుని తల్లే శ్రీసభ తల్లి.

1. దివ్యమాతృత్వం: మరియమాత దివ్యవాక్కుకు నిజమైనతల్లి. ఆమె మానవజాతి రక్షణకోసం, కుమారుని ఈ లోకానికి తీసుకొనివచ్చి, తన

జీవితం త్యాగంచేసే వరకు కూడా అతడిని నిలుపుకుంది. దైవ మాతృత్వం అనేది ప్రత్యేకమైనది. అది మనుష్యవతారం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. భౌతిక శరీరం ద్వారా ఇతర స్త్రీలు తమ పిల్లలను తల్లులుగా ఉన్నట్లే, మరియమాత కూడా దేవునికి తల్లిగా ఉన్నారు. అందువల్ల ఆమె మాతృత్వం అనేటువంటిది దేవుని రక్షణ ప్రణాళికలో ఆమె పాత్రను మరియు తనకుమారుని జీవితంలో మరియు శ్రీసభలో ఆమె విధులను, ఆమెస్థానాన్ని తెలియజేస్తుంది.

2. మరియమాత, శ్రీసభతల్లి: శ్రీసభ సంప్రదాయం ప్రకారం మరియమాత మరియు శ్రీసభమధ్యగల సంబంధం వివిధ మార్గాలద్వారా ప్రదర్శిస్తుంది. పునీత అగస్టిన్గారు ప్రకారం, మరియతల్లి శ్రీసభలో ఒకభాగం, ఒక పవిత్ర సభ్యురాలు, ఒక అద్భుతమైన సభ్యురాలు, అత్యంత ప్రముఖమైనస్త్రీ. కానీ శ్రీసభ అంతటికి ఆమె సభ్యురాలు. పునీత ఆంబ్రోస్ ఆమెను ఒక రకమైన శ్రీసభగా నొక్కిచెబుతున్నారు. సెయింట్బెర్నార్డ్, క్రీస్తుకు మరియు శ్రీసభకుకు మధ్యవర్తి మరియమాత అని తెలియజేస్తున్నారు.

## శ్రీసభక్రీస్తు యొక్క భాగస్వామి

శ్రీసభ, క్రీస్తుకు జీవిత భాగస్వామి, ఒకకన్య. క్రీస్తువరుడు, శ్రీసభ తన వధువు. క్రీస్తు భాగస్వామి అనేది క్రీస్తుకు మరియు శ్రీసభ మధ్యగల ప్రేమబంధాన్ని చూచిస్తుంది. శ్రీసభ తనను తాను అర్పించుకోవడం, ప్రేమించడం, ఇతరులకు ఇవ్వడం అనే దృక్పధంను కలిగివుంది. కాబట్టి క్రీస్తు మరియు శ్రీసభ మధ్య బంధాన్ని నొక్కిచెప్పే ఈ సందర్భంలో, కన్య మరియ మొదటి సభ్యురాలుగా, పరిపూర్ణత పొందేందుకు విమోచకుడైన ప్రభువుతో ఆంటీపెట్టుకొని ఉండడం జరుగుతుంది. ఈ పరిపూర్ణ రక్షణ అనేది ఎవరైనా పొందవచ్చును. దీని ప్రకారం, శ్రీసభతో మరియమాతను పోల్చడంలో, మనము శ్రీసభను క్రీస్తుయొక్క రహస్యంగా మరియు క్రీస్తు జీవిత భాగస్వామిగా భావిస్తున్నారు. ఇది శ్రీసభను ఒక తల్లిగా వర్ణిస్తుంది. ఇక్కడ శ్రీసభ అనగా కేవలం మరియ మాత్రమేకాదు కాని ఇతర క్రైస్తవులు అందరూ కూడా దీనిలోని భాగమే.

## శ్రీసభ మరియు మరియ యొక్క కన్యత్వం

ఆదికాలం నుండి తల్లి మరియ కన్యగా శ్రీసభకి వున్నారు. ఈ పోలికలో అనేక తేడాలు ఉన్నాయి. మరియ అక్షరాలా ఒక కన్య. శ్రీసభ కూడా ఒక కన్య. ఆమె ఎప్పుడు విశ్వాసాన్ని మలినపరచలేదు. కానీ ఎల్లప్పుడూ క్రీస్తు నిజమైన కన్యకగా ఉంది. శ్రీసభ క్రైస్తవుల తల్లి, ఆయనకు నమ్మకంగా ఎల్లప్పుడూ ఉంటారు. పాతనిబంధనలో, దేవునితో వివాహం చేసుకున్న కన్యత్వంకు హామీ ఇస్తుంది మరియు మాతృత్వాన్ని ఫలవంతమైనదిగా చేస్తుంది. ఈ సందర్భంలో కన్యత్వం అనగా విశ్వసనీయత. విశ్వాసం మరియు విశ్వసనీయత కలిసి ఉంటాయి. దేవుని విశ్వసనీయతలో కన్యత్వాన్ని ఆశ్రయిస్తుంది. ఇది ఎల్లప్పుడూ విశ్వాసం యొక్క స్వచ్ఛతతో ముడిపడి ఉంటుంది. శ్రీసభయొక్క మాతృత్వం అనేది కన్యత్వమే. ఆమె ఎవరి ప్రమేయం లేకుండా, పవిత్ర ఆత్మయొక్క చర్యద్వారా దేవుని కుమారులను ముందుకు తెస్తుంది. ఇది వ్యక్తులకు ప్రభావాన్ని, ముఖ్యంగా ఆధ్యాత్మిక విశ్వసనీయత, సంపూర్ణ ఐక్యత, సంపూర్ణంగా దేవునికి సమర్పణ మరియు శాశ్వతంగా ప్రభువుతో కలిసి జీవించడనికి తోడ్పాడుతుంది. మరియ దేవునితల్లి మరియు కన్యకల యొక్క కన్యక. ఆమె కన్యత్వానికి ఆదర్శవంతురాలు. ఆమె దైవమాతృత్వం అనేది పూర్తిగా దేవుని ప్రకారమే. ఆమె దేవునికి వాక్కుకు చూపించిన సంపూర్ణ విశ్వాసమే కారణం. ఆమె పవిత్రాత్మ చర్యద్వారా మరియు ఈ ప్రపంచము యొక్క అన్ని శక్తిల మినహాయింపు ద్వారా ఆమె కుమారుని ఉద్భవించింది. కాబట్టి ఆమె ఆధ్యాత్మిక మాతృత్వం అనేది పూర్తిగా కన్యత్వముతో కూడినది. శ్రీసభ యొక్క కన్యత్వం మరియ యొక్క కన్యత్వాన్ని అర్థం చేసుకోవడానికి మనకు సహాయపడుతుంది. శ్రీసభ ఒక శరీరము మాత్రమేకాదు, కానీ క్రీస్తులో ఒక ఆత్మ: "కాని ప్రభువుతో ఐక్యము చెందువారు ఆధ్యాత్మికంగా ఆయనతో ఒకటి అవును." (1 కొరింతీ 6:17). మరియతల్లి యొక్క కన్యత్వంకూడా నిజమైనది, ఆధ్యాత్మికమైనది. ఆమె ఆత్మ పూర్తిగా దేవునితో ఐక్యముచెంది,

కన్యాత్వము యొక్క పరిపూర్ణత కొనసాగుతుంది. అందువలన, శ్రీసభ దేవుని యొక్క కన్న తల్లి, ఎప్పుడూ దేవునికి దగ్గరగా ఉంటుంది.

## వధువు సున్నితమైన ప్రేమకు చిహ్నము

శ్రీసభ సున్నితమయ్యే ప్రేమద్వారా సూచించ బడుతుంది. యెషయా ప్రవక్త ప్రకారం, వధువు క్రీస్తుగా, పునీత యోహానుగారి ప్రకారం ఇశ్రాయేలు సూచించబడుతుంది. అన్ని జీవులు కూడా క్రీస్తుయొక్క వధువుగా, క్రీస్తు యొక్క ప్రేమ బహుమతులను పంచుకోవడానికి పిలుపును అందుకుంటున్నారు. అందువలన క్రీస్తు వరుడు చిహ్నంగా మరియు శ్రీసభ వధువుగా మరియు విశ్వాసులు శ్రీసభలో వరుడు చిహ్నంగా చూపిస్తుంది. దేవుని శాశ్వత ప్రేమను ఒడంబడికను వివరిస్తుంది. ఇది దేవుడు ఎన్నుకున్న ప్రజలకు వివాహం ఒడంబడికగా అందించింది. దేవుని ఒడంబడిక శాశ్వత నిబంధన. వధువు తరచుగా అవిశ్వాసం చూపిస్తున్నా, అతను తన ప్రేమకు నమ్మకంగా ఉంటాడు. క్రీస్తు ప్రేమ గురించి, సత్య సంపూర్ణ ప్రేమగూర్చి ఎఫెసీయులకు రాసిన లేఖలో రాయబడింది: "క్రీస్తు శ్రీసభను ప్రేమించాడు మరియు ఆమె కోసం తనను తాను వదులుకున్నాడు" (5:25). కాబట్టి శ్రీసభ క్రీస్తు వధువు. కాబట్టి వధువుతో ఉన్న ఒడంబడిక అనేది క్రీస్తు-శ్రీసభ ఐక్యతను, ప్రేమ లక్షణాన్ని వివరిస్తుంది. దాని ఫలితముగా క్రీస్తుతో ఉన్న ఐక్యత, బంధము, దివ్యసంస్కారరూపంలో, జ్ఞానవివాహంలో స్త్రీకు మరియు పురుషునకు ఒప్పందం జరుగుతుంది. ఇది క్రీస్తుయొక్క ఐక్యతకు ఒక గొప్ప చిహ్నము.

**దివ్యసత్ప్రసాదము:** దివ్యసత్ప్రసాదము దేవుని ప్రేమ చట్టాన్ని తెలియజేస్తుంది. ఎందుకంటే ప్రభువు తనను తాను ఇతరుల కొరకు అర్పించుకున్నారు. ఇది క్రీస్తు హృదయపూర్వకమైన బహుమతి. దీనిలో దేవుని ప్రేమకు ప్రత్యేక అర్థాన్ని ఇస్తుంది. ఇది దేవుని దివ్యసంస్కారం. ఈ దివ్యసంస్కారములో ప్రభుయొక్క రక్షణకార్యాన్ని తెలియజేస్తుంది. ఈ రక్షణకార్యము తన శరీరమైన శ్రీసభ ద్వారా బయలుపరచబడుతుంది.

క్రీస్తు ఒకవరుడుగా వధువు అయిన శ్రీసభలో ప్రత్యక్షం అవుతున్నారు. ఆదినుండి కూడా ఐక్యత అనేటువంటిది ఇరువురు మధ్యన అనగా స్త్రీపురుషులమధ్యన నెలకొని ఉన్నది. ఇది క్రీస్తు మరియు శ్రీసభ యొక్క ఐక్యతకు గుర్తు. ఈ విధముగా ప్రేమబంధాన్ని తెలియచేయడంకోసం ప్రభువు ఈ సంస్కారాన్ని స్థాపించారు. ఇది దేవుని యొక్క చిత్తము మరియు దేవుని యొక్కప్రేమ. ఆ విధముగానే దివ్యసత్ప్రసాదము అనేటువంటిది ప్రభువు యొక్క రక్షణకార్యాన్ని, వరుడైన క్రీస్తుకార్యాన్ని వధువు అయిన శ్రీసభకు దయచేస్తున్నారు.

## శ్రీసభ: మరియ అపోస్తుల మరియు పేతురుల శ్రీసభ

రెండవ వాటికన్ నజరేతువాసి అయిన మరియతల్లి శ్రీసభకు ఒక చిహ్నముగా ధృవీకరించింది. ఆమె ప్రతి ఒక్కరిని పవిత్రమార్గంలో నడిపిస్తుంది. ఆ పవిత్రమైనవ్యక్తిలోనే శ్రీసభ సంపూర్ణతను చేరుకుంటుంది. ఎందుకంటే ఆమె మచ్చలేని ముడతలులేని కన్యక (ఎఫెసీ 5:25). ఈ అర్థంలో శ్రీసభ ఒక మరియం అపోస్టోలిక పేతురుల శ్రీసభగా పరిగనించవచ్చు. చరిత్రలో క్రీస్తును అనుసరించిన అనేకమంది మహిళలు వున్నారు. వారందరూ కూడా ప్రభువు పరలోకానికి వెళ్ళిన తరువాత అపోస్తులతో కలిసి ఒక గదిలో ఉండివారు భక్తిలోనూ ప్రార్థనలోనూ లీనమయ్యారు. పెంతుకోస్తు దినము వరకు కూడా వారు జెరుసలేములో ప్రార్థనచేసత్తూ ఉన్నారు. ఈ విధముగా స్త్రీలు మరియు ప్రభువుని అనుసరించినటువంటివాళ్లు అందరూ కూడా ప్రధమ శ్రీసభ నిర్మాణంలోనూ, సంఘం నిర్మాణంలోనూ, వాళ్ళసేవల ద్వారా, వాళ్లయొక్క పాత్రను పోషించారు. ఉదాహరణలు, ప్రిస్కా, ఆక్విలా, యూయూడియో మరియు సింథీయ్మున్నగువారు ఈ విధంగా అపొస్తుల సేవలను పంచుకున్న దేవుని ప్రజలు మరియు ఆ మహిళలకు గౌరవం మరియు కృతజ్ఞతా చూపించింది. వారినే పవిత్రమైన అమరవీరులుగా, కన్యకులుగా, కుటుంబాల తల్లులుగా చెప్పుకోవచ్చు. ఉదాహరణ, మోనికాగారు. వారు శ్రీసభ గురించి సాక్ష్య మిచ్చారు. సమాజంపైన వారి జీవితాలు ప్రభావితం చూపారు.

ఉదాహరణకు, పునీతతెరెసా గారు. వారు స్వేచ్ఛగా క్రీస్తులో బలపడ్డారు. అందువల్ల వారు స్త్రీతత్వానికి ఆదర్శము. కారణం వారు వరుడై నయేసు ప్రేమకుస్పందిస్తూ ప్రేమసంబంధం కలిగిఉన్నారు.

## అన్వయం: మరియతో శ్రీసభ యొక్క పోలిక

స్త్రీతత్వం అనేది మాతృత్వంలో అత్యధిక పరిపూర్ణతను కనుగొంటుంది. స్త్రీతత్వం యొక్క శక్తిని మాతృత్వం రూపంలో మాత్రమే కలిగి ఉంటుంది. భార్యభర్తల సంబంధాల ద్వారా దాని పరిపూర్ణతను మరియతల్లి మాతృత్వపు సంబంధాలద్వారా పరిపూర్ణము అవుతుంది. అనేక సభలు మరియతల్లిని శ్రీసభ దగ్గరకు చేర్చింది. యేసు మొదటిశిష్యురాలిగా పరిశుద్ధల సమాజంలో సరైన స్థానము సంపాదించుకుంది. మరియ తన శిష్యత్వం కారణంగా శ్రీసభకు తల్లి అయ్యారు. మరియ యేసుకు జన్మనిచ్చి, ఆయనను అనుసరిస్తూ, చివరకు కల్వరివరకు కూడా ప్రయాణాన్ని సాగించింది మరియు పవిత్రాత్మను పొంది ప్రభువు యొక్క సేవకు మూలస్తంభముగా నిలిచింది. శ్రీసభ, మరియతల్లి యొక్క ఆలింగనమును మరియు ఆశీర్వాదాలను తీసుకుంటుంది. అందువలన మరియతల్లి తన శిష్యరికం ద్వారా శ్రీసభకు గర్భంగా, తన కుమారునికి ఏవిధముగా తల్లిగా మారిందో అదేవిధంగా శ్రీసభకు కూడా తల్లిగా మారింది. కావున మరియతల్లి దేవుని సేవకార్యంలో భాగస్వాములు అవుతున్న ప్రతిమహిళకు ఒక సుమాతృక, చిహ్నం.

## ముగింపు

మరియతల్లి స్త్రీలందరికీ ఒక చిహ్నం, ఒక సుమాతృక. ఎందుకనగా స్త్రీల యొక్క గౌరము మరియు వారి యొక్క పరిచర్యలు మాతృత్వంపైనే ఆధారపడుతుంది. స్త్రీలయొక్క మాతృత్వముపై ధ్యానించినట్లయితే, మరియతల్లి సరైనస్థానాన్ని ప్రభువుయొక్క రక్షణ కార్యములో కలిగివున్నది. స్త్రీలు ఈ సమాజంలో ఎక్కువగా భాదింపబడుచున్నారు. అనేక కష్టాలను అనుభవిస్తూ ఉన్నారు. లేనిపోని ఇబ్బందులకు గురిఅవుతూ ఉన్నారు. ఇతరులచేత హీనముగా భావించబడుతున్నారు. ఒకవస్తువుగా చూస్తూ

ఉన్నారు. కాబట్టివారి యొక్క కష్టసుఖాలలో మరియతల్లి అటువంటి వారికి ఒక ఆదర్శం. స్త్రీలు మరియతల్లిని కేవలం కష్టాల అనుభవిస్తున్న మాతగానే కాకుండా వారి పిలుపుకోసం ప్రవచనాత్మక సవాలుతో చురుకుగా ఎదుర్కోవడానికి కూడా మరియతల్లి ఒక ఆదర్శం.

మరియతల్లి మాతృత్వం కన్యత్వం అనేవి దేవునికి సమర్పించింది. తల్లిప్రేమను అటు కుమారునికి ఇటు శ్రీసభకు పంచుతూ, కాపాడుతుంది. దేవుని రక్షణ ప్రణాళికల ప్రకారం జీవించింది, పూర్తిగా జీవితాన్ని అర్పించుకుంది.

అదేవిధంగా నేటిస్త్రీలు వారి యొక్క మాతృత్వాన్ని సరియైన పద్ధతుల్లో చూపకుండా అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. కారణం ప్రపంచంలో ప్రతిఒక్కరు కూడా స్త్రీని ఒక వస్తువుగా చూస్తున్నారు. వారిలోని మాతృత్వాన్ని కాని కన్యత్వాన్ని కాని చూడకుండా వారిని అనేక విధాలుగా హింసిస్తున్నారు. స్త్రీకి రెండవ స్థానాన్ని ఇస్తూ వారిని అట్టడుగుకు తొక్కేస్తున్నారు.

కాబట్టి అటువంటి వారికి అనేక కష్టాలును అనుభవిచిన మరియతల్లి ఒక ఆదర్శం, ఒకచిహ్నం. ఆమె ఏవిధంగా ధైర్యంగా నిర్ణయాలను తీసుకుందో అదేవిధంగా ఆమె అడుగుబాటలో నడిచేందుకు ఒకమార్గం, ఒక సుమాత్రిక. కాబట్టి స్త్రీలపట్ల గౌరవము, వారి వృత్తిపట్ల మర్యాదలను చూపిద్దాం. వారిని తల్లిలా భావిద్దాం. వారి మాతృత్వాన్ని గుర్తిద్దాం. వారి ప్రేమలను దైవప్రేమలుగా భావిద్దాం.

# 6. గొప్ప సంకేతం
## (Signum Magnum)

– బ్రదర్ కొప్పార డేవిడ్



### ప్రారంభం

దర్శన గ్రంథంలో అపోస్తలుడైన యోహాను ఒక గొప్ప సంకేతాన్ని పరలోకంలో చూసాడు. అది ఏమనగా ఒక స్త్రీ తెల్లని వస్త్రాలను ధరించడం. దీనిని ఆధారంగా చేసుకుంటూ ఈ సింగ్నాం మాన్యుమ్ జగద్గురువులు 6వ పౌలు గారు మరియ తల్లి పట్ల ఉన్న భక్తిని గురించి లేఖను రాశారు. మరియ తల్లి శ్రీ సభకు మరియు సర్వమానవాళికి తల్లిగా ఒక సంకేతాన్ని తెలియజేశారు. అలాగే మరియ తల్లి అందరికీ మరియు సుగుణాలకు ఆదర్శ వల్లిగా వర్ణించారు. దేవునికి మరియు మానవులందరికీ ఆమె మధ్యవర్తిగా ఉండి దీవెనలను కురిపిస్తున్నారు. మరియ తల్లి ద్వారా క్రీస్తు ప్రభువును చేరుకోవచ్చని తెలియజేశారు. మానవ రక్షణ చరిత్రలో ఆమె పాత్ర ప్రాముఖ్యమైనది. ప్రస్తుత విశ్వాసులు నుండి ప్రార్థన జీవితాన్ని మరియు దేవుని దేవుని పట్ల భయభక్తులు కలిగి జీవించాలని ఈ లేఖ తెలియజేస్తుంది.

మరియ తల్లిని ఎందుకు మనము గౌరవిస్తాం అంటే దేవుడు క్రీస్తు తల్లిగా ఎన్నుకున్నందుకు పాపము చేయని ఆమె జీవితం మరియు ఆమె మాతృత్వం గౌరవానికి మూలాలు. మన శ్రీ సభలో మరియ తల్లి గొప్పతనాన్ని ఆధారంగా వివిధ రకాల ప్రార్థనలు, భక్తి కార్యక్రమాలు, కవిత్వాలు మరియు మరియమాత గీతాలు ఉన్నాయి. చాలామంది జగద్గురువులు వీటిని ప్రోత్సహించారు. అయితే

లతీను భాషలో భక్తి భావాన్ని చెప్పే మూడు పదాలు ఉన్నాయి. అందులో మొదటిది ''ధూలియా''. ధూలియా అనగా పునీతులపట్ల మనకున్న భక్తిని సూచిస్తుంది. రెండవది "హైపర్ ధూలియా". ఈ పదము మరియ తల్లి పట్ల మనకు ఉన్న గౌరవాన్ని మరియు భక్తిని సూచిస్తుంది. మూడవది "లాత్వియా" దేవుని పట్ల మనకున్న భక్తిని చూసిస్తుంది.

సులభతరమైన జీవితాన్ని మరియ తల్లి జీవించలేదు. పురుషుని సహకారము లేకుండా గర్భం ధరించినప్పుడు యూదుల సమాజములో ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ, దేవునిపై ఆధారపడుతూ, తన పవిత్ర జీవితాన్ని జీవించింది. దీని ఆధారంగా చేసుకుంటూ అనేకమంది మరియ తల్లికి బిరుదులు ఇచ్చారు. ముఖ్యంగా 3వ శతాబ్దం కాలములో ఎక్కువగా మరియ తల్లి కి బిరుదులు ఇవ్వడం జరిగింది. పరిశుద్ధ గ్రంథ పఠనాల ఆధారంగా మరి ఈ తల్లిని మనము గౌరవించవచ్చు: లూకా1:28 "దేవదూత లోపలకు వచ్చి, ఆమెతో "అనుగ్రహ పరిపూర్ణ రాలా! నీకు శుభము. ఏలినవారు నీతో ఉన్నారు" అని అనెను. లూకా1:42 "పిమ్మట ఎలిశబేతమ్మ ఎలుగెత్తి ఇట్లనెను: స్త్రీలందరిలో నీవు ఆశీర్వదించబడినదానవు. నీ గర్భఫలము ఆశీర్వదింపబడెను".

## 1. మరియ తల్లి: శ్రీ సభకు మరియు సర్వమానవాళికి తల్లి

మన కతోలిక మరియ శాస్త్రములో, "శ్రీసభ తల్లి" అనే బిరుదును 6వ జగద్గురువులు పౌలు గారు ఇచ్చారు. పునీత ఆంబ్రోసు ఆఫ్ మిలాన్ గారు 4వ శతాబ్దంలో ఈ బిరుదును వాడారు. జగద్గురువులు 2వ జాన్ పాల్ గారు ఈ బిరుదును కతోలిక సత్యఉపదేశములో వాడారు. ఈ మధ్యకాలంలో పోప్ ఫ్రాన్సిస్ గారు దివ్య పూజ బలి పుస్తకములో ఈ బిరుదును ఆధారంగా పండగను ప్రకటించారు.

'' మాతర్ ఎక్లేసియా '' అనే బిరుదు బెర్నార్డ్ గారి రచనల్లో కనిపిస్తుంది. దీనికి కారణం పెంతుకోస్తు రోజున మరియ తల్లి అపోస్తులతో కలిసి ప్రార్థించింది. వారే శ్రీసభకు ప్రథమ సభ్యులు. జగద్గురువులు 13వ లియో పోపుగారు మరియ తల్లి గురించి మాట్లాడుతూ, "ఆమె శ్రీసభకు తల్లి,

అపోస్తులరాలు. మనకు ఉపాధ్యాయురాలు" అని చెప్పారు. 1944 సంవత్సరం వరకు ఈ బిరుదు వాడకంలో లేదు. పెంతుకోస్తు రోజున దైవ పరిచర్య అపోస్తులుచేత ప్రారంభించబడింది. ఆ సమయములో మరియ తల్లి పాత్ర కూడా ప్రాముఖ్యమైనది. లూమెన్ జెనిషియం 8వ అధ్యాయము కూడా మరియ తల్లిని దేవుని తల్లిగా మరియు శ్రీసభ తల్లిగా వర్ణిస్తుంది. కతోలిక పూజా బలి పుస్తకంలో కూడా శ్రీసభ తల్లిగా వర్ణిస్తూ ప్రత్యేకమైన ప్రార్ధన ఉన్నది.

క్రీస్తు ప్రభువు సిలువ మీద ఉన్నప్పుడు ఆయన తల్లి అయిన మరియమ్మను మనందరకు తల్లిగా ఇచ్చారు. అదేవిధంగా పెంతుకోస్తు రోజున మరియ తల్లిని శ్రీసభ తల్లిగా దేవుడు మనకు ఇచ్చారు. శ్రీ సభకు, ఆమెకు విడదీయరాని సంబంధం ఉంది. క్రీస్తు ప్రభువు మరియ తల్లి తన శరీర రక్తాలను ఇచ్చింది. ఆమె మోక్ష రోహణం ద్వారా శ్రీసభ గురించి ఎల్లప్పుడు ప్రార్థిస్తూ ఉంటుంది. జగద్గురువులు పోప్ ఫ్రాన్సిస్ గారు తన యొక్క " గౌదాతే ఎక్సొల్ తాతే" లో అంటారు. "మరియ తల్లి దేవుని సన్నిధానంలో సంతోషకరమైన జీవితాన్ని జీవించింది. దేవదూత పలికిన ప్రవచనాలు అన్ని, తన మదిలో పదిల పరుచుకుని, ధ్యానించేది. మరియ తల్లి పవిత్రమైన జీవితాన్ని ఎలా కలిగి ఉండాలో తన జీవితము ద్వారా మనకు బోధించింది. ఆమె ఇప్పుడు కూడా మనతోనే ఉంటుంది."

## మరియ తల్లి: అందరికీ ఆదర్శం

మరియ తల్లి వినయ, విధేయతలతో కలిగిన విశ్వాసానికి ఆదర్శం. దైవ సంకల్పానికి ప్రథమ స్థానం ఇచ్చింది. గాబ్రియేల్ దేవదూత వచ్చి మరియ అమ్మతో "అనుగ్రహ పరిపూర్ణురాలా! నీకు శుభము. ఏలినవారు నీతో ఉన్నారు" అని అన్నప్పుడు, ఆమె వినయముతో "ఇదిగో నేను ప్రభువు దాసిరాలను. నీ మాట చెప్పున, నాకు జరుగునుగాక" అని అనెను. మరియ తల్లికి ఉన్న సౌశీల్యముబట్టి కతోలిక శ్రీసభలో ఉన్నతమైన గౌరవాన్ని ఇవ్వడం జరుగుతుంది. క్రైస్తవులందరికీ ఆమె ఆదర్శమూర్తి.

## మరియ తల్లి: సుగుణాలకు ఆదర్శవల్లి

కతోలిక శ్రీసభలో మరియతల్లికి ప్రత్యేకమైన స్థానం ఉంది. ఎందుకంటే ఆమె క్రీస్తు ప్రభువుకు మాత్రమే తల్లి కాదు. విశ్వమానవలందరికీ ఆమె తల్లి మరియు తన కుమారుడైన క్రీస్తు ప్రభువుకు నిజమైన శిష్యురాలు.

ప్రాణాంతకమైన పాపములనుండి ఏ విధంగా మనము జీవించాలో ఆ తల్లి మనకు తన జీవితం ద్వారా నేర్పిస్తుంది. ప్రాణాంతకమైన పాపములలో మొదటివది గర్వము. గర్వం వలన మానవ జీవితాలు సర్వనాశనం అవుతాయి. గర్వం వలన దేవుడి మీద ధ్యాస తగ్గిపోతుంది. కానీ మరియ తల్లి వినమ్రత కలిగి జీవించింది. వినమ్రత తోనే దేవుని చిత్తాన్ని అంగీకరించింది.

మన్నించే గుణాన్ని మరియ తల్లి కలిగి ఉంది. దేవాలయములో బాల యేసు తప్పిపోయినప్పుడు మరియ తల్లి ఆవేశ పడక, ఓర్పుతో తన కుమారుని ప్రశ్నించింది. ప్రాణాంతకమైన పాపములో మరొకటి సోమరితనము. సోమరితనము అనేది శారీరిక మైనదే కాదు, ఆధ్యాత్మికమైనది సోమరితనము కూడా. సోమరితనం వలన మనము ఆధ్యాత్మిక జీవితాన్ని తేలికగా తీసుకుంటాము. కానీ మరియ తల్లి తన జీవితములో సోమరితనానికి చోటివ్వలేదు. అలాగే మరియ తల్లి అత్యాస అనే చెడు గుణాన్ని కలిగి ఉండక, ఉదార స్వభావము అను సుగుణాన్ని కలిగి ఉంది.

## మరియ తల్లి ద్వారా క్రీస్తు ప్రభువును చేరుకొనుట

తిమోతి గారు రాసిన మొదటి లేఖ 2:5-6 ఆధారంగా మనకు ఒకే ఒక మధ్యవర్తి ఉన్నారు. అది కేవలం క్రీస్తు ప్రభువు. మనకు తెలుసు తండ్రి దేవుడి నుండి, మరియ తల్లి గర్భం ద్వారా క్రీస్తు ప్రభువు ఈ లోకానికి వచ్చారు. క్రీస్తు ప్రభువు తండ్రి దేవునికి మరియు మనకు మధ్యవర్తి అయినప్పుడు మరియ తల్లిని ఎందుకు మనము వేడుకోవాలి? లూకా శుభవార్త 2:19 “కానీ మరియమ్మ ఈ విషయమునెల్ల తన మనసును అంతయు పదిల పరుచుకుని మనము చేయుచుండెను”. “ఏలన, ఆయన తన దాసిరాలి దీనావస్థను కటాక్షించును.

ఇకనుండి తరతరములు వారు నన్ను ధన్యురాలిని పిలిచెదరు". క్రీస్తును అంగీకరించడం అంటే క్రీస్తు ప్రభువు స్థాపించిన శ్రీసభ సభ్యులను అంగీకరించడమే. మొట్టమొదటి శ్రీసభ సభ్యులు మరియ తల్లి మరియు అపోస్తులలు. మరియ తల్లి వాళ్ళందరికీ తల్లి. క్రీస్తు ప్రభువు నూతన ఇశ్రాయేలు అయిన క్రైస్తవులకు రారాజు. అలాంటప్పుడు క్రీస్తు ప్రభువు తల్లియిన మరియ తల్లి అందరికీ తల్లి అవుతుంది.

## మరియ తల్లి: నూతన అవ్వ

ఆదికాండము ఆధారంగా పాపము మరియు మరణం అనేవి ఆదాము మరియు అవ్వల ఆవిధేయత వలన ఈ లోకములోనికి ప్రవేశించాయి. కానీ మరియ తల్లి విధేయత వలన క్రీస్తు ప్రభువు మానవ రక్షణార్థమై మానవునిగా ఈ లోకానికి వచ్చారు. కాబట్టి క్రీస్తు ప్రభువును కూడా నూతన ఆదాముగా పిలువవచ్చు. క్రీస్తు ప్రభువును విశ్వసించు వారికి నిత్యజీవం ఒసగబడును. శ్రీ సభలో చాలామంది గురువులు మరణం అనేది అవ్వ ద్వారా వస్తే నిత్యజీవం అనేది మరియ తల్లి ద్వారా వచ్చింది అని అంటారు. జగద్గురువులు 4వ పాల్ గారు, "మరియ తల్లి పరలోకంలో మనందరి కోసం నిత్యము తన కుమారుని ప్రార్థిస్తున్నే ఉంటుంది " అని చెప్పారు.

## 2. మరియతల్లిని గౌరవించుట

## మరియ తల్లి భక్తికి ఆధారాలు

"భక్తి" అనే పదాన్ని సాధారణంగా ఒక వ్యక్తి యొక్క విశ్వాస వ్యక్తీకరణను సూచిస్తుంది. అయితే మరియ తల్లి పట్ల మనం చూపే భక్తి మరియు దేవుని పట్ల చూపించే భక్తి సమానం కాదు. కతోలిక క్రైస్తవులు మరియ తల్లి పట్ల ఉన్న భక్తిని జపమాల జపించడం ద్వారా, మరియ మాత నవదిన ప్రార్థన ద్వారా వ్యక్తీకరిస్తారు. 18 నుండి 20 వ శతాబ్దాలలో జపమాల జపించడం మరియు స్టార్ ప్లస్ ధరించడం వంటివి వృద్ధి చెందాయి. జగద్గురువులు 2వ జాన్ పాల్ ఎక్కువగా జపమాల యొక్క ప్రాధాన్యత గురించి ప్రకటించేవారు.

లూమెన్ జెన్షియం రక్షణ చరిత్రలో మరియ తల్లి పాత్రను స్పష్టంగా వివరించింది. మరియ తల్లి మనము శాశ్వతమైన మోక్షం పొందడానికి ఎల్లప్పుడూ మధ్యవర్తిగా ఉంటూ మనలని ప్రోత్సహిస్తూనే ఉంటుంది.”

## మరియ తల్లి మధ్యవర్తిత్వం

మహిళల మధ్యవర్తిత్వం గురించి వివరించడానికి బైబిల్ గ్రంథంలో అనేకమైన ఉదాహరణలు ఉన్నాయి. అందులో ఒకటి ఎస్తేర్ పుస్తకం. అహసేరీస్ రాజు తన మొదటి భార్యను అవిధేయత వలన బహిరంగంగా బహిష్కరించినప్పుడు అతని దృష్టి యుద్ధ మతానికి చెందిన ఎస్తేర్ వైపు మరల్చాడు. ఆమె అందమైనది. తెలివితేటలు కలిగిన మహిళ. ఆమెను తన భార్యగా స్వీకరించి తన అంతఃపురములో భాగం చేసి, ఆమెకు నూతన రాణి అని పేరు పెట్టారు. తర్వాత సమయంలో, ఎస్తేరు యొక్క సహోదరుడు మోర్దికై ఆమెను తన కుమార్తె గా పెంచుకున్నాడు. అతడు రాజును హత్య చేసే ప్రణాళిక గురించి తెలుసుకుని, ఎస్తేర్ రాణికి చెప్పాడు. ఆ విషయాన్ని ఎస్తేర్ రాజుకు వివరించింది. దానివలన మోర్దికై రాజుకు ప్రధానమంత్రిగా నియమించబడ్డాడు. ఒకరోజు మొర్దికై రాజు ప్రతిమను ఆరాధించడానికి నిరాకరించాడు. కాబట్టి బహిరంగ అవిధేయత చూపిన మోర్దికైను చంపాలని మరియు రాజ్యములో యూదులందరిని నిర్మూలించాలని రాజు ఆజ్ఞ జారీ చేశాడు. ఈ విషయం విని ఎస్తేరు రాణి వారిని మన్నించుమని విజ్ఞప్తి చేసింది. ఆమె మధ్యవర్తిత్వం ద్వారా రక్షింపబడ్డారు. దేవుడు ఎన్నుకున్న ప్రజల శ్రేయస్సుకోసం మధ్యవర్తిత్వ పాత్రలో పని చేయడానికి ఒక స్త్రీని దేవుడు ఎన్నుకున్న అనేకమందిలో ఇది ఒక ఉదాహరణ మాత్రమే.

అదేవిధంగా దేవుని రక్షణ ప్రణాళిక లో మరియ తల్లిని దేవుడు ప్రత్యేకంగా ఎన్నుకుని, తన ఏకైక పుత్రుడైన క్రీస్తు ప్రభువుకు తల్లిగా నియమించారు. కానాపల్లెలో జరిగిన వివాహం యొక్క విషయములో మరియ తల్లి మధ్యవర్తిత్వం మనము గ్రహించగలము. ఈ వివాహములో మధ్యవర్తిగా మరియ తల్లి మొదటి జోక్యాన్ని చేస్తుంది. వివాహపు కుటుంబ బహిరంగ ఇబ్బందిని నివారించడానికి

మరియ తల్లి వారి తరుపున మధ్యవర్తిగా ఉంటూ తన కుమారునితో మొదట అద్భుతాన్ని చేసింది. జగద్గురువులు ఫ్రాన్సిస్ గారు, " ఆమె మధ్యవర్తిత్వ పాత్ర అంతం కాదు. "ఆమె ఎప్పుడు కూడా దేవునికి మరియు మనకి ఆధ్యాత్మిక సంబంధాన్ని ప్రోత్సహిస్తూనే ఉంటుంది" అంటారు.

## నేటి సర్వమానవాళికి ఆమె సందేశం

ఆమె జీవితము ద్వారా మనమందరము ప్రార్ధన యొక్క ప్రాముఖ్యత మరియు దేవుని పట్ల భయభక్తులు కలిగిఉండుట అనేవి నేర్చుకోవచ్చు.

**ప్రార్ధన:** పవిత్రాత్మతో ఆమె సహకారం కారణంగా మరియు దేవుడు ఆమె జీవితంలో చేసిన గొప్ప పనులను మనము ఆదర్శంగా తీసుకుని ఆమెతో కలిసి దేవుణ్ణి సర్వ వేళల ప్రార్థించాలి. 11వ శతాబ్దంలో భక్తుల సంఖ్య పెరిగే కొద్దీ మరియతల్లి ప్రార్థనలు కూడా ఎక్కువగా వచ్చాయి. మూడు మంగళవార్త జపాలు చెప్పే సాంప్రదాయం భక్తుల యొక్క పవిత్రతకు మరియు ఇతర సుగుణాలకు గురించి చెప్పేవారు. ఈ సాంప్రదాయం యూరప్ అంతటా వ్యాపించింది. 1318 లో జగద్గురువులు 22వ జాన్ గారు దీనిని ప్రోత్సహించారు. కాలక్రమేణ త్రికాల జపము వాడకంలోకి వచ్చింది.

**దేవుని పట్ల భయభక్తులు కలిగివుండుట:** ప్రభువు దేవదూత మరియ తల్లికి కనిపించి, "అనుగ్రహ పరిపూర్ణురాలా! నీకు శుభము. ప్రభువు నీతో ఉన్నారు" అనెను. మరియమ్మ ఆ ఆ పలుకులకు భయము చెందింది. అప్పుడు దేవదూత "నీవు భయపడవద్దు" అని సమాధానమిచ్చింది. ఈ సంభాషణ మరియ తల్లిని ఎంతగానో భయపెట్టింది. ఎందుకనగా దేవదూత అకస్మాత్తుగా కనిపించడం మరియు పురుషుని ప్రమేయం లేకుండా గర్భం వస్తుంది అని వినడం. మరియ తల్లి కలత చెంది దేవుని మీద ఆధారపడి రక్షణ ప్రణాళికలో తన పాత్రను విజయవంతంగా నెరవేర్చింది. దేవుని బిడ్డ లాగా మనము కూడా భయభక్తులు కలిగి జీవించమని ఆమె మనకు సందేశాన్ని ఇస్తుంది.

## ముగింపు

మరియ తల్లిని గౌరవించుట మరియు అనుసరించుట అనేవి కతోలిక శ్రీసభలో ప్రాముఖ్యమైనవి. ఎందుకంటే దేవుడు మరియ తల్లిని తన ఏకైక కుమారునికి తల్లిగా ఎన్నుకున్నారు మరియు పాపం చేయని ఆమె జీవితం. అందుకే మరియ తల్లిని పునీతులు కంటే ఎక్కువ స్థానంలో ఉంచుదాం. ఆమె పవిత్రాత్మ చేత గర్భం ధరించినప్పుడు వివిధ సమాజం నుండి అనేకమైన అవమానాలను ఎదుర్కొంది. గాబ్రియేలు దేవదూత వచ్చి మరియ తల్లిని అనుగ్రహ పరిపూర్ణరాలుగా వర్ణించింది. అదేవిధంగా ఎలిజిబెత్ గూడా నీవు స్త్రీలందరిలో ధన్యురాలు అని ప్రకటించింది.

# 7. క్రీస్తుని రక్షణ క్రియలో మరియ
## (Redemptoris Mater)

– బ్రదర్ చింతగుంట్ల ప్రభుదాస్



పునీత రెండవ జాన్ పౌలు పాపుగారు, మార్చి, 25, 1987 నమరియమాత మీద Redemptoris Mater అనే విశ్వలేఖను రాసారు. అనగా రక్షకుని మాత అని అర్ధం. దీనిని ఆంగ్లంలో Mother of the Redeemer అని అంటారు. ఈ విశ్వలేఖలో మరియమాత ఏవిధంగా మరియు రక్షకునిమాత అవుతుందో మూడు భాగాలుగా వివరించారు. దానిలో మొదటిభాగమైన క్రీస్తుని రహస్యంలో మరియ అనే భాగాన్ని నేను వివరిస్తున్నాను. నేను నా యొక్క అంశాన్ని మూడు అధ్యాయాలుగా విభజించాను. మొదటిది అనుగ్రహంతో నిండిన మరియ, రెండవది ప్రభువును నమ్మిన ఆమె ధన్యురాలు, మూడవది ఇదిగో మీ తల్లి. ఈ మూడు అధ్యాయాలను విపులంగా వివరించడం జరిగింది. మరియ ఏవిధంగా క్రీస్తుని రక్షణ క్రియలో పాలుపంచుకుంది.

### అధ్యాయం 1: అనుగ్రహంతో నిండిన మరియ

**అనుగ్రహం అంటే ఏమిటి?**

మనమందరం అర్ధంచేసుకోగల సాధారణ అర్ధాన్ని తీసుకుందాం. “అనుగ్రహం’ ’అనే పదానికి మన అర్ధం ఏమిటి? సర్వసాధారణమైన అర్ధం అందం, దయ, స్నేహపూర్వకత. కానీ ఇది దాని ప్రాముఖ్యత మాత్రమేకాదు.

అనుగ్రహం, దయ, మంచి సంకల్పం అని కూడా అర్థం. కొత్త నిబంధన ప్రకారం ప్రత్యేక బహుమతి అని అర్థం.

బైబిలు భాషలో మనకు రెండు అర్థాలు కనిపిస్తాయి. దేవుడు ఇలా అంటాడు: “నేను ఎవని అందు కనికరపడెదనో వానిని కనికరింతును” (నిర్గమ 3319). ఈ వచనంలో అనుగ్రహాన్ని ఉచితంగా, వెలలేకుండ ఇవ్వటాన్ని గమనిస్తున్నాం. దీనికి మరొక అర్థం కూడా ఉంది. దేవుడు దయ మరియు విశ్వాసంతో పుష్కలంగా ఉంటాడు, వేలాదిమందికి తన అభిమానాన్ని పంచుకుంటాడు. “మీరు నా దృష్టిలో అనుగ్రహపాత్రుడవైతివి” అని దేవుడు మోషేతో అన్నట్లు (నిర్గమ 33:2), దేవదూత మరియతో చెప్తుంది: “నీవు దేవుని అనుగ్రహాన్ని కనుగొన్నావు.”

దేవదూత యొక్క దర్శనంలో అనుగ్రహం యొక్క అర్థం ప్రతిబింభిస్తుందని మనం చూడవచ్చు. మరియ అనుగ్రహం, దయ, దేవునితో దొరికింది. ఆమె దైవీక అనుగ్రహంతో నిండిఉంది. నీరు సముద్రాన్ని నింపు తున్నట్లు అనుగ్రహం మరియ ఆత్మను నింపుతుంది. మరియ దయతో నిండిఉంది, ఎందుకంటే ఆమెదైవీక అనుగ్రహం మరియు ఎన్నికలతో నిండి ఉంది.

## అనుగ్రహం మహిమకు ప్రారంభం

ఒక ప్రసిద్ధ వేదాంత సూత్రం “అనుగ్రహం మహిమకు ప్రారంభం” అని పేర్కొంది. దీని అర్థం ఏమిటి? దయ ఏదో ఒక విధంగా ఈ జీవితంలో శాశ్వతమైన జీవితాన్ని కలిగిస్తుందని అర్థం. ఇది ఈ జీవితంలో కూడా దేవుడిని చూసేలా చేస్తుంది. “ఆశతో మేము రక్షింపబడ్డాము” (రోమా 8:24). క్రైస్తవ ఆశ అనేది ఆత్మను ఏదో ఒక వైపు మళ్లించడంకాదు, జరిగితే ఇలా జరగాలని కోరుకుంటున్నదికాదు. ఇది ఆయన అనుగ్రహంపై నమ్మకం ఉంచి జీవించడం. ఎవరైతే ఆత్మ యొక్క ముద్రను కలిగి ఉన్నారో మరియు పునరుత్థానంలో ఆశలు పెట్టుకున్నారో అప్పటికే అతను ఎదురుచూస్తున్నది అతనిదగ్గర ఉంది.

అనుగ్రహం దేవుని ఉనికి. "అనుగ్రహంతో నిండినది" మరియు "ప్రభువు మీతో ఉన్నాడు" అనే రెండు వ్యక్తీకరణలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. మనలో దేవుని ఉనికి ఇప్పుడు క్రీస్తులో మరియు క్రీస్తుద్వారా గ్రహించబడింది. అనుగ్రహం అనేది శాశ్వతమైన జీవితానికి నాంది అనే వాస్తవం సాంప్రదాయంలో లోతుగా పాతుకు పోయిన నమ్మకం, అదిక్రైస్తవులలో పునరుజ్జీవింపబడాలి, తద్వారా వారు నిత్యజీవము యొక్క ఆశతో, సందేహంతో, జీవించడంలో సంతృప్తి చెందరు. పునీత బేసిల్ చెప్పినట్లుగా, "ఈ జీవితంలో మొదట పుష్పించేది మనకు ఇప్పటికే ఉంది. మేము ఇప్పటికే దానిలో ఉన్నాము, మరియు మేము ఇప్పుడు పూర్తిగా దేవుని దయ మరియు బహుమతితో జీవిస్తున్నాము."

## దేవుని దయద్వారా నేను ఇప్పుడున్న స్థితిలో ఉన్నాను

దేవుని జీవనలేఖ, మరియ అనుగ్రహం అనే పదంతో మొదలవుతుంది. మరియ జీవితమంతా ఒక విత్తనంవలె, దానిలోనే చుట్టు ముట్టడానికి చాలా అర్ధవంతమైన పదం. దేవదూత ఆమెకు కనిపించినప్పుడు, "అనుగ్రహ పరిపూర్ణురాలా నీకు శుభము" అని చెప్పి, "మరియ, భయపడకు, నీవు దేవుని అనుగ్రహమును పొందివున్నావు" లూకా 1:28–30 అంటుంది. దేవదూత మరియను పలకరించినప్పుడు, ఆమెను పేరుతో సంబోధించలేదు, కానీ ఆమెను "అనుగ్రహ పరిపూర్ణురాలా నీకు శుభము" అని పలకరించింది. మరియ నిజమైన గుర్తింపు అనుగ్రహంలో ఉంది.

ఆవిధంగా దేవుడు మరియు అతని బిడ్డల మధ్య సంబంధంలో మొదటవచ్చే ఆ దయ యొక్క నిజమైన జీవన అభివ్యక్తి మరియ. దయ అనేది జీవులు మరియు వాటి సృష్టికర్తమధ్య సమావేశస్థానం. దేవుడు దయతో నిండినవాడు, చురుకైన అర్థంలో దయతో నిండి ఉంటాడు. మరియ మరియు ఆమె తరువాత ప్రతివ్యక్తి, దయతో నిండినట్లుగా, నిర్ణయాత్మక కోణంలో దయతో నిండి ఉంది. వారి మధ్య మధ్యవర్తి, యేసుక్రీస్తు చురుకైన

మరియు "దయతో నిండి ఉన్నాడు": శ్రీసభకు యేసు అధిపతిగా అతను దయ ఇస్తాడు మరియు మనిషిగా, అతను తండ్రి దయతో నిండి ఉంటాడు మరియు అతను దయతో పెరుగుతాడు. దేవుడు దయకలవాడు.

ఇప్పుడు, నేను ఇప్పటికే చెప్పినట్లుగా, మరియ దేవుని దయ యొక్క జీవన చిహ్నం. నిజం చెప్పాలంటే, మరియ అపొస్తలుడి మాటలను తనకు తానుగా అన్వయించుకొని, "దేవుని దయద్వారా నేను ఇప్పుడున్నస్థితిలో ఉన్నాను" (1 కొరింతీ 15:10). మరియ పూర్తివివరణ, ఆమె గొప్పతనం మరియు అందం, ఆమె అనుగ్రహంలో కనబడుతుంది. మన పాలక పునీతులతో, లేదా మన స్వంతపట్టణానికి చెందిన పునీతులతో, మరియు గొప్ప పునీతులకూడా మనం సంతృప్తిచెందలేని సమయంవస్తుంది. మనం దేవునికి అత్యంత ఆమోదయోగ్యమైన మరియు సన్నిహితమైన వ్యక్తి వద్దకు తిరిగి వెళ్ళాలి, "దయగలది కాబట్టి ఆమె దగ్గరకు వెళ్ళాలి." సరళమైన మరియు లోతైన పదాలతో చెప్పాలంటే ఆమె 'అనుగ్రహం'తో నిండింది.

## అనుగ్రహం ద్వారా మీరు రక్షింపబడ్డారు

"అనుగ్రహం" మరియు "శాంతి" అనే పదాలు శుభాకాంక్షలు మాత్రమే కాదు. అవి వార్తలను కలిగి ఉంటాయి. మీరు దేవుని దయలో ఉన్నారని, ఆయనకు అనుకూలంగా ఉన్నారని, క్రీస్తువల్ల దేవుని శాంతి మరియు అనుగ్రహం మీకోసం ఉన్నాయని మేము మీకు ప్రకటించాము.

మరియ దాని వాస్తవికత లోతైన కోణాన్ని మరియు దాని ఉనికి యొక్క మూలాన్ని సూచిస్తుంది. మోక్షం, మూలము, దయ మరియు మనుష్యుల నుండి రాదు: "విశ్వాసం ద్వారా దేవుని వరమువలననే మీరు రక్షింపబడ్డారు. ఇది మీ స్వయంకృతం కాదు, ఇది దేవుని వరం"(ఎఫెసీ 2:8). కాబట్టి, క్రైస్తవ విశ్వాసంలో, ఆజ్ఞకు ముందు బహుమతి వస్తుంది. మరియు ఇది బహుమతి, విధికి దారి తీస్తుంది. వాస్తవానికి, దయ అనేది క్రైస్తవుని కొత్తచట్టం, ఆత్మయొక్క చట్టం.

అందువల్ల, మరియ ప్రధానంగా అందరికి చెప్పేదేమిటంటే:అంతయు దేవుని అనుగ్రహమే. దయ అనేది క్రైస్తవమతాన్ని విలక్షణమైనది, అంటే దయ ప్రతి ఇతర మతాలనుండి క్రైస్తవమతాన్ని వేరుచేస్తుంది.

## దేవుని దయ వ్యర్థముగా స్వీకరించవద్దు

దేవుని దయ మరియు మరియ దయ లేకుండా జీవించడం చనిపోయిన శవాలతో సమానం మరియు, అయ్యో, మన వీధుల్లో మరియు గ్రామాలలో ఎన్ని శవాలు ఉన్నాయి. ప్రసిద్ధ నాస్తికున్ని ఒకరోజు 'నీ జీవిత చివరి దశలో నీ భావన ఏంటి అని' అడిగారు. అతను "నేను టికెట్లేకుండా ప్రయాణిస్తున్నాననే వింతభావనతో నా జీవితమంతా గడిపాను" అని ఆయన సమాధానం ఇచ్చారు. అతనికి దీని అర్థం నిజంగా ఏమిటో తెలియకపోవచ్చు, కానీ అతని సమాధానం ఖచ్చితంగా నిజం. భగవంతుడు లేకుండా జీవించడం, అతని దయను తిరస్కరించడం అంటే ఏక్షణంలోనైనా కనుగొనబడే ప్రమాదం, టికెట్లేకుండా ప్రయాణించడం మరియు బలవంతంగా దిగడంవంటిది.

అందువల్ల భగవంతుని దయమనకు ఇచ్చే బాధ్యతపట్ల మనకు భయం మరియు విస్మయం ఉండాలి. మనము దానిని కాపాడుకోవటం మాత్రమేకాదు. యేసు చెప్పినట్లుగా దయతో ఎదగడం సాధ్యమే కనుక మనం దానిని పండించాలి మరియు పెంచాలి. పునీత పౌలు ఇలా అన్నాడు, "దేవుని దయ ద్వారా నేను ఇప్పుడున్నస్థితిలో ఉన్నాను" అని మరియు "నాపట్ల ఆయన అనుగ్రహం నిష్ఫలము కాలేదు" (1 కొరింతీ 15:10).

## మరియ అనుగ్రహము

"మనప్రభువైన యేసుక్రీస్తు తండ్రి అయిన దేవుడు స్తుతియింపబడును గాక, క్రిస్తునందు దేవుడు మనలను ఆశీర్వదించి, మనకు దివ్యలోకపు ఆధ్యాత్మికమైన ఆశీస్సులని ఒసగుచున్నాడు" (ఎఫెసీ 1: 3). ఎఫెసీయులకు

రాసిన ఈలేఖలోని మాటలు తండ్రి యొక్క శాశ్వతమైన రూపకల్పనను, క్రీస్తులో మనుష్యుల మోక్షానికి సంబంధించిన ప్రణాళికను తెలుపుతాయి.

గాబ్రియేలు దూత సందర్శన సంఘటనద్వారా మరియ క్రీస్తు రక్షణ ప్రక్రియలో నిశ్చయంగా పరిచయం చేయబడింది: ఇశ్రాయెలు చరిత్ర యొక్క దృఢమైన పరిస్థితులలో, మొదట దేవుని వాగ్దానాలను స్వీకరించిన ప్రజలు. ఇది నజరేతువద్ద జరుగుతుంది. దైవదూత కన్యతో ఇలా అంటాడు: "అనుగ్రహ పరిపూర్ణురాలా నీకు శుభము, ప్రభువు మీతో ఉన్నాడు" (లూకా 1:28).

అందువల్ల గాబ్రియేలు దూత సందర్శన అనేది భూమిపై దాని నెరవేర్పు ప్రారంభంలోనే దాని యొక్క రహస్యాన్ని వెల్లడించింది. దేవుడు తనను మరియు తన జీవితాన్ని ఒకరకంగా సృష్టికోసం మరియు మనిషికోసం ఇవ్వడం, దానిలోని ఒక ఉన్నతస్థానానికి చేరుకుంటుంది. మనిషి మరియు విశ్వచరిత్రలో ప్రసాదించబడిన ఈ అనుగ్రహం అన్ని బహుమతులలో ఇది నిజంగా ఒక ఉన్నతస్థానం: మరియ "దయతో నిండి ఉంది". మరియ "దేవుని కుమారుని తల్లి. ఫలితంగా ఆమె తండ్రియొక్క అభిమాన కుమార్తె మరియు పవిత్రాత్మ ఆలయం కూడా. ఉత్కృష్టమైన ఈ బహుమతి కారణంగా దయ, ఆమె స్వర్గంలో మరియు భూమిపై ఉన్న అన్నిజీవులను అధిగమిస్తుంది."

## అధ్యాయం 2 : ప్రభువును నమ్మిన ఆమె ధన్యురాలు

### ఇదిగో నేను ప్రభువు దాసురాలను

ఎలిజబెత్తు శుభాకాంక్షల యొక్క ప్రతిపదం అర్థంతో నిండి ఉంది, ఆమె చివరి మాటలకు ప్రాథమిక ప్రాముఖ్యత ఉన్నట్లు అనిపిస్తుంది: "మరియు ప్రభువు నుండి ఆమెతో మాట్లాడిన వాటికి నెరవేర్పు ఉంటుందని ఆమె నమ్మిన ధన్యురాలు" (లూకా 1:25). ఈ పదాలను దేవదూత యొక్క

సందర్శనలో "అనుగ్రహంతో నిండిన" అనే బిరుదుగా చెప్పవచ్చు. ఈ రెండు గ్రంథాలు ఒక ముఖ్యమైన మరియ శాస్త్ర అధ్యయనమునకు చెందిన విషయాన్ని వెల్లడిస్తున్నాయి, అవి మరియ గురించిన నిజం, క్రీస్తుని కార్యం నిజంగా ఆమె ఉనికిలో ఉంది, ఎందుకంటే ఆమె నమ్మింది. దేవదూత ప్రకటించిన పరిపూర్ణ అనుగ్రహం అంటే దేవుడిచ్చిన వరం. సందర్శనలో ఎలిజబెత్తు ప్రకటించిన మరియ విశ్వాసం, ఈ దేవుని బహుమతికి నజరేతు కన్య ఎలా స్పందించిందో సూచిస్తుంది. "ఇదిగో నేను ప్రభువు దాసురాలను. నీమాట ప్రకారం అది నాకు జరుగునుగాక" (లూకా 1: 38). మరియ ఫియట్ – అంగీకారం– "నీ మాట ప్రకారం అది నాకు జరుగునుగాక"– దైవీక రహస్యాన్ని సాధించడానికి మానవ స్థాయిలో నిర్ణయాత్మకమైనది.

మరియ విశ్వాసాన్ని అబ్రాహాముతో పోల్చవచ్చు, మీ పునీత పౌలు "విశ్వాసంతో మాతండ్రి" అని పిలుస్తాడు (రోమీ 4:12). దేవుడు బయలుపరచిన రక్షణ వ్యవస్థకు, అబ్రాహాము విశ్వాసం పాత ఒడంబడిక యొక్క ఆరంభం: ప్రకటనలో మరియ విశ్వాసం కొత్త ఒడంబడికను ప్రారంభిస్తుంది. అబ్రాహాము "నిరీక్షణకు ఆధారమేలేనప్పుడు అబ్రాహాము విశ్వసించి నీరీక్షించెను. కనుకనే ఎన్నియో జాతులకు తండ్రి అయ్యెను." (రోమీ 4:18), కాబట్టి, మరియ ప్రకటనలో, తన కన్యత్వాన్ని ప్రకటించిన తరువాత, శక్తిద్వారా మరియు పవిత్రాత్మ యొక్క శక్తిద్వారా, ఆమె దేవదూత యొక్క ద్యోతకం ప్రకారం దేవుని కుమారునికి తల్లి అవుతుంది: "అందుచేత ఆ పవిత్ర శిశువు దేవుని కుమారుడు అని పిలవబడును." (లూకా 1:35).

## దేవునితో ఒంటరిగా

ఆరంభంలో మరియ విశ్వాసం యొక్క చర్య చాలా సులభం మరియు దానిని కూడా పెద్దగా పట్టించుకోలేదు. ఆమె మెస్సీయతల్లి అయిన యాకోబు వంశాన్ని శాశ్వతంగా పరిపాలించేరాజు తల్లి కావాలి. నిజమైన విశ్వాసం ఎప్పుడూ ఒకహక్కు లేదా గౌరవం కాదు. దీని అర్థం కొద్దిగా చనిపోవడం,

మరియు ఇది ఆసమయంలో మరియ విశ్వాసం గురించి ప్రత్యేకంగా వర్తిస్తుంది. ఆమె పూర్తిగా తనను దేవుని చేతుల్లోకి సమర్పించుకుంది. ఈ సంఘటన జరుగుతున్నప్పుడు మరియు సంఘటన ద్వారా లేదా చరిత్ర ద్వారా నిర్ధారణకు ముందే ఆమె నమ్మింది. ఆమె మొత్తం ఏకాంతంలో నమ్మింది. మరియ నమ్మింది, ఆమె నమ్మకపోతే ప్రభువు ఆమెలో మనుష్యవతారము ఎత్తేవాడు కాదు మరియు ఎలిజబెత్ ఆమెను ప్రభువు తల్లిగా పలకరించేదికాదు.

మరియ వేరే పదాలను ఉపయోగించలేదు. లూకా ఉపయోగించిన హీబ్రూ మూలంలో ఈపదం ఉన్న "ఆమేన్" అనే పదాన్ని ఆమె ఉపయోగించింది. 'ఆమేన్' అనే పదం ఉపయోగం, దృఢంగా, స్థిరంగా, బలంగా మరియు బాధ్యతగాకట్టుబడి ఉండటం. ఇది విశ్వాసం మరియు విధేయత రెండింటినీ సూచిస్తుంది దేవుడు చెప్పేది నిజమని అది అంగీకరించి దానికి లొంగిపోవటం దేవునికి అవును అని చెప్పటం లాంటిది.

## మనం కూడా నమ్ముదాం

మరియ విశ్వాసం నుండి పుట్టుకొచ్చే వ్యక్తిగత మరియు దైవాంకిత జీవిత చిక్కులను ఇప్పుడు పరిశీలిద్దాం. మరియ "దయతో నిండినది, తాను నమ్మిన దానిని నమ్ముతూ జన్మనిచ్చింది" అని పునీత అగస్టిన్ ఉద్దేశ్యాన్ని వివరించాడు: "మరియ నమ్మింది మరియు ఆమె నమ్మినది ఆమెలో నెరవేరింది. ఆమెలో నెరవేర్చినవి కూడా మనకు ప్రయోజనం చేకూర్చడానికి మనం కూడా నమ్ముదాం." మరియ విశ్వాసం మనలను దేవుని వైపు నడిపిస్తుందని, మన వ్యక్తిగత విశ్వాసం దేవుణ్ణి అంటిపెట్టుకొని జీవించేలా ప్రేరేపిస్తుందని నమ్ముదాం. ఇది మనం చేయవలసిన ఆధ్యాత్మిక వ్యాయామం.

అప్పుడు మనం ఏమి చేయాలి? సమాధానం చాలా సులభం: ప్రార్థన చేసిన తరువాత, మన ప్రార్థన బాహ్యమైన చర్యగా ఉండకుండా, మరియ ఉపయోగించిన పదాలను ఉపయోగించి దేవునికి చెప్పండి: ప్రభువా నేను

ఇక్కడ ఉన్నాను, నేను స్వామి నీ సేవకుడిని: నీ మాట ప్రకారం అది నాకు జరగనివ్వండి! నేను మీ మొత్తం ప్రణాళికకు ఆమేన్ అని, అవును నా దేవా అని చెప్తున్నాను. నన్ను నేను నీకు సమర్పించుకుంటాను అని చెప్పాలి.

## నీతిమంతులు వారి విశ్వాసం ద్వారా జీవిస్తారు

మరియ విశ్వాసాన్ని అనుకరించటానికి మన మందరం పిలువబడుతున్నాము, కాని ముఖ్యంగా గురువులు మరియు విశ్వాసాన్ని ఇతరులకు బోధిస్తున్న వారిని పిలవబడుతున్నారు. దేవుడు చెప్తున్నారు, నీతిమంతుడు తన విశ్వాసం ద్వారా జీవిస్తాడు (హెబ్రీ 2:4; రోమీ 1:17), గురువుల జీవితాలలో ఇది నిజం. గురువుల పని కేవలం మతకర్మలను, దివ్య సంస్కారాలు మరియు సేవలను పంపిణీ చేయడమే కాదు, విశ్వాసాన్ని పెంపొందించడం మరియు దానికి సాక్షిగా ఉండటం కూడా. మరియ ఏవిధంగా ఆత్మలను దేవుని దగ్గరకు చేరుస్తుందో, గురువులు కూడా ఆత్మలను దేవుని దగ్గరకు చేర్చాలి.

ప్రపంచం ప్రారంభించిన సముద్రంలాంటిది, మరియ ప్రారంభించిన విశ్వాసం మేల్కొన్న అందమైన ఓడ నేపథ్యంలో కదిలింది. ఈ మేల్కొలుపులో భాగం చేద్దాం. ఆమెలో నెరవేర్చినవి మనలో నెరవేరడానికి మనం కూడా నమ్ముదాం. ఆనమ్మకంతో విశ్వాసముగల కన్యను ప్రార్థించమని వేడుకుందాం, మా కొరకు ప్రార్థించండి.

# అధ్యాయం 3 : ఇదిగో మీ తల్లి

## మరియ యొక్క మాతృత్వం

మాతృత్వం మొదటి నుండి మరియకు చెందినది, అంటే ఆమె కుమారుడి గర్భం మరియు పుట్టిన క్షణం నుండి. ఆ సమయం నుండి ఆమె “నమ్మినది.” యోహాను సువార్తలో, కానా పెళ్లి సంఘటన యొక్క వర్ణన వాస్తవానికి ఆత్మప్రకారం మరియు శరీరాన్నిబట్టి కాకుండా,

కొత్తరకమైన మాతృత్వం అని స్పష్టంగా తెలుస్తుంది, అంటే మరియ మానవుల కోసం వ్యాకులం చెందడం, ఆమె వారి వద్దకు అనేక రకాలుగా రావడం వారి కోరికలు మరియు అవసరాలు తీర్చడం. కౌన్సిల్లో మనము చదివాము: మానవజాతి పట్ల మరియ యొక్కతల్లి పనితీరు ఏవిధంగానూ క్రీస్తుయొక్క ప్రత్యేకమైన మధ్యవర్తిత్వాన్ని అస్పష్టంచేయదు లేదా తగ్గించదు, కానీ దాని సామర్థ్యాన్ని చూపిస్తుంది, ఎందుకంటే దేవుడు మరియు మనుష్యుల మధ్య ఒకమధ్యవర్తి, ఆ మద్యవర్తే, క్రీస్తుయేసు (1 తిమోతీ 2:5). మరియ ఈ తల్లిపాత్రక్రీస్తు యొక్క గొప్పతనం నుండి ప్రవహిస్తుంది. ఇది అతని మధ్యవర్తిత్వంపై స్థాపించబడింది, ఖచ్చితంగా దానిపై ఆధారపడి ఉంటుంది మరియు దాని నుండి దాని యొక్క సామర్థ్యాన్ని పొందుతుంది. మరియ "అనుగ్రహం మరియు దయద్వారా మాకు తల్లి" అయ్యారు. ఈక్రమంలో ఆమె మాతృత్వం ఆమె దైవిక మాతృత్వంనుండి ప్రవహిస్తుంది.

కానాలో జరిగిన సంఘటన గురించి యోహాను యొక్కవర్ణన క్రీస్తుయొక్క మెస్సియాని క్కార్యకలాపాల ప్రారంభంలో మరియ శ్రద్ధగల మాతృత్వాన్ని ప్రదర్శిస్తే, అదే సువార్తనుండి మరొక భాగం శ్రమల సమయంలో ఆమె యొక్క రక్షణ ఈమాతృత్వాన్ని ధృవీకరిస్తుంది, అనగా సిలువపై క్రీస్తుబలి, అతని మరణం, పునరుత్తానం ద్వారా సాధించ బడుతుంది. యోహాను సంక్షిప్త వివరణ: "యేసు సిలువ దగ్గర నిలబడిన అతని తల్లి, మరియు అతని తల్లి సోదరి, క్లోపాభార్య మరియ మరియు మగ్దలీన మరియ. యేసు తన తల్లిని, మరియు అతను ప్రేమించిన శిష్యుడు దగ్గర నిలబడటం చూసినప్పుడు, అతను తల్లిని చూసి: 'స్త్రీ, ఇదిగో నీ కుమారుడు' అని చెప్పి, అప్పుడు శిష్యుడితో, 'ఇదిగో, మీతల్లి' అని పలికెను. ఆ సమయం నుండి శిష్యుడు ఆమెను తన సొంత ఇంటికి తీసుకువెళ్ళాడు" (యోహాను 19: 25-27).

## మరియ యొక్క ఆధ్యాత్మిక మాతృత్వం

మరియ మన ఆధ్యాత్మిక తల్లి ఎందుకంటే మనము ఆమె కొడుకు సోదరులము. మరియ మనుష్యుల ఆధ్యాత్మిక తల్లి ఎందుకంటే ఆమె దేవుని తల్లి. ఆమె మాతృత్వం యొక్క పథకం ఒక ఉద్దేశ్యంతో ముడిపడిఉంది. ఆధ్యాత్మిక మాతృత్వం అంటే, ఆధ్యాత్మిక క్రమంలో ఎప్పటికి కన్యక నా తల్లి అని, దీనిని తరచుగా "దయ యొక్క క్రమం" అని పిలుస్తారు.

మరియ మాతృత్వాన్ని కేవలం శారీరక విధిగా పరిగణించకూడదు. ఇది పూర్తిగా మానవ మరియు ఉద్దేశ పూర్వక చర్య, ఇతర మాతృత్వం ఇంతవరకు లేదు. ఆమె మాతృత్వం అనేది ఆమె నుండి ఉచిత ఎంపిక యొక్క ప్రత్యక్ష ఫలితం, దైవచిత్తంగా ఆమెకు స్పష్టంగా వెల్లడించిన వాటిని అంగీకరించడం. ఇది దేవుని ఆజ్ఞకు విధేయత చూపిస్తూ ఆమె ఉద్దేశ పూర్వకంగా చేపట్టిన కార్యం. అందువల్ల ఇది ఆమె సమ్మతిపై ఆధారపడి ఉంటుంది, ఇది సమ్మతిని నిలిపివేయడానికి ఆమె శక్తిలో ఉంది. ఆమె అంగీకారం అనేది దేవుడు ముందే నిర్ణయించిన అద్భుత పద్ధతిలో తల్లి కావడానికి ఒక ప్రయత్నం మాత్రమేకాదు. తన కొడుకు ఎవరో ఆమెకు ఖచ్చితంగా తెలుసు. అతను దేవుడు అవుతాడని ఆమెకు తెలుసు.

## ముగింపు

మరియ నిజముగా క్రీస్తుని రహస్యంలో పాలుపంచుకుంది ఎందుకంటే ఆమె నిజముగా దేవుణ్ణి నమ్మింది మరియు విశ్వసించింది కాబట్టి మనము కూడా దేవుణ్ణి నమ్ముదాం. మరియమాత చూపించిన విశ్వాసాన్ని మనము కనపరుద్దాము.

# 8. శ్రీసభ యాత్రలో మధ్యవర్తిగా దేవుని తల్లి
## (Redemptoris Mater)

– బ్రదర్ గోలి బాలస్వామి



**ఉపోద్ఘాతం:**

పవిత్రగ్రంథములోని పూర్వ నూతననిబంధనలోని వివిధ రచనలు, శ్రీ సభలో వస్తున్న సాంప్రదాయక విశ్వాసాలు, మానవ రక్షణ చరిత్రలో మరియతల్లి నిర్వహించిన కీలకమైనపాత్రను స్పష్టంగా వివరిస్తాయి. శ్రీసభ తొలిదశ నుంచి విశ్వాసులు శ్రద్ధగా ధ్యానిస్తూ వస్తున్న ప్రామాణిక పత్రాలు – ఏసు ఆవిష్కరించిన సంపూర్ణ సత్యవేదకాంతిలో " రక్షకుని మాతగా" ఒకస్త్రీమూర్తి పోషించిన పాత్ర ఎంత ఉదారవైనదో వెల్లడించాయి, మరియ మాత యదార్ధతత్వాన్ని క్రమక్రమంగా వెలుగులోకి తెచ్చాయి. అదేవిధంగా క్రీస్తుప్రభువు ద్వారా రక్షణ భాగ్యాన్ని నమ్మకముతో నిరీక్షించేవారు రక్షణ భాగ్యాన్ని నిఖరంగా పొందగలిగే వారైన పేదలలో, దీనాత్మలలో తొలిపంక్తిలో నిలువగల సౌజన్యమూర్తి మరియమాత.

### 1. శ్రీసభ – దేవుని ప్రజలు

**శ్రీ సభ యొక్క రహస్యం**

సృష్టి ఆరంభంలోనే సత్య శ్రీసభ తండ్రి దేవుని మనోఫలకం మీద మనోహరమైన ఊహాచిత్రంలా నిలిచి ఉండేది. ఈ ఊహా చిత్రానికే దేవుడు

యిస్రాయేలీప్రజల చారిత్రక క్రమంలోఒకనిర్దిష్టమైన రూపానిచ్చి ఊపిరిపోశాడు. ఆవిధంగా పూర్వ నిబంధనకాలంలోనే శ్రీసభ నిర్మాణానికి శంఖుస్థాపన జరిగింది. పవిత్రాత్మ ఆగమనంతో శ్రీసభ వ్యవస్థాపన జరిగి, దైవజనసంఘ ప్రస్థానం ఆరంభమయింది. లోకాంత్యం నాటికి శ్రీసభ సుదీర్ఘలౌకిక యాత్ర విజయవంతంగా ముగుస్తుంది.

దేవునిప్రణాళిక ప్రకారమే- సుతుడైన సర్వేశ్వరుడు మనమధ్య అవతరించాడు. తండ్రి భగవానుడే తన కుమారుని మన కోసం పంపించాడు. ఏలయన, కుమారదేవుని ద్వారా మనమంతా తనకు దత్తపుత్రులం కావాలని సృష్టి ఆదిలోనే దేవుడు నిశ్చయించుకున్నాడు. అందువలననే మనలను ప్రత్యేకంగా ఎన్నుకున్నాడు. తండ్రి అభీష్టాన్ని నెరవేర్చడంలో భాగంగానే క్రీస్తు ప్రభువు -పరలోకానికి చెందిన దేవుని రాజ్యాన్ని భూలోకంలో ఆవిష్కరించాడు. తనకు సంబంధించిన నిగూఢ సత్యాలన్నింటినీ మనకు వెల్లడించారు. తనఆత్మ సమర్పణం ద్వారా మనకు ముక్తి భాగ్యాన్ని ప్రసాదించాడు, లోకాన్ని రక్షించాడు. ఆరక్షకుడైన క్రీస్తు రాజ్యమే - ఈశ్రీసభ.

సిలువపై మరణించిన క్రీస్తు హృదయ గాయంనుంచి స్రవించిన రక్తము, నీరు- శ్రీసభ ఆరంభానికి, వికాసానికీ సంకేతాలుగా నిలుస్తాయి (యోహాను 19:34). శ్రీసభ సాక్షాత్తూ క్రీస్తు దేహం. శ్రీసభ వ్యవస్థాపన జరిగిన విధానాన్నిపరిశీలిస్తే- దానిని గూఢతత్వమేమిటో స్వరూప స్వభావాలేంటివో కొంత వరకు మనకు బోధపడతాయి. యేసు తన సువార్తా ప్రబోధంతోనే శ్రీసభ నిర్మాణానికి శ్రీకారం చుట్టాడు. (మత్తయి 4:17, మార్కు 1:15).

## దేవుని ప్రజలు

దేవునికి భయపడుచు, సత్ప్రవర్తన కలవాడు ఏజాతివాడైనను దేవునకు అంగీకారయోగ్యుడే. ఈ పలుకులు అన్ని కాలాలకు, అన్ని తరాలకు, అన్ని జాతుల మానవులకూ వర్తిస్తుంది. అంటే, లోకంలోని మంచివారు సహృదయులందరు దేవుని అనుగ్రహానికి పాత్రులవుతారు. అయితే-

మానవులలో ఎవరో కొందరువ్యక్తులను ఎంపికచేసుకొని వారిని అనుగ్రహించడం ముక్తిభాగ్యాన్ని ప్రసాదించడం దేవుని ప్రణాళిక కాదు. మానవులందరినీ పరస్పర సౌదర బాంధవ్యంగల సంఘంగా సమీకరించి వారిని శుద్ధీకరించి తన రక్షణ భాగ్యాన్ని అనుగ్రహించాలన్నది ఆయన పావన సంకల్పం.

యిర్మియ (33:31–34) ప్రవక్త ప్రవచించినట్లే, యేసుప్రభువు తన రక్తతర్పణంతో నూతన నిబంధనము నెలకొల్పాడు. దేవుడు ప్రత్యక్షంగా ఎన్నుకొన్న యూద జాతీయులే కాక, అన్యజాతుల మానవులందరినీ యేసుప్రభువు ఏక జాతీయులుగా పరిగణించాడు. వీరు రక్తసంబంధం ద్వారా సజాతీయులు, పరస్పరం సోదరులూ అవుతారని వారే నూతన దైవ ప్రజలు అని పిలిచాడు. ఈ నూతన దైవ ప్రజలు– క్రీస్తు ప్రభువును విశ్వసించువారు, భౌతిక బీజము నుండి గాక సజీవమును శ్యాశ్వతమును ఆగు దేవుని వాక్కు ద్వారా నూతన జన్మము పొందినవారు. భౌతికదేహం నుండి గాక, పవిత్రాత్మ ద్వారా పునర్జీవము పొందినవారు. ఈ నూతన ప్రజలు ఎన్నుకొనబడిన జాతి, రాచరికపు గురుకులం, పవిత్రమైన జనము. ఒకప్పుడు వీరు దైవ ప్రజలు కారు, కాని ఇప్పుడు వీరు దేవుని ప్రజలు.

ఈ దైవ జన సంఘానికి నేడు క్రీస్తు ప్రభువే శిరస్సు. రక్తసంబంధం కారణంగా ఒకే జాతిగా మారిన ఇస్రాయేలీ ప్రజలు, ఈజిప్టు దాస్యం నుంచి విముక్తులై నలభై యేళ్లపాటు ఎడారిలో సంచార జీవనం గడిపిన ఇస్రాయేలీయులు ఆనాడే దేవుని శ్రీసభగా పిలువబడినారు. ఈ యుగంలో నూతన ఇస్రాయేలు ప్రజలు కూడ క్రీస్తు శ్రీసభగా పిలువబడుతున్నారు. నిజానికి క్రీస్తు ప్రభువే ఈ నూతన దైవ ప్రజా సంఘాన్ని (శ్రీసభను) తన రక్తాన్ని ధారపోసి సంపాదించుకున్నాడు. తన రక్త ధారలతో మూల్యం చెల్లించి కొనుగోలు చేసిన భక్తజన సంఘమిది.

## దేవుని అనుగ్రహాల ఆవిష్కరణలో మరియతల్లియే శ్రీసభ

దేవుని అనుగ్రహాలను ఈ లోకంలో ఆవిష్కరించడంలో మరియతల్లి పాత్ర ఏంటి? అని మనం ఒక్కసారి ఆలోచించినట్లయితే. తండ్రి దేవుడు ఆదిలో ఈ ఆవిష్కరణకు నాంది పలికారు. దేవుడు తన కుమారుని పంపాడు కాని, అతనికి ఓ దేహాన్ని సిద్ధం చేయడానికి ఓ జీవి( స్త్రీ) స్వచ్ఛంద సహకారాన్ని కోరాడు. అందుకోసం తన కుమారునికి మాతృమూర్తి అయ్యేందుకు యిస్రాయేలు ప్రజల కూమార్తెనొకామెను అనాది నుంచి దేవుడు ఎంపిక చేశాడు. ఆమె పేరు మరియమ్మ. తన కుమారునికి తల్లి అవడానికి దేవుడు ఏవ సంతతిలో నుంచి కన్య మరియమ్మను ఎంపిక చేశాడు. అనుగ్రహ పరిపూర్ణురాలు మరియ, విమోచనా ఫలాల్లో అత్యుత్తమ ఫలం. ఆమె తన తల్లి గర్భంలో పడిన క్షణం నుంచే అది పాపపు మరక సోకకుండా పూర్తిగా దేవుడామెను పరిరక్షించాడు. అంతేకాదు, జీవితాంతం వరకు ఏలాంటి వ్యక్తిగత పాపానికి పాల్పడక విశుద్ధ జీవనం సాగించిందామె. అందుకనే, 1854 వ సంవత్సరంలో 9 వ భక్తినాధ పాపుగారు నజరేతు మరియ జన్మపాపము లేక జన్మించిందన్న వేద సత్యమును వెల్లడి చేశారు. ఈ విధంగా దేవుని రక్షణకార్యంకి తన విధేయించడం వలననే ఆమె దేవుని అనుగ్రహాల ఆవిష్కరణలో శ్రీసభ అయింది.

## 2. శ్రీసభ మరియు క్రైస్తవులందరి ఐక్యత

## శ్రీసభ వ్యవస్థ - స్థాయి బేధాలు

శ్రీ సభలో వివిధ స్థాయీ భేదాలను స్వయంగా క్రీస్తు ప్రభువే ఏర్పరిచాడు. దైవ ప్రజలకు నాయకత్వం వహిస్తూ శ్రీసభపాలనా వ్యవహారాలను చక్కబెట్టడానికి కొందరినీ, శ్రీసభ విస్తరణకు కృషిచేయడానికి ఇంకొందరినీ, విశ్వాసుల సంఖ్యాబలాన్ని పెంచడానికీ, క్రైస్తవ సంఘాల సమగ్ర వికాసానికి తోడ్పడేందుకు మరి కొందరినీ ఏంపిక చేస్తూ- శ్రీ సభలో వివిధ స్థాయిలను కల్పించాడు. ఈ స్థాయీ భేదాలు దైవజన సంఘ

సంక్షేమానికీ సర్వతోముఖాభివృద్ధికి తప్ప, విశ్వాసుల మధ్య భేదాలను సృష్టించడానికి ఉద్దేశించినవి కావు.

శ్రీ సభ పాలనలో వివిధ పదవులు నిర్వహించే వారు– ప్రభువు తమకు ప్రసాదించిన పవిత్రమైన అధికారాన్ని సాటి సోదరుల సేవకు శ్రేయస్సుకు వినియేగించాలే తప్ప స్వార్ధ ప్రయెజనాలకు దుర్వినియోగం చేయతగదు. దేవుడు తనకు అప్పగించిన లోక రక్షణ ధర్మాన్ని తన శిష్యులకు అప్పగించడం ద్వారా నూతన దైవ ప్రజా సంఘానికి ఆయన అంకురార్పణ చేశాడు. అపోస్తులుల నేతృత్వంలోనే శ్రీసభను నిర్మించాడు, శ్రీసభ పాలనా పగ్గాలను వారికే అప్పగించాడు. అపొస్తులుల వారసులైన పిఠాధిపతులే లోకాంత్యం వరకు తన శ్రీ సభకు కాపరులుగా వ్యవహరించారన్నది ప్రభు క్రీస్తు పావన సంకల్పం. వీరి ద్వారానే ప్రధాన యాజకుడైన క్రీస్తు ప్రభువు– విశ్వాసుల మధ్య సంచరిస్తూ ఉంటాడు.

## సామాన్య క్రైస్తవులు

సామాన్య క్రైస్తవుల జీవన నేపధ్యాన్ని విభిన్నమైన జీవన స్థితిగతులను వారు నిర్వర్తించవలసిన ప్రత్యేకమైన సేవా ధర్మాలను దృష్టిలో ఉంచుకొని వారి గురించి మహసభ మరింత లోతుగా చర్చించదలచుకుంది.

శ్రీసభ పురోగమనానికి వికాసానికీ సామాన్య క్రైస్తవులు ఏవిధంగా తోడ్పుడుతున్నారో, క్రైస్తవ గ్రహస్థులుగా వారు నిర్వహించే పాత్ర ఎంత ప్రధానమైనదో, కతోలిక సంఘాల కాపరులైన పీఠాధిపతులకు గురువులకు స్పష్టంగా తెలుసు. అంతేకాదు–క్రీస్తు ప్రభువు తమను ఎన్నుకొని అధికార బాధ్యతలను అప్పగించినది ఒంటరిగా తమంతట తామే లోక రక్షణ ఉద్యమాన్ని నడపడానికి కాదు, అన్న సత్యం కూడ గురు వర్గానికి తెలుసు.

ప్రభు క్రీస్తు సంకల్పం ప్రకారం అభిషిక్తులైన పీఠాధిపతులు, గురువులు ప్రధానంగా సామాన్య కతోలిక విశ్వాసులకు కాపరులుగా సేవల

నందించాలని. అలాగే విశ్వాసులకు పవిత్రాత్మ ప్రసాదించే విశిష్ఠవరాలను, శక్తి సామర్థ్యాలను సకాలంలో గుర్తించాలి, ప్రోత్సహించాలి. అలాగే, తమ తమ జీవన స్థాయికీ శక్తియుక్తుల అనుగుణంగా సామాన్య క్రైస్తవులు శ్రీసభ ఉమ్మడి. క్రీస్తు దివ్యదేహంలో అంతర్భాగాలైన విశ్వాసుల మధ్య, శ్రీసభ సభ్యుల మధ్య ఎలాంటి అసమానతలకూ అవకాశం లేదు. యూదుడని, అన్యుడని లేదు. బానిసని, స్వతంత్రుడని లేదు. స్త్రీయని, పురుషుడని లేదు. ఏలయన, క్రీస్తు యేసునందు అందరును ఒక్కరే.

## పవిత్రతకు పిలుపు

శ్రీసభ పవిత్రమైనది. శ్రీ సభకు ఈ పవిత్రత సాక్షాత్తూ క్రీస్తు ప్రభువు ద్వారానే సిద్ధిస్తుంది. శ్రీసభను తన వధువుగా స్వీకరించి, ఆమెను శుద్ధీకరించడం కోసం ఆత్మ సమర్పణం కావించుకున్నాడు క్రీస్తు ప్రభువు. కావున శ్రీ సభలో సభ్యులైన ప్రతి ఒక్కరు వారు పాలకవర్గంలో పీఠాధిపతులు, గురువులుగానీ, వారిపాలనలోగ క్రైస్తవ విశ్వాసులుగానీ అందరూ పవిత్ర జీవనం గడపడానికి సమర్థులై బద్ధులై ఉన్నారు. ఆత్మశుద్ధీకరణకు పిలువబడుతున్నారు. ప్రభువు తన శిష్యులలో ప్రతి ఒక్కరినీ పవిత్ర జీవనం గడపమని కోరాడు. పరలోకమందున్న మీ తండ్రి పరిపూర్ణుడైనట్లే మీరును పరిపూర్ణులగుదురుగాక (మత్తయి 5:48).

అంతేకాదు, మానవులందరికి ప్రభువు తన పవిత్రాత్మ ప్రసాదించి, ఆత్మప్రేరణతో అందరూ తండ్రి దేవుని తమ హృదయముతోను, పూర్ణ ఆత్మతోను, పూర్ణ మనస్సుతోను, పూర్ణ శక్తితోను ప్రేమించి సేవించడానికి తోడ్పడుతారు (మార్కు 12:30). అలాగే, ప్రభువు తమను ప్రేమించునట్లు తాము ఒకరినొకరు ప్రేమించుకోవడానికి పవిత్రాత్మ సహాయపడుతారు.

## యాత్రిక శ్రీసభ

క్రీస్తు యేసు ద్వారా మనం శ్రీ సభలో సభ్యులమయ్యాం, శ్రీసభ సభ్యులౌగానే మనం పవిత్ర జీవన భాగ్యాన్ని పొందుతున్నాం. మహిమా

న్వితమైన మోక్షావరణంలో ప్రవేశించాకనే శ్రీసభ పరిపూర్ణత్వాన్ని పొందుతుంది. సృష్టిలోని సమస్తమూ నూత్నీకరింపబడేది కూడా అప్పుడే.

దేవుడు సంకల్పించిన మానవజాతి పునరుద్ధరణం, విశ్వసృష్టి నూత్నీకరణం ఇప్పటికే క్రీస్తు ప్రభువు ద్వారా ఆరంభమై నిర్విఘ్నంగా కొనసాగుతున్నట్లు మనం గ్రహించగలుగుతున్నాం. ప్రభువు పవిత్రాత్మను పంపడంతో ఆరంభమైన ఈ పునరుద్ధరణ నూత్నీకరణ ప్రక్రియలు, శ్రీ సభలో నేటికి ఆవిఘ్నంగా కొనసాగుతూనే ఉన్నాయి.

## మరియ మాత

ఆయన మానవులమైన మన కొరకును, మన రక్షణ కొరకును, పరలోకము నుండి దిగివచ్చి పవిత్రాత్మ ప్రభావము వలన కన్య మరియమ్మ ద్వారా మనుజావతారము దాల్చెను. మానవ రక్షణ ప్రణాళిక ఇది దేవుడు సిద్ధం చేసిన రక్షణ ప్రణాళిక, పుణ్యవతి కన్య మరియ, దేవమాత మంగళవార్త చెప్పిన తరుణంలో దేవుని వాక్కును మనసారా స్వీకరించి, తన హృదయంలోను తన దేహంలోను పదిలపరచుకొని, లోకానికి నవ జీవాన్ని అనుగ్రహించింది, కనుకనే ఆమె దేవమాతగా, రక్షకునిమాతగా గుర్తింపును పొంది తరతరాలుగా గౌరవింపబడుతొంది. కనుకనే, ద్వితీయ వాటికన్ మహసభ- శ్రీ సభకు సంబంధించిన మౌళిక సిద్ధాంతాన్ని వివరించే సందర్భంలోనే – శ్రీసభకూ మరియమాతకు మధ్యగల సాన్నిహిత్యాన్ని స్పష్టంగా ప్రకటించింది. దైవానుగ్రహుడైన క్రీస్తు ప్రభువు మనుజావతారం దాల్చుటంలోను, మానవ రక్షా మహత్కార్యాన్ని కొనసాగిస్తోన్న, ప్రభు దివ్యదేహం అయిన శ్రీసభ ఆవిర్భావంలోను మరియమాతకు గల పాత్రను వివరించింది. ఆ దేవమాత, క్రీస్తు ప్రభు జనని, మానవులందరి మాతృమూర్తి. ముఖ్యముగా విశ్వాసులమాత మరియపట్ల, రక్షణ పొందిన ప్రజలకుగల బాధ్యతల గూరించి కూడా మహసభ స్పష్టమని సత్య ప్రకటనం చేసింది.

మానవ రక్షణ ప్రణాళికలో మరియమాతపాత్ర, క్రీస్తు ప్రభువు ద్వారా రక్షణభాగ్యాన్ని పొందగలమనే నమ్మకముతో నిరిక్షించేవారు, రక్షణభాగ్యాన్ని నిఖరంగా పొందగలిగే వారైన పేదలలో దీనాత్ములలో తొలి పంక్తిలో నిలువగల సౌజన్యమూర్తి మరియమాత. లోక రక్షణ మహత్కార్య సాధనలో మరియమాతకూ– కుమారుడు యేసుక్రీస్తుకూ మధ్యగల సాన్నిహితం, సహాభాగస్వామ్యం, ఎలాంటివో యేసు జీవితంలోని కీలకమైన ఘట్టాలన్నింటి లోనూ స్పష్టంగా వెల్లడవుతూనే వచ్చింది. అంటే, కన్య మరియ దైవ కుమారుని గర్భాన దాల్చిన క్షణం నుంచి, ఆయన సిలువ మరణం వరకు జరిగిన ప్రధాన ఘట్టాలన్నీ, మానవోద్ధరణంలో ఈ తల్లీ తనయులు నిర్వర్తించిన పాత్ర ఎంత ప్రముఖమైనదో తెలియజెబుతాయి.

## 3. యాత్రిక శ్రీసభలో మరియ తల్లి స్తోత్ర గీతం

### మరియ తల్లి దేవునికి కృతజ్ఞత

మరియమాత తన స్తుతి గీతంలో “నా ఆత్మ ప్రభువుని మహిమ పరుస్తుంది”, అని కృతజ్ఞతతో ప్రారంభించారు. నా ఆత్మ ప్రభువును, ఆరాధిస్తుంది, స్తుతిస్తుంది మరియు గౌరవిస్తుంది. మరియతల్లి మొట్ట మొదట వ్యక్తి దేవునికి తనను తాను పూర్తిగ అర్పించుకోవడంలో మరియు దేవుని పనిలో భాగస్వామి. అందువలననే, ఆమె ఇలా ప్రకటిస్తుంది. బలవంతుడు నా యడల గొప్ప కార్యలు చేశాడు. ఆయన పేరు పవిత్రుడు, అని. ఆమె మాటలు ఆత్మానందాన్ని ప్రతిబింబిస్తాయి. ఇది ప్రకటించడం కష్టం. ‘నా ఆత్మ నా రక్షకుడైన దేవునిలో ఆనందింస్తుంది. నిజమే దేవుని గురించి లోతైన సత్యం మరియు మనిషి యొక్క మోక్షం క్రీస్తులో మనకు స్పష్టంగా తెలుస్తుంది. తండ్రి దేవుడు అబ్రహాముకు మరియు అతని సంతానానికి చేసిన వాగ్ధానం తనలో నెరవేరుతుందని ఆమెకు తెలుసు. క్రీస్తు తల్లిగా ఉండటం మొత్తం రక్షణ ప్రణాళిక అని ఆమెకు తెలుసు.

## మరియ తల్లి దేవుని స్తుతించుట.

రెండవ భాగంలో మరియతల్లి దేవుని స్తుతించటం గురించి తెలుపుతుంది. మొదటిలో ఆమె భూసంబంధమైన ప్రయాణాన్ని దేవుని తల్లి యొక్క నమూనగా మార్చింది. ఆమె స్తుతిగీతం యొక్క మాటలను నిరంతరం తన మనస్సులో పునరావృతం చేసుకుంది తర్వాత. దేవుడు దయగలవాడు, ఏందుకంటే అతను పాపాన్ని ద్వేషిస్తున్నాడు కానీ, పాపిని ప్రేమిస్తున్నాడు. అతని దయ అనంతమైనది, మరియు బలహీనమై పడిపోయినవారి పట్ల ఆయన చూపిస్తున దయ, కరుణ ఆమోఘం, అనిర్వచనీయం. మనం తరచూ పాపం చేసినప్పటికీ, దేవుడు మనలను ఇంకా ప్రేమిస్తున్నాడు. ఆయన ప్రేమ మనం పాపం కన్నా గొప్పది. మనం పాపము విడిచి పవిత్రంగా జీవించాలని ఆయన కోరుకొంటున్నాడు.

## ముగింపు

శ్రీసభ అనుభవం ప్రకారం, విశ్వాసం ప్రకారం, మరియమాత వహించే మధ్యవర్తిత్వం కూడా ద్వితీయ శ్రేణికి చెందినదే. మరియమాత మధ్యవర్తిత్వం ద్వారా, ఆ తల్లి వాత్సల్యంతో అందజేసే ఆధ్యాత్మిక సహాకారం ద్వారా, విశ్వాసులందరు ఏకైక మధ్యవర్తి లోక రక్షకుడైన క్రీస్తు ప్రభు సాన్నిహిత్యాన్ని పొందగలరన్నది శ్రీసభ విశ్వాసం ఆశాభావం. మరియమాత శ్రీ సభకు మాత్రక మాత్రమేకాదు, మార్గదర్శి కూడా. ఆమె అడుగు జాడల్లోనే, శ్రీసభ తన ఆధ్యాత్మిక జీవన యాత్రను కొనసాగిస్తుందనడంలో ఎంత మాత్రము అతిశయొక్తి లేదు.

# 9. మరియ ఆధ్యాత్మిక మాతృమూర్తి- మధ్యవర్తిత్వం
## (Redemptoris Mater)

– బ్రదర్ లక్కా హృదయరాజు



ప్రపంచంలో యేసు సువార్తా బీజాలు వెదజల్లబడిన ప్రతిచోటా, మరియమాత పట్ల భక్తిప్రపత్తులు అంకురించాయి. జాతి, మతం, ప్రాంతం, భాష తదితర తారతమ్యాలకు అతీతమై, ప్రపంచమంతటా ఆమె పట్ల భక్తిభావం ప్రజ్వరిల్లింది. ఆమె కీర్తి మహిమలు విశ్వమంతటా వేనోళ్ళ పొగడబడుతున్నాయి. తల్లి జీవానికి మూలం. జీవన స్రవంతి. దైవకార్యాన్ని ఈ లోకంలో కొనసాగించే ప్రేమమూర్తిగా, అన్ని మతాలు తల్లిని కీర్తిస్తాయి. మాతృత్వానికో ప్రత్యేక స్థానమిచ్చి గౌరవిస్తాయి. మనిషి పుట్టి ఎదగటానికి తన రక్త మాంసాలతో ప్రేమానురాగాలను కలగలిపి ధారబోసే మాతృమూర్తిని పొగడని కావ్యము లేదు. చెప్పని చరిత్ర లేదనవచ్చు. మానవజాతి మనుగడలో మాతృమూర్తికి అంతటి మహోన్నత స్థానం ఉంది. ఈ అనంత సృష్టిలోని సమస్త జీవరాశిలో దేవుని తర్వాత అత్యున్నత స్థానం, ఘనత పొందిన వ్యక్తి మరియమాత ఒక్కరే.

అది నుండి కతోలిక సంప్రదాయంలో మరియమాత విశిష్టస్థానం కలిగి ఉంది. కతోలికులు ఆమెను సహస్రనామాలతో, ఎన్నెన్నో బిరుదులతో కీర్తిస్తున్నారు. ఆమె పేర ఎన్నో పండుగలను, ఉత్సవాలను కొనియాడు తున్నారు. ప్రపంచమంతటా ఆమె పేరట ఎన్నో పుణ్యక్షేత్రాలు, మందిరాలు వెలిశాయి. అంతేగాక కతోలిక దైవార్చన, సాంఘిక ఆరాధన, ఇతర సాంప్రదాయకమైన ఆచార వ్యవహారాల్లో ప్రభు యేసుక్రీస్తు తర్వాత

మరియమాతకు ప్రముఖ స్థానం ఇవ్వబడుతోంది. కతోలికుల హృదయాల్లో చెక్కుచెదరని మహోన్నత మాతృస్థానంలో ఆమె ప్రతిష్ఠింపబడి ఉందన్నది అక్షర సత్యం.

## 1. మరియ ప్రత్యేక మధ్యవర్తిత్వం

మరియ ఓ మాతృమూర్తి. మధ్యకాలంలో మరియమాత పట్ల భక్తి ఈ రీతిలో కొనసాగటానికి కొంతవరకు కూడా కారణమని చెప్పవచ్చు. "క్రీస్తు శాస్త్రం" క్రీస్తు దైవ స్వభావం, మనుష్య స్వభావం రెండూ కలిగివున్నాడని క్రీ.శ. 451 వ సంవత్సరంలోనే "కాల్సెదోన్ సమావేశం" నొక్కి చెప్పింది. అయితే ప్రజలు యేసు మనుష్యస్వభావం కన్నా ఆయన దైవ స్వభావానికే అధిక ప్రాధాన్యత నిచ్చారు. "వాక్కు మనుష్యావతారం ఎత్తి మనతో నివసించెను" (యోహాను 1:14). కాని, పాపం మినహా ఆయన అన్నిటిలో మనవలెనే ఉండెను (2 కొరింతీ 5:21; హెబ్రీ 4:15) అనే అంశానికి ప్రాధాన్యత తగ్గించి, క్రీస్తు మానవులు అందుకోలేనంత ఎత్తులో మహోన్నత అంతస్తులో, పరలోక సింహాసనంపై దైవ మహిమలో ఆసీనుడై వుండే దేవుడు – అని భావిస్తూ, ఆయన మనవలెనే మనమధ్య జీవించిన విషయాన్ని విస్మరించారు. ఆయన దైవత్వానికే, దైవ మహిమకే అత్యంత ప్రాధాన్యత నిచ్చారు.

కాబట్టి దేవుడు అంటే నీతి – న్యాయములతో నిష్పక్షపాతంగా వ్యవహరించి పాలించేవాడు. తప్పులు చేసేవారిని కఠినంగా శిక్షిస్తాడని, ఆయనకు పాపం ఆ గిట్టదు గనక పాపాత్ములైన మానవులు నేరుగా దేవున్ని ఆశ్రయించటం శ్రేయస్కరం కాదని భావించారు. అందువల్ల దేవునితల్లి అయిన మరియమాత మనిషే కాబట్టి. ఆమెకు మానవుల సాధకబాధకాలు బాగా తెలుసుకాబట్టి ఆమె మానవుల బలహీనతలపట్ల ఓర్పు ప్రదర్శిస్తుందని, మానవీయదృష్టితో భావించారు. ఈ విధంగా దేవునికి మానవులకూ మధ్యవర్తి 'యేసు'అయితే మానవులకూ 'మరియమాత' మధ్యవర్తిత్వం వహిస్తుంది. అనే భావన వచ్చింది. ఈ నేపథ్యంలోనే – "మరియ ద్వారా యేసు వద్దకు

వెళ్ళుదము" "సకల అనుగ్రహములకూ మధ్యవర్తి మరియ" అనే నినాదాలు వాడుకలోకి వచ్చాయి.

## మరియ మాతృత్వం మనందరికీ తల్లి

కతోలికులు మరియమాతను తమ స్వంత తల్లిగా భావిస్తూ ప్రేమాభిమానాలతో ఆమెను ఆశ్రయిస్తున్నారు. గౌరవవందనాలు, స్తోత్రాలు చెల్లిస్తున్నారు. అవసరాల్లో ఆమె సహాయాన్ని అర్థిస్తున్నారు. తమ ప్రార్థనా కీర్తనల్లో నోరార "అమ్మా, తల్లి, మాతా" అని అనురాగంతో పిలుస్తూ ఆలపిస్తున్నారు. "మరియ మనకు తల్లి" అని బైబిల్ సూటిగా, బాహాటంగా చెప్పటంలేదు. కాని, యేసు సిలువపై వ్రేలాడుతున్నప్పుడు తన తల్లిని తాను ప్రేమించిన శిష్యునికి తల్లిగా ఇచ్చాడు (యోహాను 19:25,27). ఆ శిష్యున్ని ఒక వ్యక్తిగా కాకుండ యేసును అనుసరిస్తోన్న ప్రతి ఒక్కరికి ప్రతి రూపంగా భావిస్తే, మరియమాత ప్రతి క్రైస్తవునికి, క్రైస్తవురాలికి తల్లి అవుతుంది అని కతోలిక సాంప్రదాయం వివరిస్తోంది. 2వ శతాబ్దంలో శ్రీసభ పెద్దలు కొందరు మరియమాతను ఏవతో పోల్చారు. సకల మానవాళికి మొదటి తల్లితో ఏవ. కాబట్టి అదే విధంగా మరియతల్లి కూడా విశ్వాసులందరికీ తల్లి అవుతుంది. "మరియమాత జీవించే వారందరికి తల్లి" అని 4వ శతాబ్దంలో పునీత ఎఫిఫెనస్ అన్నారు. అదే విధంగా మరియమాత క్రీస్తు సంబంధీకు లందరికి తల్లి" అని పునీత అగుస్తీనుగారు ప్రకటించారు.

15వ శతాబ్దం నుండే పాపుగారలు మరియమాతను "క్రైస్తవులందరికి తల్లి" ప్రకటించారు. రెండవ వాటికన్ సమావేశం "మరియ క్రైస్తు తల్లి. ప్రత్యేకంగా విశ్వాసులకు తల్లి" అని ప్రకటించింది (శ్రీసభ ప్రకరణ సంఖ్య-59). మరియమాతను క్రైస్తవులకు మాత్రమే గాక, మానవాళికంతకూ తల్లిగా ప్రకటించటం వాటికన్ సమావేశం యొక్క ప్రత్యేకత.

## శ్రీసభలో మరియ మధ్యవర్తిత్వం

ద్వితీయ వాటికన్ సభ మూడవ సమావేశం సందర్భంగా, నవంబరు 21వ తేదీన, 6వ పాల్ పోపుగారు, మరియమాతను "శ్రీసభకు తల్లి"గా

ప్రకటించారు. "పరిశుద్ధ కన్యమరియ మహిమకోసం, మన ఊరటకోసం, ఆమెను శ్రీసభకు తల్లిగా, క్రైస్తవులందరికీ తల్లిగా ప్రకటిస్తున్నాను" అని పాపుగారు ప్రకటించారు. ఈ ప్రకటనను కతోలికుల్లో అధికశాతం ఆనందంగా ఆహ్వానించి అంగీకరించారు. అయితే కొందరు వేదపండితులు, ప్రొటెస్టంటులు, అమెను గొప్పగా భావించటం తగదని, అది తప్పు అని విమర్శించారు.

అయినప్పటికీ మరియమాతను 'శ్రీసభకు తల్లి' అని పిలిచేందుకు ఆధారంగా యోహాను సువార్తలోని రెండు సంఘటనలను చూపించారు (యోహాను 2:1-11, 19:26, 27). ఒకటి: శ్రీసభ యేసు దేహమయినప్పుడు, ఆయనకు "తల్లి అయిన మరియమాత ఒక విధంగా శ్రీసభకు కూడా 'తల్లి' అవుతుంది. రెండు: మరియమాత శ్రీసభకు ఒక "మాదిరి - మాతృక". అంటే శ్రీసభ స్వరూప స్వభావాన్ని మరియమాత తనలో ప్రతిబింబించుకొంది. శ్రీసభ గుణానికి, కర్తవ్యానికి ఎదురులేని ఆదర్శంగా, మాతృకగా నిలుస్తోంది. ఆమెనుండే శ్రీసభ తన అపోస్తోలిక పిలుపును తెలుసుకున్నది. తన ఇహలోక జీవితంలో మరియ సాటిలేని మేటి శిష్యురాలిగా యేసును సంపూర్ణంగా అనుసరించింది. కాబట్టి "క్రీస్తును పూర్తిగా అనుసరించడంలో ఆమె శ్రీసభకు మార్గదర్శిగా, మాతృకగా నిలుస్తోంది" అని పాపుగారు తేటతెల్లంగా వివరించారు.

## సువార్తలో మరియ మాతృత్వం

కతోలిక సంప్రదాయంలో మరియమాతను నాల్గురకాలుగా "తల్లి" అని సంబోధిస్తారు. "యేసుతల్లి" అని సువార్తలు తెల్పుతున్నాయి. "దేవుని తల్లి" అని ఎఫేసు సభ ప్రకటించింది.

ముందుగా - దేవదూత ప్రకటించిన మంగళ వార్త"ను ఆలకించిన మరియు వెనువెంటనే తన బంధువురాలైన ఎలిజబేతమ్మను సందర్శించడానికి బయలుదేరి వెళ్తుంది, మరియను చూడగానే ఎలిజబేతమ్మ ఆనంద పరవశురాలై "స్త్రీలందరిలో నీవు ఆశీర్వదింప బడిన దానవు... ధన్యురాలను

అని కీర్తిస్తుంది. ఎందుకంటే – మానవ రక్షకుడు అవతరించబోతున్నాడనీ, లోక రక్షణకై దేవుడు చేసిన వాగ్దానం నెరవేరబోతున్నదని ఎలిజబేతమ్మ ప్రగాఢ విశ్వాసం. దానికి తోడు – రక్షణ గడియలు అసన్నమయ్యాయనడానికి సంకేతంగా – ఎలిజబేతు గర్భంలో ఉన్న శిశువు – రక్షకుని కోసం మార్గం 'సరళం' చేయబోయే బప్తిస్త యోహాను – గర్భవాసంలోనే " ఆనందముచే గంతులు వేశాడట (లూకా 1:41–45).

అందుకే ప్రతి క్రైస్తవుడు విశ్వాసంలో ఎదిగి అభివృద్ధి చెందడానికి మరియు జీవితం ఆదర్శప్రాయమౌతుంది. "శ్రీసభ తల్లి" అని పిలవాలని 6వ పాల్ పావుగారు ఆదేశించారు. మరియమాత మానవులందరి తల్లి అని భావిస్తు "తమ తల్లిగా" ఎంతో మంది ఆమె పట్ల చిరకాలంగా భక్తి ప్రపత్తులు కనబరుస్తున్నారు. ఈ నాలుగు భావాల గురించి వరుసక్రమంలో కొంత పరిశీలిద్దాం. అయితే వీరివాదనకు ప్రతికూలమైన చక్కని సమాధానం నూతన నిబంధనలో కన్పిస్తుంది "దేవుడు తన కుమారుని ఒక స్త్రీ ద్వారా పంపెను" (గలతో 43 అ యేసు యొక్క మనుష్యావతారం గురించి అపోస్తలు పౌలు స్పష్టంగా చెప్పారు. "మరియ కుమారుడు" అని మార్కు (6:3) రాశాడు. నాలుగు సువార్తల్లోనూ "ఆయన తల్లి" (మత్తయి 12:46, 13:55, మార్కు 3:31, లూకా 2:34, 48, 518; యోహాను 2:5:19:25) గా సంబోధింప బడింది. అపోస్తలిక విశ్వాసప్రకటన కూడా " పవిత్రాత్మ ప్రభావము వలన కన్య మరియమ్మ ద్వారా మనుష్యావతారము ఎత్తైను" అని యేసు జననం గురించి తెల్పుతోంది. ఈ విధంగా క్రైస్తవ మత ఆవిర్భావ కాలం నుండే మరియమాత "యేసు తల్లిగా అంగీకరింప బడింది.

## రక్షణ చరిత్రలో మరియమాత మధ్యవర్తిత్వం

రెండవ శతాబ్దపు భక్తుడు ఇరెనేయుస్ "ఏవ అవిధేయురాలై చావు తెచ్చిపెట్టుకుంది. మనకూ చావు కలిగించింది. కాని మరియు దూతవాక్యానికి విధేయురాలై రక్షణం సంపాదించుకుంది. నరజాతి కంతటికీ రక్షణం ఆర్జించి పెట్టింది. ఏవ తన అవిధేయత వలన మనకు ఓ వురి తగిలించిపోయింది. మరియు తన విధేయత వలన ఆ వురి తొలగించింది. ఆ తొలికన్య

అవిశ్వాసంతో మనకు ఓ ముడి పెట్టిపోయింది. ఈ మలికన్య విశ్వాసంతో ఆ ముడి విప్పింది" అని వ్రాసాడు. మరియ రెండవ యేవ. ఆ తొలి యేవ మన పతనానికి కారణమైనట్లే ఈ మలియేవ మన ఉద్ధరణకు కారణమైంది. కనుక ఈమె రక్షణమాత.

పవిత్ర గ్రంథంలోని పూర్వ నూతన నిబంధనల్లోని వివిధ రచనలు, శ్రీసభలో అనూచానంగా వస్తోన్న సాంప్రదాయక విశ్వాసాలు- రక్షణ చరిత్రలో మరియు తల్లి నిర్వహించిన కీలకమైన పాత్రను సూచిస్తుంది. పూర్వనిబంధన గ్రంథంలో ఆనాడు ఆదాము ఏవలు పాపం చేశాక శిక్ష విధించిన (దేవుడు) - రాబోయే కాలంలో వారు సైతాను మీద విజయం సాధిస్తారని వాగ్దానం చేసిన సందర్భంలో మరియు ప్రస్తావన ఛాయామాత్రంగా కన్పిస్తుంది (183:15). అలాగే గర్భము దాల్చి ఒక కుమారుని కని ఆ కుమారునికి ఇమ్మానుయేలను పేరు పెట్టబోయే కల కూడా మరియ కన్నది యధార్థమని చెపుతుంది (యెషయా 5:19; మీకా 5:2-1; మత్తయి 1 22-93). రెండవ శతాబ్దపు భక్తుడు ఇరవేయుస్ మాటల్లో ఏవ అవిధేయురాలై చావు తెచ్చిపెట్టుకుంది. మనకూ దానిని కలిగించింది. కాని మరియు దూత వాక్యానికి విధేయురాలై రక్షణం సంపాదించుకుంది. నరజాతికి కంతటికి రక్షణ ఆర్జించిపెట్టింది. కన్యమరియు దైవ కుమారుని గర్భాన దాల్చిన క్షణం నుంచి ఆయన సిలువ మరణం వరకు జరిగిన ప్రధాన ఘట్టాలన్నీ - మానవోద్ధరణలో ఈ తల్లి తనయులు సంయుక్తంగా రక్షణ చరిత్రలో మరియు ఒక ఉపసహకరిని ' గా కర్తవ్యం నిర్వహించినది.

## దైవార్చనలో మరియ మధ్యవర్తిత్వం (కృతజ్ఞతా బలిలో మరియ పాత్ర)

క్రీస్తు యాజక ధర్మాన్ని గురువులు, విశ్వాసులు పంచుకున్నట్లు, దేవుని సౌజన్య మహనీయ గుణాలన్నీ వివిధ స్థాయి భేదాలతో సకల చరాచర జగత్తు మీద ప్రసరిస్తున్నట్లు. ప్రభువుకు మాత్రమే స్వంతమైన 'దైవ- మానవ మధ్యవర్తిత్వం కూడా లోక రక్షా మహోత్కృ్య సాధనలో మానవులు అందించే

సహకార రూపంలో విశ్వాసులందరికీ వర్తిస్తుంది. ప్రభువు ప్రథమ శ్రేణి మధ్యవర్తి అయితే విశ్వాసులు ద్వితీయ శ్రేణి మధ్యవర్తులవుతారు. మరియమాత మధ్యవర్తిత్వం ద్వారా, ఆతల్లి వాత్సల్యంతో అందజేసే ఆధ్యాత్మిక సహాకారం ద్వారా. విశ్వాసులందరు ఏకైక మధ్యవర్తి లోక రక్షకుడైన క్రీస్తు ప్రభువు సాన్నిహిత్యాన్ని సాంగత్య భాగ్యాన్ని పొందగలరన్నది శ్రీసభ విశ్వాసం ఆశాభావం. మరియు యొక్క మాతృత్వం క్రైస్తవ ప్రజలకు అనుభవానికి వచ్చేది రక్షకుని పరమ రహస్యాన్ని కొనియాడు "పరిశుద్ధ విందులో క్రీస్తు కన్య మరియ నుండి పుట్టిన ఆయన నిజమైన దేహము యొక్క సాన్నిధ్యం అందులో ఉంది. ధన్యకన్య భక్తికి కృతజ్ఞతార్చనకును మధ్య నున్న అవినాభావమును క్రైస్తవ భక్తులు ఎల్లప్పుడు గ్రహిస్తునే వచ్చారు. తూర్పు, పడమటి దేశాల దైవార్చనలో ఈ నిజానుబంధం కన్పిస్తుంది మఠవాసుల సంప్రదాయాల్లోను, అధునాతన ఆధ్యాత్మిక ఉద్యమాల్లోను, యువజనులకు ఉద్దేశింపబడిన ఉద్యమాల్లోనూ, మరియు పుణ్య క్షేత్రాల్లోను ఇది కొట్ట వచ్చినట్లు కన్పిస్తుంది. మరియు – విశ్వాసులను కృతజ్ఞతా బలికి (దివ్యపూజకు) నడిపిస్తుంది.

## సకల అనుగ్రహములకు మధ్యవర్తి మరియ

దేవుని దివ్య స్వభావం నుంచి క్రీస్తు ప్రభువు ద్వారా తాను పుణికి పుచ్చుకున్న సౌజన్య కారుణ్య వాత్సల్య సుగుణాలనే మరియు తల్లి మానవ సంతతికి పంచుతూ వారిని పుణ్యమార్గంలో నడిపిస్తుంది. అనగా మరియమాత మహాత్యానికి మూలం క్రీస్తు తన మరణ పునరుర్థానాల ద్వారా ఆర్జించిన దివ్య వరాలే తప్ప మరోకటి కాదు గనుక – భక్తులు నేరుగా ప్రభు సాన్నిధ్యానికి చేరడానికి ప్రభు సాన్నిహిత్యాన్ని పొందడానికి – మరియ మధ్యవర్తిత్వం దోహదకారిగా ఉపకరిస్తుంటే తప్పు అవరోధంగా నిలువదు. క్రైస్తవ విశ్వాసులందరు దేవమాత శరణు వేడుతూ తమ జీవన సమస్యలను ఆశలను అవసరాలను ఆ తల్లికి విన్నవిస్తూ ప్రార్థనా సహాయాన్ని కోరుతున్నారు. మరియ తల్లి – సకల మాతలు పునీతుల కంటే అగ్రశ్రేణి మహోన్నతిని పొందిన పునీతులతో కలసి మానవులందరి కొరకు తన

కుమారునికి నిరంతమూ మొరపెడుతూ, మానవులందరు శాంతి సామరస్యాలతో జీవింప ఆనందంగా ఒకే "దైవజన సంఘంలో చేరి" - పరమ పావనుడైన లేక దేవునికి గౌరవ మహిమలను ఒన గూర్చే వరకు- దైవరాజ్య ప్రణాళిక సంపూర్ణంగా నెరవేరె వరకు మరియమాత ప్రార్ధిస్తూనే ఉంటారు.

## 2. శ్రీసభలో ప్రతి క్రైస్తవుడి జీవితంలో మరియ తల్లి

శ్రీసభలోను ప్రతి ఒక్క క్రైస్తవుని జీవితంలోను మరియు పాత్ర దివ్యమాతృత్వమును వరముగ పొందిన మరియు రక్షకుడును, ఆమె పుత్రుడును అయిన క్రీస్తుతో ఏకమై ఉంది. ఆయన సంపాదించి పెట్టిన అద్వితీయమగు అనుగ్రహములలోను హక్కు దారి అయింది. వీటి ద్వారా శ్రీసభలోనూ సన్నిహిత సంబంధియై సంబంద ఉంది. విశ్వాసము, సోదర ప్రేమ క్రీస్తుతో ఐక్యత కలిగి యుండి సభలో గుర్తింపు నొందిన గొప్ప వ్యక్తిగా వర్ధిల్లిన దేవుని మాత మరియు.

శ్రీసభలో మరియు సన్మానింపబడుతుంది. శ్రీసభ ఆమెను ప్రత్యేక భక్తి భావంతో చూస్తుంది. ప్రాచీన కాలం నుండి కూడ "ధన్యకన్య మరియ దేవుని మోసిన వ్యక్తి" అను పేరుతో గౌరవము నందుకొంటుంది. సకల ఆపదలలోను, అవసరాలలోను విశ్వాసులు ఆమె శరణు జొచ్చి తదేక ప్రార్ధనలు సల్పారు. ఈ భక్తి " శ్రీసభకును - క్రీస్తుని మాతకును మధ్య ఉన్న విశిష్టమైన సంబంధాన్ని బలపరుస్తుంది. ఒక కన్యగాను, తల్లిగాను శ్రీసభకు ఓ నిత్య ఆదర్శమైన వ్యక్తిగా పిలువబడుతుంది.

### శ్రీసభ మాత

దేవుడు ప్రేమమమూర్తి. అతడు ముగ్గురు వ్యక్తులతో గూడిన సమాజం. దేవుడు తన ప్రేమను మానవసమాజానికి అందించాలనుకున్నాడు, అందించాడు. కాని నరుడు దేవుని ప్రేమను ధిక్కరించాడు. పాపం కట్టుకున్నాడు. ఐనా భగవంతుడు కరుణతో పాపపు నరజాతిని రక్షింపబూనాడు. కాని నరజాతి రక్షణ నరజాతినుండే రావాలన్న తలంపుతో

దేవుడు తన కుమారుణ్ణి నరుణ్ణిగా పంపగోరాడు. ఇక ఈ దేవుణ్ని నరుణ్ణిజేసి మన సమాజంలోనికి తీసికొని రాగిన తల్లి ఒక వుండాలి. దేవుడు ఎన్నుకున్న ఆ తల్లియే మరియ. రెండంశాలు విచారిద్దాం. మరియ మంగళ గుణాలన్నిటికీ ఆమె మాతృత్వమే ఆధారం. మరియ మంగళ గుణాలన్నీ శ్రీసభకూ, అనగా మనకూ, అక్షరాలా వర్తిస్తాయి.

శ్రీసభ ఒక కన్యక అని చెప్పగలం. ఎందుకంటే దేవునిమీదగల అకుంఠిత సంపూర్ణ విశ్వాసం, నమ్మకం, సత్యజీవితం ద్వారా కన్యత్వాన్ని కాపాడుతోంది. (శ్రీసభ 64). కన్యత్వం అనేది ఒకరిలో ఉండవలసిన సంపూర్ణమైన గుణం. గనక మన క్రైస్తవ జీవితంలో విశ్వాస కన్యత్వాన్ని అనగా సంపూర్ణ విశ్వాసాన్ని కాపాడుకొనుటలో మనం జాగ్రత్తపడాలి. క్రీస్తుకు మనం నిష్కళంకమగు కన్యవంటివారుగా ఉండాలనేదే ప్రధాన అంశం (2 కొరింతీ 11:2).

## మరియ దైవీక ప్రసార కర్త

బిడ్డలు తల్లిద్వారా తండ్రివద్దకు వెళ్ళేవిధంగా ప్రజలు రాణి ద్వారా రాజుకు తమ అవసరాలు విన్నవించుకునే విధంగా, న్యాయాలు, అయిన దేవున్ని ఆశ్రయించాలంటే కనికరముగల మాతయైన మరియు తల్లి ద్వారానికి వెళ్ళాలి. అనే భావన ప్రజల్లో దృఢపడింది. దీనివల్ల ప్రజల్లో యేసుపట్ల కంటే మరియమాత పట్ల భక్తి విశ్వాసాలు అధికం కాసాగాయి.

**ఆయన చెప్పినట్లు చేయుడు:** మరియ యేసుపై ఆచంచలమైన విశ్వాసం కలిగివుంది. తన విన్నపాన్ని ఆలకించి ద్రాక్షరసంలేని కొరతను తీరుస్తాడని దృఢంగా నమ్మింది. ఆ అకుంఠిత విశ్వాసంతోనే "ఆయన చెప్పినట్లు చేయుడు" అని పనివారికి తెలిపింది. ఐగుప్తులో కరువు సంభవించినప్పుడు ప్రజలందరు ఫరోరాజు వద్దకు వెళ్లి గింజలు కోరారు. రాజు వాళ్ళందరిని యోసేపు దగ్గరికి వెళ్ళి ఆయన చెప్పినట్లు చేయమన్నాడు. ప్రజలు అలాగే చేశారు. వారికి గింజలు లభించాయి. (ఆది 41:55. ఇక్కడ యేసు చెప్పినట్లు సేవకులు చేసారు, నీళ్లు ద్రాక్ష రసముగా మారింది.

**ఇదిగో నీ కుమారుడు:** ప్రియ శిష్యునికి యేసు తన తల్లిని అప్పగిస్తున్నారు. కానా పల్లెలో పలికిన విధంగానే ఇక్కడ కూడా యేసు తన తల్లిని 'స్త్రీ' అనే సంబోధిస్తున్నాడు. సువార్తికుడి దృష్టిలో, మరియ శారీరక సంబంధమైన మాతృత్వముకంటే విశ్వాస బాంధవ్యమైన మాతృత్వం గొప్పది (ప్రాధాన్యమైంది) అని తెలుస్తుంది. తన గడియ రాగానే, యేసు మరణాన్ని స్వీకరించి తండ్రి వద్దకు వెళ్తున్నాడు. ఆయన ఉత్థానం ద్వారా ఉత్పన్నమయ్యే క్రైస్తవ సంఘంలో(సమాజంలో) మరియు చేయనున్న మహత్తర పనులను యేసు మాటలు సూచిస్తున్నాయి. ప్రియ శిష్యుని తల్లి అవుతుంది మరియ. దీని ద్వారా క్రీస్తును అంగీకరించే సహోదరీ సహోదరులు అందరికీ ఆమె తల్లి అవుతుంది.

**ఇదిగో నీ తల్లి:** తన కన్న తల్లిని తన ప్రియ శిష్యునికి తల్లిగా అప్పగిస్తున్నాడు. శిష్యుడు ఆ గడియనుండి ఆమెను స్వీకరించి తన యింటికి తీసుకొనివెళ్ళాడు. ఇది ఆమె యెడల ఆయన చూపిన ప్రేమ, ఆదరణ, శ్రద్ధ మొదలగు వాటిని వెల్లడిస్తుంది. ఈ విధంగా ప్రియ శిష్యునికీ, తల్లి మరియకు మధ్యలో నూతన బాంధవ్యం వికసిస్తుంది. తల్లి తనయుల బంధుత్వంగా మారుతుంది. ఈ నూతన బాంధవ్యంలో ఇద్దరు, ఒకరికొకరు బాధ్యత వహిస్తున్నారు. సరికొత్త కుటుంబాన్ని విశ్వాస సంఘాన్ని ఏర్పరుస్తున్నారు. తొలి శ్రీసభ ప్రతినిధులుగా వెలయుచున్నారు. ఇలా అన్నిటిని నెరవేర్చిన యేసు, తన తర్వాత సిలువ చెంత ఒక క్రైస్తవ సంఘాన్ని. నమ్మకం కలిగిన శిష్యరికాన్ని వదలి వెళ్తున్నారు. ఈ శిష్యులను ఐక్యం చేసేది రక్త సంబంధమైన కుటుంబ బాంధవ్యం కాదు, కాని అది విశ్వాసం, నమ్మకం, ప్రేమ నుండి ఏర్పరుచుకున్న సాంగత్యం. ఇలాంటివారే వాస్తవానికి యేసు బంధువులు (లూకా 8:21) ఇటువంటి శిష్యరికంలోనే ఒక విశ్వాసుల కుటుంబం ఏర్పడుతోంది. ఈ విశ్వాసుల కుటుంబానికి తల్లిగా మరియ వెలయుచున్నది.

## మరియ సహరక్షకి

మరియు మూడుదశల్లో సహరక్షకిగా వ్యవహరించింది. క్రిస్తు జననమందు, కల్వరిమీద, మోక్షంనుండి. ఈ మూడు దశలను క్రమంగా విచారించి చూద్దాం.

మొదట, క్రీస్తు జననమందు మరియ సహరక్షకి. దేవదూత తన సందేహం తీర్చగానే మరియ "నీమాట చొప్పున నా కగునుగాక" అంటుంది. ఆ వాక్యం ఈ నేలమీది నరులు పల్కిన వాక్యాలన్నిటిలోను గొప్పవాక్యం. ఈ వాక్యం ద్వారా పితతోపాటు సుతునితోపాటు మరియు కూడ మనుష్యావతారానికి సమ్మతించింది. ఈ సమయంలో ఆమె మాన లందరికీ ప్రాతినిధ్యం వహించింది. అనగా దేవుణ్ని మానవలోకంలోకి తీసికొనిరావడానికి మనందరి తరపున ఒప్పుకుంది. ఇక్కడ ఆమె చూపిన బాధ్యతా, అంగీకారమూ వారిగొప్పవి. ఆ తల్లి బలికై గొర్రెపిల్లను సంసిద్ధం చేసింది. లోకపు పాపాలకు పరిహారం చేయడం బ కోసమై ఈ గొర్రెపిల్ల సిలువమీద చనిపోయింది. ఈ రీతిగా మరియు క్రీస్తు జననం ద్వారానే మన రక్షణంలో పాల్గొంది. భక్తుడు ఆంబ్రోసు నుడివినట్లు, మరియు రక్షకుడ్డి కనడం ద్వారానే మన రక్షణాన్ని కూడ కంది.

రెండవది, మరియు కల్వరిమీద మన రక్షణంలో పాల్గొంది. ఆమె కల్వరి కొండమీద క్రీస్తుతోపాటు తానూ బాధలు అనుభవించింది. అతని నెత్తుటితో తన కన్నీటిబొట్లను వేళవించింది. అతనితోపాటు తానూ ఇంచుమించుగా చనిపోయింది. తల్లి హక్కులన్నిటినీ విడనాడి క్రీస్తును పరలోకపితకు అర్పించింది. సిలువమీద ఓ బలి అర్పింపబడుతూంటే ఆమె హృదయంలోకూడ ఓ బలి అర్పింపబడింది. ఇలా క్రీస్తును కల్వరి కొండమీద పితకు అర్పించింది. మరియ ఈ యర్పణ ద్వారా క్రీస్తుతోపాటు తానూ మన రక్షణంలో పాల్గొంది. మరియు సహకారం ద్వారా క్రీస్తు స్త్రీ పురుషుల పాపాలకుగూడ పరిహారం చేసినట్లయింది. మరియు తొలిబిడ్డను కన్నపుడు ఏ బాధా అనుభవించలేదు. కాని కల్వరిమీద మలిబిడ్డలమైన మనలను

కన్నపుడు ఎంతైనా బాధ అనుభవించింది. "ఇదిగో నీ కుమారుడు" అని క్రీస్తు నుడివినపుడు, ఆ మాటల ద్వారా జ్ఞానవిధంగా తాను మనకు తల్లి బనప్పుడు, మరియ పుట్టెడు దుఃఖం అనుభవించింది. ఈలా ఆమె బాధామయ మాతగానే మన రక్షణంలో పాల్గొంది. ఇలా క్రీస్తుతోపాటు మన రక్షణంలో పాల్గొనేందుకే మరియ నిష్కల్మషగా పవిత్రురాలుగా పదిలపరచబడింది. తానే పాపాత్మురాలైనట్లయితే మనరక్షణంలో పాల్గొని వుండలేదు. తొలి స్త్రీ పాపాత్మురాలై మన నాశంలో పాల్గొంది. ఈ రెండవ స్త్రీ పునీతురాలై మనరక్షణంలో పాల్గొంది.

మూడవది, మరియు మోక్షంనుండి గూడ మన రక్షణంలో పాల్గొంటుంది. ఆమె ఈ లోకంలో వుండగా నరులకు సాయపడింది. ఆమె సాన్నిధ్యం ద్వారా ఎలిజబేతు గర్భంలోని యోహాను పునీతుడయ్యాడు - లూకా 1,44. ఆమె వేడుదల ద్వారా ప్రభువు కానావూరిలో నీరు ద్రాక్షాసారాయంగా మార్చాడు. యెరూషలేము మీది గదిలో ఆమె శిష్యులు పరిశుద్ధాత్మను పొందాలి అని ప్రార్థనం చేసింది. ఈ భూమిమీద జీవించి వున్నప్పుడు నరులకు సాయపడుతూ వచ్చిన మరియ మోక్షంలో ఉండిమా మనలను మరచిపోతుందా? ఆమె స్వర్గంలో ఉండి ఆరోరాత్రులూ మన రక్ష క్రీస్తును మనవిచేస్తుంది. మనం పిశాచం చేతుల్లో చిక్కుకోకుండా వుండేలా తోడ్పడుతుంది. కావున కావున మరియ సహరక్షకి, రక్షణమాత.

## ఓదార్చు శ్రీసభమాత

శ్రీ సభ యొక్క ప్రత్యకత అనగా శ్రీ సభలో బాధపడుతున్న ఆత్మలను ఉత్తరించు స్థలములో  వున్నా ఆత్మల కొరకు మరియు సకల ఆత్మల కొలం శ్రీ సభ ప్రత్యేక విధముగా ప్రార్ధను సలుపుతుంది అనగా వారు దైవారాజ్యంలో చేరాలని క్రీస్తుని మహిమతో పలు పంచుకొని ధన్యత పొందాలని భూలోక విశ్వాసులు నిత్యం ప్రార్థనలు చేస్తుంటారు కథోలికులు భక్తి అధికం పునీత లూయిస్ మరియే దే మౌంట్ ఫోర్ట్ మాటల్లో "మరియ హస్తముల ద్వారా క్రీస్తునకు పవిత్రార్పణం చేయబడటం" అని తెలిపాడు. మరియతల్లి తన

కుమారుని సిలువ శ్రమలో మరణము లో వేదనతో కల్వరి ప్రయాణం కొనసాగింది తన కుమారునితో పాటు ప్రతి హింసను తన హృదయంలో అనుభవించింది. మరియ భౌతికంగా క్రీస్తుకు తల్లి మాత్రమే కాదు అనగా క్రీస్తుకు ఆధ్యాతిమిక శరీరానికి తల్లి అవుతుంది. ఆమె భూలోక స్వర్గ లోక ప్రక్షాళనలో క్రైస్తవుల తల్లి అవుతుంది.

## ముంగిపు

అనుదిన దైవార్చనగడియలో శ్రీసభ మరియకు ఆలపించు విన్నపములో ఒకటి: రక్షకుని ప్రేమ పూరిత మాత! స్వర్గద్వారము సాగర తరమా పతనమై తిరిగి లేవ యత్నించు నీ ప్రజలను ఆదుకొనుమా? సమస్త మానవాళితో కలిసి పురోగమించి విశ్వాసుల సమూహముతోను మంచి మనుసుగల స్త్రీలతోను పురుషులతోను మరియ శ్రీ సభతో ఏకమై ముందుకు సాగుతుంది అనగా పతనమైన ప్రజలను లేవనెత్తటానికి యత్నిస్తుంది. శ్రీ సభ యొక్క పరమ రహస్యంలోను క్రీస్తుని రక్షణాత్మక పరమ రహస్యంలోను దేవుని ధన్య మాతను చేస్తుంది. మరియ మానవ చరిత్రలోను మానవుని నిత్య పిలుపునకు సంబంధించిన దైవ సంకల్పంలోను భాగస్తురాలు కాబడింది. నేడు ప్రతివ్యక్తి కుటుంబముల జాతుల జీవితాలను తలక్రిందులు చేయు క్లిష్ట సమస్యలలో మరియు తన మాతృత్వముతో వారి మధ్య ఉండి ఆదుకోవటం శ్రీ సభ తిలకిస్తుంది మంచి చెడుగులా మధ్య జరుగు నిర్విరామ పోరాటంలో సతమతమౌతున్న క్రైస్తవ ప్రజలతో మరియ వుంటూ వారికీ సహకారిణిగా కృషి సలుపుతుంది. కావున మరియా మధ్యవర్తిత్వం ద్వారా, ఆ తల్లి వాత్సల్యంతో అందచేసే ఆధ్యాత్మిక సహకారం ద్వారావిశ్వాసులందరు ఏకైక మధ్య వర్తి లోక రక్షకుడైన క్రీస్తు ప్రభు సాన్నిహిత్యాన్ని సాంగత్య భాగ్యాన్ని పొందగలరన్నది శ్రీ సభ విశ్వాసం ఆశా భావం.

# 10. దైవార్చనలో మరియ భక్తి ప్రపత్తులు
## (Marialis Cultus)

– బ్రదర్ నాగిపోగు వినోద్‌కుమార్



## పరిచయం

పునీత ఆరవ పౌలు పాపుగారు ఫిబ్రవరి 2 1974 మరియాలిస్ కుల్తూస్ అనే లేఖను రాసాడు ఈ లేఖ ముఖ్య ఉద్దేశం ద్వితీయ వాటికన్ మహాసభలో కోరిన దైవార్చన సంస్కారాలు అమలు, రోమన్ ఆచారం ప్రధాన పుస్తకాలను ప్రకటిచడం. పరిశుద్ధకన్య మరియపట్ల సరియైన క్రమం మరియు భక్తి అభివృద్ధి ఈ లేఖలో చెప్పబడింది. అదే విధంగా శ్రీసభ ఆరాధనలో పరిశుద్ధకన్య మరియకు ఉన్నపాత్రను తెలియజేయడం జరిగింది. మరి ముఖ్యముగా ఈ లేఖలో పరిశుద్ధ మరియను గురించి కాదుకానీ ఆమె యొక్క భక్తి గురించి చెప్పబడింది.

## మొదటి అధ్యాయము: ద్వితీయ మహాసభ యందు మరియమాత

ఈ అధ్యాయంలో ద్వితీయ మహాసభ తీసుకవచ్చిన కొన్ని సంస్కరణలను మరియు పరిశుద్ధ కన్యమరియ పట్ల భక్తిని దైవార్చన విధానంలో ఆమె పాత్ర గురించి మాట్లాడే ఇతర పత్రాలను గురించి తెలుసుకుందాం.

## ద్వితీయ మహాసభయందు కన్యమరియ మరియు దైవార్చన

దైవార్చనపై ద్వితీయ మహాసభ యొక్క మొదటిపత్రం సక్రోసన్తు

కొంన్సెలిం (Sacrosanctum Concilium), కన్యమరియ భక్తిగురించి పరోక్షంగా ముఖ్యంగ ఈ పత్రంలో మాట్లాడారు. పత్రం మొత్తం కన్య మరియకి సంబంధించిన సూచన దైవార్చన సంవత్సర విభాగంలో కనుగొనబడింది . అది ఏమిటి అంటే క్రీస్తు రహస్యాల యొక్క వార్షికచక్రాన్ని జరుపుకొనేటపుడు, శ్రీసభకు ప్రతేకమైన ప్రేమతో పరిశుద్ధ కన్యమరియను సన్మానించింది, ఆమె క్రీస్తు ప్రభు చేసేపనిలో విడదీయరాని బంధం .దైవార్చన విధానంలో మరియ పాత్ర ఆమె యొక్క పండుగలఫైగాక శ్రీసభలో ఆమెపై ఉన్న ప్రతేకమైన ప్రేమతో గౌరవిస్తుంది. అంతేగాక ఆమెను ఉద్దేశించి రెండవ వాటికన్ పత్రం లూమెన్జెన్సియం ఎనిమిదవ అధ్యయనంలో పరిశుద్ధకన్య మరియభక్తి గురించి చెప్పబడింది. అదేవిధముగా ముఖ్యముగా దైవార్చన సంప్రదాయం గురించి చెప్పబడింది. ఈ సభ క్రైస్తవులందరిని పరిశుద్ధ కన్యయొక్క భక్తి ముఖ్యముగా దైవార్చన ఆరాధనను ప్రోత్సహించ మని హృదయ పూర్వకంగా విజ్ఞప్తి చేసింది.

## రెండవ అధ్యాయం: పవిత్రమైన దైవార్చనలో మరియమాత

దైవార్చన ప్రార్ధనలలో కన్యమరియను జ్ఞాపకము చేసుకుంటూ ఆమె పండుగలను చాలకాలంగా ప్రార్ధన విభాగంలో భాగంగా పేర్కొన్నారు. క్రైస్తవ ఆరాధనలో కన్యమరియ పాత్రభక్తిని ఏవిధముగా కనబడుతుందో ఈ అధ్యాయంలో చెప్పబడినది.

## క్రైస్తవుల ఆరాధనలో కన్య మరియమాత

మరియమాత పాత్రయొక్క ప్రతిపరిశీలన దేవుని ప్రణాళిక మరియు క్రీస్తు రక్షించే పనిలో ప్రారంబమవుతుంది.

క్రైస్తవ ఆరాధన క్రీస్తునుండి దాని మూలాలు మరియు ప్రభావాన్ని తీసుకుంటుంది తిరిగి క్రీస్తులో దాని వక్తీకరణను తీసుకుంటుంది. మరియమాత పట్ల భక్తిపూర్తిగా క్రీస్తుతో సంబంధం కలిగి ఉంది. అలాగే

దేవుని అంతులేని స్వేచ్ఛ సంకల్పంలో సమర్దనను కలిగి ఉంది. పరిశుద్ధ కన్యమరియపట్ల వ్యక్తమయ్యేభక్తి అంతా చివరకు క్రీస్తుకు ఇవ్వబడుతుంది. మరియమాతపట్ల ఉన్న భక్తి మరియు క్రీస్తుతో కలిపే బంధం క్రీస్తును మరియతో ఏకం చేస్తుంది. అదేవిధంగా క్రీస్తు రహస్యాన్ని అన్ని కోణాలలో అన్వేషించడం మరియకు దారితీస్తుంది. దైవ ఆరాధన విధానంలో కేంద్రబిందువు ఐన క్రీస్తునుండి కన్య మరియ ఉనికి తీసుకోబడింది. క్రీస్తు మరియు అతని తల్లిమధ్య ఉన్న సన్నిహిత సంబంధాన్ని వివరించడానికి పవిత్రప్రార్ధనపై రాజ్యాంగంలో విడదీయరాని బంధం అనే పదాన్ని ఉపయోగించారు. అదే పదాన్ని పునీత ఆరవ పౌలు పాపుగారు తన యొక్క పత్రికలో జూన్ 30, 1968లో మరియమాతకు క్రీస్తుకు సంబంధాన్ని వివరించడానికి ఉపయోగించారు.

## దైవార్చనలో మరియమాత భక్తి

మరియామాత భక్తి అంతా క్రీస్తులో కేంద్రీకృతమైవున్నా అది ఒక క్రైస్తవారాధనలో భాగం అధికార ప్రార్ధన విభాగంలో లేదా వెలుపల వ్యక్తికరించబడింది. అది ఏ రూపములో వున్నా మరియమాత భక్తికి ప్రామాణికమైనదిగా ఉండాలంటే ప్రార్ధన స్ఫూర్తితో విస్తరించాలి. పశ్చిమ క్రైస్తవమతం యొక్క మొదటి సహస్రాబ్దిలో మరియు తూర్పు క్రైస్తవమతంలో ఇప్పటి వరకు దైవార్చన మరియు మరియమాత భక్తి బాగా అనుకూలంగా, పరస్పరం సుసంపన్నంగా ఉండేవి. కానీ పాశ్చాత్యదేశాల్లో మధ్యయుగం నుండి దైవార్చన విధానాలకు విభిన్నముగా మరియమాత భక్తి అభివృద్ధిచెందింది.

## దైవార్చన సంవత్సరంలో కన్యమరియ

పరిశుద్ధ కన్యమరియమాతని క్రీస్తు పనికి ఏకంచేసే విడదీయరాని బంధంపై సభ బోధనను రోమన్ ఆచారము యొక్క ప్రార్ధనను తగినంతగా విస్తరించిందని మరియాలిస్ కుల్టూస్ (Marialis Cultus) వివరిస్తుంది,

దైవార్చన సంవత్సరం ఒక సర్వేతో ప్రారంభమవుతుంది: ఇక్కడ క్రీస్తు యొక్క పరమరహస్యాని జ్ఞాపకార్ధంచేస్తూ మనలను ప్రభుచెంతకు చేరుస్తుంది. ఆగమనకాలంలో మెస్సయ్యకోసం ఎదురుచూస్తుంది, క్రిస్మస్కాలంలో దైవికకన్య మరియు రక్షకుని మాతగా పిలువబడుతోంది. అదేవిధముగా డిసెంబర్17 నుండి 24 వరకు మరియు ఆగమనకాల నాలుగోవ ఆదివారం రాబోవు మెస్సయ్య గురించి, కన్య మరియ గురించి చెపుతుంది.

డిసెంబర్ 8 అనేది ఉమ్మడి వేడుక, మరియ నిష్కళంకమాత మరియు రక్షకుని కోసం సిద్ధపాటు, మరియు శ్రీసభ ప్రారంభం. దేవుని తల్లి యొక్క పునరుద్ధరించబడిన గంభీరత మోక్షము యొక్క రహస్యములో మరియమాత పోషించిన భాగాన్ని జ్ఞాపకం చేసుకోవడానికి ఉద్దేశించబడింది. మరియమాత మోక్షరోహణం క్రీస్తుప్రభు పునరుత్తానంద్వారా పరిపూర్ణ ఆకృతిని కలిగి ఉంటుంది, మరియ వేడుకలకు క్రీస్తుతత్వ ప్రాముఖ్యత కలిగి వుంది: అవి మరియమాత తన కుమారునితో సన్నిహితముగా వున్న సంఘటనలు. మరియమాత పుట్టుక మోక్షాన్ని చూచిస్తుంది, సందర్శన ప్రభు దయను ప్రకటిస్తుంది.

## శ్రీసభ దైవారాధనలో మరియమాత ఒక నమూనా

మరియమాత మరియు శ్రీసభ మధ్యసంబంధాన్ని అన్వేషించడానికి వాటికన్ II విభిన్న చిత్రాలను ప్రతిపాదించింది. ఎస్కోటోలాజికల్ (రాబోవుకాల–eschatological) దృక్పధంలో మరియమాత దోషరహిత అని మరియమాత శ్రీసభకు ఒక నమూనాగ పేర్కొనబడి, మరియాలిస్కొల్టుస్ (Marialis Cultus)లో క్రీస్తుకు మరియు శ్రీసభకు మరియమాతకు వున్న సంబంధాన్ని వివరించే కొత్తమార్గాలకు దారితీసింది.

మరియమాత శ్రద్ధగల కన్య, ఆమె దేవుని వాక్యాన్ని విశ్వాసంతో స్వీకరించింది, విశ్వాసం ఆమె విషయంలో దైవీక మాతృత్వానికి ప్రవేశద్వారం

మరియు మార్గం అయింది. వాస్తవానికి ఆమె తన సందేహానికి సమాధానం దేవదూతనుండి అందుకున్నప్పుడు, (లూకా1:34-37) విశ్వాసంతో నిండివుంది, మరియు క్రీస్తును ఆమెగర్భంలో ధరించక ముందే ఆమె మనసులో గర్భం ధరించినప్పుడు ఆవె ఇలా చెప్పింది. "నేను ప్రభుదాసురాలను నీమాటచొప్పున నాకు జరుగునుగాక అనెను" (లూకా1:38). ఆమెకు వున్న విశ్వాసం ప్రభువు ఇచ్చిన వాగ్దానము నెరవేరుతుందని నమ్మిన ధన్యురాలు. ఈవిధముగా తల్లి మరియమాత తన విశ్వాసంద్వారా శ్రీసభకు ఒక నమూనాగా పిలువబడుతుంది.

ప్రార్ధనలో మరియమాత వినయం, విశ్వాసంతో కనిపిస్తుంది, ఆమె వినయవంతమైన ప్రార్ధన మరియమాత స్తోత్రగీతం (లూకా 1:46-55) ఈ గీతంలో దేవుడు ఆమె జీవితంలో చేసిన మేలులకు కృతజ్ఞత చెల్లిస్తూ ప్రార్ధిస్తుంది. అదేవిధముగా కానాపల్లి పెళ్లి విందుప్రార్ధనలో మరియమాత వారి అవసరాన్ని తెలివిగా గ్రహించి తన కుమారునికి చెప్పి అవసరాన్ని పరిపూర్తిచేసినది. అదేవిధముగా మరియమాత జీవితం యొక్క చివరి వర్ణన ఆమెను ప్రార్ధనగా చూపిస్తుంది ప్రారంభ శ్రీసభలో అపోస్తులు నిరంతర ప్రార్ధనలో తల్లి మరియతో కలిసి ప్రార్ధనచేసేవారు. (అపోస్తుల 1:14) తల్లి తన ప్రార్ధన ద్వారా శ్రీసభకు ఒక నమూనాగా ఉంటుంది.

## పరిశుద్ధ కన్యమరియ యొక్క దివ్యబలిపూజలు

మరియతల్లి యొక్క దివ్యబలిపూజలను 1986లో దైవార్చన పుస్తకంలో 46 పూజలు రెండుగా, పూజా పుస్తకం, పఠన పుస్తకంగా ప్రచురించబడింది. దీనిని పునీత జాన్పాల్-II అధికారిక పుస్తకంగా ఆమోదించాడు. ఈవిధముగా మరియతల్లికి సేకరించిన పూజలు, రోమన్క్యాలెండర్, రోమన్మిస్సాల్లోని ఆదేశాలను సవరించవు లేదా మార్చవు లేదా దాని ఉపయోగం తప్పనిసరికాదు. మరియతల్లి పుణ్యక్షేత్రాల కోసం మరియు పరిశుద్ధకన్య స్మారకాన్ని శనివారం రోజున జరుపుకోవాలి అనుకునే సంఘూలకోసం

ఉదేశించబడింది. ఈ క్రింది క్రమంలో ధైవార్చన క్యాలెండర్కాలాలకు అనుగుణంగా ఏర్పాటు చేశారు.

**ఆగమనకాలం**

1. పరిశుద్ధకన్య మరియు ఇశ్రాయేలు కుమార్తె
2. పరిశుద్ధకన్య మరియ సందర్శన

**క్రీస్తుజయంతికాలం**

1. పరిశుద్ధ మరియ దేవుని తల్లి 2. రక్షకునితల్లి

**తపస్సుకాలం**

1. సిలువ క్రింద పరిశుద్ధ కన్యమరియ

**పాస్కయత్తకాలం**

1. పరిశుద్ధకన్య మరియ మరియు క్రీస్తుపునరుత్తానం
2. పరిశుద్ధకన్య మరియ ఆపోస్తులరాణి

**సామాన్యకాలం**

1. పరిశుద్ధ మరియ ప్రభుతల్లి 2. కన్య మరియ కొత్త ఎవ

**ముంగిపు**

ఈలేఖలో ఆరవ పౌలు పాపుగారు రెండు భాగాలూగ చేసి మొదటిభాగంలో దైవార్చనలో ఆమె పాత్ర రెండవభాగంలో మరియ భక్తికార్యాలను చెప్పారు. మొదటిభాగం ఈవిధమై ముగుస్తుయింది పరిశుద్ధ కన్యమరియా క్రీస్తుయొక్క పనిని ఏకంచేయడంలో విడదీయరాని బంధం. ఇది క్రీస్తునుండి మరియకి మరియు మరియ నుండి క్రీస్తుకి మధ్యమధ్య ఉంటుందని దైవార్చనలో మనం చూపించే భక్తి అంతయు క్రీస్తుకి చెందుతుంది అని ఈ లేకలోని మొదటి భాగంలో చెప్పడం జరిగింది.

# 11. పున: ప్రతిష్ఠ మరియ మాత భక్తి కార్యములు
## (Marialis Cultus)

**– బ్రదర్ రామంచ శరత్ కుమార్**



### పరిచయము

జగద్గురు ఆరవ పాల్ పాపు గారు, 1974వ సంవత్సరం, ఫిబ్రవరి 2న, "మరియ మాత పట్ల భక్తి ప్రపత్తులు'' (Marialis Cultus) పేరుతో తన అపోస్తోలిక విశ్వ లేఖను ప్రచురించాడు. ఈ విశ్వ లేఖ పాపు గారు అధికారికంగా ప్రకటింపబడిన పత్రాలలో ప్రధానమైనది. ఆధునిక కాలానుగుణంగా మరియు మాత పట్ల భక్తి మార్గాలను పెంపొందించడానికి, ఈ పత్రం ప్రధాన కారణముగా నిలుస్తుంది. ముఖ్యంగా ఆరవ పాల్ పాపు గారు, ఈ లేఖలో మరియ మాత పట్ల అనుసరించే భక్తిని ఏ విధముగా దేవునిలో నూత్నీకరించుకోవాలో ప్రత్యేకంగా ప్రకటించారు. శ్రీ సభలో మరియ తల్లి పట్ల చూపించే భక్తిని కార్యమును, దైవార్చన ప్రార్థన విధానలతో జతకట్టి పరిశీలిస్తే, ఎలాంటి భేదాలు లేకుండా ఎంతో సామరస్యముగా ఉన్నప్పటికిని, తమ ఉన్నతమైన సలహాలను ప్రకటిస్తూ మనల్ని భక్తి మార్గములో నడుపించుటకు సహకరిస్తుంది. ప్రధానంగా జపమాల మరియు యితర ప్రార్థనలు, భక్తి కార్యములు మరియ మాత యొక్క గౌరవమునకు ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. సామూహిక దైవార్చనలో పాల్గొన్నంత మాత్రాన క్రైస్తవుల ఆధ్యాత్మిక జీవనం పరిపూర్ణమైన వికాసాన్ని సాధించలేదు. అందరితో కలసి ఇలా దైవార్చనా సాంగ్యాలలో పాల్గొనడంతో పాటు ప్రతి క్రైస్తవుడు వ్యక్తిగత ప్రార్థనను కూడా

అలవరచుకోవాలి(Sacrosanctum Concilium 12) ఇటువంటి సత్యాలను శ్రీ సభ తెలియజేస్తునే మరియ మాత పట్ల భక్తిని వివిధ పద్ధతులలో ప్రకటిస్తునే ఉంది.

శ్రీ సభ సంవిధాన పత్రం (Lumen Gentium) ఎనిమిదవ అధ్యాయంలో కతోలిక విశ్వాసులు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. మరియ మాత పట్ల నిజమైన భక్తి భావం కలిగి ఉండటమూ అంటే అర్ధం లేని అనురాగాన్ని ప్రదర్శించటము కాదు. ఇవాళ భక్తిని చూపి రేపటికి విరక్తి చెందెది కాదు. నిజమైన భక్తి భావం, నిండైన విశ్వాసం నుంచి పుడుతుంది. నిండైన విశ్వాసం కలిగి ఉంటేనే, మనం దేవ మాత మహత్యాన్ని గుర్తించగలుగుతాం. మరియు తల్లి పట్ల ఆత్మీయమైన అనురాగాన్ని పెంచుకోగలుగుతాం. అపుడే మనం ఆ తల్లి సద్గుణాలను అనుసరించడానికి మన:పూర్వకంగా ముందుకొస్తాం, ఆ తల్లి అడుగు జాడల్లో నడవడానికి చిత్తశుద్ధితో కృషిచేస్తాం.

## పవిత్ర గ్రంథ మూలము మరియు దైవికమైన స్థాపనము

ఆరవ పాల్ పాపుగారు తన అపోస్తోలిక లేఖలో " మరియ మాత పట్ల ప్రపత్తులు"(1974) మననం చేసుకుంటూ, దేవుని రక్షణ ప్రణాళికలో మానవుని రక్షించే విధనమును ఎంతో చక్కగా వివరించారు. "పరిశుద్ధ గ్రంథానుసారం ఆదికాండము నుండి దర్శన గ్రంథము వరకును రక్షకుని గూర్చిన పరమ రహస్యలను గూర్చి తెలియజేస్తూ, మరియ మాత రక్షకునికి సహరక్షిగా నిలుస్తుంది (Mc30) ఆదికాండము 3:15 " నీకును, స్త్రీకిని – నీ సంతతికిని, ఆమె సంతతికిని మధ్య తీరని వైరము కలుగును. ఆమె సంతతి వారు నీ తల చితకగొట్టుదురు" అని దేవుడు మరియ మాత పాత్రను ప్రకటించాడు. "కాలము పరిపక్వమయినపుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన ఒక స్త్రీ నుండి పుట్టును" (గలతీ 4:4). ఈ వాక్యము ద్వారా రెండవ జాన్ పాల్ పాపుగారు " రక్షకుని మాత" విశ్వలేఖ (1987) ప్రకటించాడు. అదే విధముగా అక్టోబర్ 15, 1997 న " సత్యోపదేశం"ను

గూర్చి ప్రకటిస్తు మరియ మాత భక్తి కార్యములకు మూల రాయిని వేశారు. పునీత పౌలు దేవుని రక్షణ ప్రణాళికను మననం చేసుకుంటు దేవుని కుమారునికి మానవునిగా నజరేతు మరియ ద్వారా గుర్తింపునిచ్చారు.

దేవదూత లోనికి వచ్చి ఆమెతో " అనుగ్రహ పరిపూర్ణురాలా! నీకు శుభము. ఏలినవారు నీతో ఉన్నారు" అనెను( లూకా1:28) అటు పిమ్మట ఎలిశబేతమ్మ ఎలుగెత్తి ఇట్లనెను " స్త్రీలందరిలో నీవు ఆశీర్వదింపబడిన దానవు. నీ గర్భ ఫలము ఆశీర్వదింపబడెను" ( లూకా 1:42) అనే రెండు వాక్యముల ద్వారా "మరియ మాత పట్ల కార్యములను" అనుసరించడం ఆనాది కాలము నుండియే దేవుని దూత చేత ప్రకటించడం జరిగింది. అలాగే దేవుడు మరియ మాతను ఎన్నుకొని అందరిలో ఘనమైన స్త్రీగా తీర్చిదిద్దాడు.

సువార్తలో మరియమ్మ ఎలిశబేతమ్మ సందర్శించిన సందర్భములో మరియమాతను గూర్చి ఎలిశబేతమ్మ పలికిన వాక్యములు రెండవ జాన్ పాల్ పాపుగారు మరియమాత పట్ల భక్తి కార్యములు ప్రకటించడానికి ప్రధాన కారణముగా భావించవచ్చును. మొదటి క్రైస్తవులు మరియమ్మ గారి స్తోత్ర గీతములోని "తరతముల వారు నన్ను ధన్యురాలని పిలిచెదరు" (లూకా 1:48) అనే మాటలను మరియ మాత పెదవుల ద్వారా వచ్చిన వాక్యముల ఆధారముగా, ఆమెలోని గొప్పతనాన్ని భూతరముల వరకు ప్రకటించారు.

శ్రీ సభ సంవిధాన పత్రం (LG) ఎనిమిదవ ఆధ్యాయములో (66) ఎఫేసులో జరిగిన మహాసభ అనంతరం శ్రీ సభలో ఎల్లెడల మరియమాత పట్ల భక్తి భావన మలుపు తీసుకుంది. దేవమాతను గౌరవించడం, దేవమాత పట్ల ప్రత్యేక ప్రేమాభిమానాలను ప్రదర్శించడం, మరియమాత సహాయాన్ని అర్థిస్తూ ప్రార్థన చేయడం, మరియ మాత పుణ్య జీవన మార్గాన్ని నిష్ఠగా అనుసరించడం, ఇదోక "భక్తి సంప్రదాయంగా" స్థిరపడి శ్రీ సభ దశదిశలా వ్యాపించింది.

యేసు తన తల్లితో "స్త్రీ ఇదిగో నీ కుమారుడు" అనెను. ఆ తరువాత శిష్యునితో "ఇదిగో నీ తల్లి" అనెను (యోహాను 19:26-27). "స్వయముగా యేసు ప్రభువే తన శిష్యులకు మరియ మాత మీద ప్రేమను కలిగి ఉండమని ప్రభోదిస్తూ కల్వరికొండ మీద మరియ మాత యెడల భక్తి కార్యములను అమలు పరుచుటకు మూలకారణమయ్యారని" అని రెండవ జాన్ పౌలు పాపుగారు ప్రకటించారు.

## కతోలిక శ్రీసభలో మరియ మాత పాత్ర

కతోలిక క్రైస్తవ శాఖలో మరియ మాత యెడల అత్యున్నతమైన భక్తి కార్యలను చూపించడంలో ముందంజలో ఉంటుంది. మరియ మాతను దేవుని తల్లిగా, దేవుని పాత్రగా అభివర్ణిస్తుంటారు ఎందుకంటే మరియ అనే దేవుని పాత్ర నుండి దేవుడు మానవుడిగా ఉద్భవించాడు. శ్రీ సభలో మరియ మాతకు యిచ్చే ప్రాధాన్యం క్రైస్తవేతర శాఖలను కంటిగింపుగా ఉండవచ్చు అయినా కతోలికులు మరియ మాతను ఆరాధించడం లేదని కేవలం ఆమెను దేవుని తల్లిగా గౌరవిస్తూ, తన కుమారుని మన కోసం ప్రార్థించమని అడుగుతుంటారని గ్రహించ లేకపోవడం గమనార్హం. మరో కోణములో మరియ మాత జీవితమును ధ్యానిస్తే, ఆమె దేవుని ఆజ్ఞను శిరసావహించిన పవిత్ర మూర్తిగా వెలుగొందుతుంది. దేవుని అనుగ్రహం వలన గర్భం ధరించి కుమారుని కనడం ఒకెత్తు అయితే తిరిగి అదే కుమారుని అబ్రాహాము వలె త్యాగం చేయడానికి సిద్ధపడటం ఆమెలోని సద్గుణాలను తెలియజేస్తుంది.

దేవుని ప్రేమతో నింపబడి మరియ కన్యకగానే యేసు ప్రభువుకు జన్మనిచ్చింది. ఆమె పవిత్రమైన జీవితమును జీవిస్తూ, దేవునికి విధేయించి జీవిస్తే, దేవుడు తప్పకుండా పవిత్ర పరుస్తారని నిశ్చయముగా విశ్వసించింది. మరియ మాత యెడల కతోలికులు భక్తి కార్యములు పాటిస్తూ, ఆమెను దేవునికి ప్రియమైన తల్లిగా భావించి, ఆమె ప్రార్థన సహాయానికై ఎంతో మంది ఎదురుచూస్తుంటారు. మరియ తల్లి మానవుల పట్ల చూపించే దయ,

ప్రేమ భవిష్యతులో మనకు విజయ సాధనలుగా మారుతుంటాయి. శ్రీ సభలో మరియ తల్లి గొప్పతనాన్ని పొగడుతూ 13వ లియో పాపు గారు ఈ విధముగా అన్నారు. " మరియ మాత సర్వోన్నతుని ఆనతిని భక్తి శ్రద్ధలతో పాటించారు. అమితమైన ప్రేమతో, వివేచనతో, సహనంతో, ఫలవంతమగు ప్రార్థనలతో మరియ తల్లి తొలి క్రైస్తవులను విశ్వాస మార్గంలో నడిపించారు. ఒక్క మాటలో చెప్పాలంటే – దేవుని ప్రణాళికను పరిపూర్తి గావించిన పుణ్యవతి, పరిశుద్ధ కన్య మరియ మాత.

## వివిధ దశల కన్య మరియ భక్తి కార్యములు

శ్రీసభలో కొనసాగుతు వస్తోన్న "మరియ మాత భక్తి సంప్రదాయాన్ని" మరోకమారు ద్వీతీయ వాటికన్ మహాసభ సాధికారికంగా రూఢి పరుస్తోంది. అలాగే భక్తి జనులకు తగు సలహాలనిస్తూ మరియ మాత పట్ల భక్తి గౌరవాలను వ్యక్తం చేయవలసిన ఆవశ్యకతను పునరుద్ఘాటిస్తోంది. (LG 67).

## త్రియేక పరమైన భక్తి

మరియ మాత పట్ల చూపించే భక్తి కార్యములకు, త్రియేక దేవునికి చూపించే భక్తి కార్యములకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉండాలి. నిజానికి దేవుని ఆరాధించే విషయంలో ఎలాంటి షరతులు లేకుండా మొదటి ప్రాధాన్యం త్రియేక దేవునికి చెందాలి. దైవార్చన ఆరాధనలో తండ్రి దేవునికి ఎంతో ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. అలాగే దైవార్చన ఆరాధనలో ముందుగా త్రియేక దేవునికి సంబంధిచిన భక్తి కార్యలను అవలంభించిన తరువాత శ్రీసభ మరియ మాత, పునీతుల యెడల భక్తి భావాలను వ్యక్తం చేస్తూ గౌరవిస్తుంది. మరియ మాత పాస్కా పరమ రహస్యముల యందు పాలుపంచుకోవడం ద్వారా, సంపూర్ణముగా దేవుని యందు విధేయత కనపరచడం ద్వారా మరియ మాత పవిత్రాత్మ అనుగ్రహాల చేత నింపబడింది.

## క్రీస్తు పరమైన భక్తి

మరియ మాత పట్ల చూపించే భక్తి కార్యములను క్రీస్తు పరంగా ధ్యానిస్తే, అంచచల విశ్వాసం ద్వారా, దైవ విధేయతా గుణం ద్వారా మరియ - దేవుని కుమారునికి జన్మనిచ్చి ధన్యురాలయింది. "పవిత్రాత్మ నీపై వేం చేయును సర్వోన్నతుని శక్తి నిన్ను ఆవరించును". అందుచేత ఆ పవిత్ర శిశువు " దేవుని కుమారుడు అని పిలవబడును" (లూకా1:35) సాకాత్తు పవిత్రాత్మ అనుగ్రహంతోనే మరియ దేవమాత కాగలిగింది.

పూర్వ నిబంధనలో ఏవ సైతాను మాటలను తలదార్చి తపు చేసి పతనమైతే, నూతన ఏవగా మరియమ్మ దేవదూత అందించిన దైవ వాక్కుకు విధేయురాలై విశ్వాసంతో దేవుని మాటకు శిరసావహించడం ద్వారా లోక రక్షకునికి జన్మనిచ్చి లోకానికి జీవప్రదాయిని కాగలిగింది. (LG 63) అందుమూలంగా మరియ మాత పట్ల శ్రీ సభ ఎంతో అత్యున్నతమైన భక్తి భావాలను కనబరుస్తుంది. అలాగే మరియ మాతకు ఇంతటి గొప్ప భాగ్యం క్రీస్తుకు జన్మనిచ్చి, ఆయన యందు సంపూర్ణమైన విశ్వాసం కనబరుచడంలో, శ్రీ సభలో పాటించే భక్తికార్యములలో క్రీస్తుకు తరువాత మరియ మాతను దేవుని తల్లిగా గౌరవిస్తున్నారు.

## శ్రీ సభ పరమైన భక్తి

శ్రీ సభలో మరియ మాత యెడల కనబరిచే భక్తి కార్యాలనుణంగా ధ్యానిస్తే, దేవుని తల్లిగా ఆమెకు యివ్వబడిన స్థానం ఎంతో గొప్పది. ఆమెకు క్రీస్తుకు తరువాత అత్యున్నతమైన స్థానం యివ్వబడింది. శ్రీ సభలో మరియ మాతకు మహత్తకరమైన స్థానమును ఇవ్వడం ద్వారా ఆమెను అభినందిస్తు, మరియ మాతను "శ్రీసభ న్యాయవాది" అని, "సహాయకురాలని", మధ్యవర్తి అని పలు ఉపమానలతో భక్తి పూర్వకంగా సంబోధిస్తుంది. ఇలా మనం మరియ మాతను "మధ్యవర్తి" అని పిలువడం చేత మానవులకు దేవునికి ఏకైక మధ్యవర్తి యేసు క్రీస్తి మహత్యానికి, గౌరవానికి ఎలాంటి హాని కూడా కలుగదని, ఆయన రక్షణ కార్య నిర్వహణంలో ఎలాంటి లోటు

కనిపించదని మనం గ్రహించాలి (LG 62) విశ్వాస్తులందరికి మరియ మాత ఏకైక మధ్యవర్తి, లోక రక్షకుడైన క్రీస్తు ప్రభు సాన్నిహిత్యాన్ని సాంగత్య భాగ్యాన్ని పొందగలరన్నది శ్రీ సభ ఆశాభావం.

## కన్య మరియ భక్తి కార్యముల పట్ల మూడు మార్గ దర్శకాలు

**పవిత్ర గ్రంథ సంబంధమైనది:** మరియ మాత పట్ల భక్తి కార్యములను గుర్తించి క్రైస్తవ ఆరాధనలో క్రైస్తవులు సహజంగా అవలంభించే పద్ధతులను పవిత్ర గ్రంథనుసారంగా కొనసాగించేలా చేయాలి. దైవ పరిజ్ఞానంలో, మరియమాతను గూర్చిన జ్ఞానమును పెంపొందించుకోవడానికి కావలసిన సకల వసతులతో కూడిన పవిత్ర గ్రంథలను, ఇతర దైవీకమైన గ్రంథలను ఏర్పాటు చేయాలి. పవిత్ర గ్రంథమును సాంప్రదాయకముగా కాకుండా పవిత్ర ప్రేరణతో పఠిస్తూ ధ్యానించుకోవాలి. మరియ మాత యెడల భక్తి కార్యములను ఇతర భక్తి క్రియలతో పోల్చి మినహాయింపకూడదు. మరియ తల్లి యెడల చూపించే భక్తి కార్యములు మనలో ఉత్తేజమును, మన జీవితాలకు ఆదర్శమును యివ్వాలి. పవిత్ర గ్రంథములో ఆదికాండము నుండి దర్శన గ్రంథము వరకును పరమ రహస్యలను, మరియ మాత స్థానమును తెలుపుతున్నాయి. పవిత్ర గ్రంథములో మరియ తల్లిని గూర్చి వ్రాయబడిన విషయాలను, ఏ విధముగా ఎన్నుకోవాలో తెలుసుకోవాలి. ముఖ్యంగా క్రైస్తవ ఆరాధనలో, ప్రసంగాల ద్వారా మరియ మాతను గూర్చిన భక్తి కార్యములను ప్రభోదించాలి.

## దైవార్చన సంబంధమైనది

దైవార్చన ఆరాధనలో మరియమాతకు ఎంతో ప్రాధాన్యం ఇవ్వబడింది. వివిధ ప్రాంతాలలో క్రైస్తవ విశ్వాసులు ఆచరించే "జనసామాన్య భక్తి కృత్యాలను (Popular Devotions) తప్పక ప్రోత్సహించాలి. అయితే "ఆయ భక్తి కృత్యాలు" శ్రీ సభ చట్టాలకు విధివిధానలకు అనుగుణంగా అమలు జరుగుతు ఉండాలి. ప్రధానంగా – విశ్వ శ్రీ సభ అధిష్టానం నిర్దేశించిన

భక్తి కృత్యాలను విశ్వాసులందరు ఆచరించాలి. అలాగే – ప్రాంతీయ శ్రీ సభల పరిధిలో ఆయా స్థానిక  పీఠాధిపతుల ఆదేశాల ప్రకారం ఆచరింపబడు, "మరియ మాత భక్తి కృత్యాలకు" సైతం దైవార్చనలో సముచితమైన గౌరవ స్థానముంటుంది. అయితే వాటిని ఆరంభించడానికి, కొనసాగించడానికి – స్థానిక ఆధ్యాత్మిక గ్రంథాలు ఉండాలి. ప్రత్యేకముగా మరియ మాత పట్ల భక్తి కార్యముల విషయాలలో ప్రతి ఒక్కరు కూడా తగిన రీతిలో అమలు జరుగేలా కృషి చేయాలి.

## క్రైస్తవ ప్రపంచ సంబంధమైన

మరియ మాత భక్తి కార్యముల పట్ల శ్రీ సభ క్రైస్తవ ప్రపంచిక శాఖలు ఎంతోగానో కృషి చేస్తున్నాయి. మరియ మాత యెడల చూపించే భక్తి విషయాల పట్ల క్రైస్తవ సమాఖ్య సర్వమత సమ్మేళన విధి విధానములో పెన్ను మార్పులు సంభవించాలి. మరియ మాతను దేవుని తల్లిగా భావించి ఉన్నతమైన భక్తి భావాలను కలిగి ముందుకు నడిపిస్తున్న క్రైస్తవ శాఖలు ఒకే తాటిపై ముందుకు సాగాలి. ముందుగా ప్రత్యేకమైన ప్రేమ భావాలను కలిగి మరియ మాతను గౌరవిస్తున్న కతోలిక సంఘులు, తమ తోటి సహోదరులైన, ఇతర శాఖలతో సఖ్యత భావం కలిగి ఉంటూ పవిత్ర గ్రంథనుసారముగా మరియ మాత యెడల చూపించే భక్తి కార్యములను తెలియజేసి, క్రైస్తవ జీవితంలో మరియ మాత స్థానమును వివరించాలి. కతోలిక సంఘములో పాటించే మరియ మాత భక్తి క్రియలు, ఇతర క్రైస్తవ సంఘాలకు అర్థమైన రీతిలో నిర్వహించేలాగ కృషి చేయడమే ముఖ్య ఉద్యేశము.

## పున:ప్రతిష్ట మరియ భక్తి కార్యములు

ఆరవ పాల్ పాపు గారు మరియ మాత భక్తి కార్యములను తెలియజేస్తు వాటిని ఏ విధముగా పున:వృద్ధికరించుకోవాలో ఈ విధముగా వివరించారు.

## దైవార్చన

ఆరవ పాల్ పాపుగారు నూతన దైవార్చనలో మరియ మాతకు ప్రత్యేకమైన స్థానమును కల్పిస్తూ దేవమాత యెడల భక్తి కార్యములను మరింతగా అనుసరించుటకు ఎంతో కృషి చేశారు. శ్రీ సభ మరియ మాతను దేవుని తల్లిగా గౌరవిస్తుంది, ఆ పుణ్యమూర్తి పట్ల ప్రత్యేక ప్రేమనురాగాలను వ్యక్తం చేస్తుంది ఎందుకంటే తన కుమారుడు నిర్వహించే లోకా రక్షణ మహోత్యార్యానికి తల్లి మరియు సహకరించారు, రక్షణ సాధనలో భాగస్వామినిగా నిలిచారు. దైవార్చన క్యాలెండర్ మరియు మాతకు సంబంధించిన ఉత్సవాలను అన్ని కాలములకు అనుకూలంగా రూపొందించారు. పాపుగారు మారియ మాత యెడల ప్రత్యేకమైన భక్తి కార్యములను నిర్వహించుటకు, ఇతర నూతన భక్తి కార్యములను అమలు పరుచుటకు ఈ లేఖ ద్వారా ప్రోత్సహించారు.

## త్రికాల ప్రార్థన

త్రికాల ప్రార్థనలో ప్రభువు దూత మరియమ్మతో మంగళ వార్త చెప్పెనని ధ్యానిస్తూ ప్రారంభిస్తాము. ఈ ప్రార్థన చాల సులువైనది, ఉదయము, మధ్యాహ్నము, సాయం కాలమున భక్తితో జపించుటకు, జ్ఞాపకపరచుకొనుట లోను ఎంతో మధురముగాను ఉంటుంది. ఈ ప్రార్థనలో మొదటగా మరియ మాత దేవుని యందు కనబరిచిన విధేయతను, తదనంతరం పాస్కాపరమ రహస్యలను ధ్యానించుకుంటూ, పుత్రుడైన సర్వేశ్వరుడు మనుష్యావతా రమును ఎత్తి స్లీవ పాటులను, ఉత్థానము పొందుటను స్మరించుకుంటాము. మనం కూడా దేవుని యందు విధేయతలు, మరియ మాత పట్ల భక్తి కార్యములను, చూపుతు అన్ని కాలములందు సిద్ధపడి ఉండాలనే ఉద్దేశ్యముతో మరొక మారుగా ఈ త్రికాల జపమును ధ్యానించమని పాపు గారు ఈ లేఖ ద్వారా పిలుపునిచ్చారు.

## ఉత్తరీయము

మరియ మాత భక్తి కార్యములలో ఉత్తరీయం ఒకటి. 1251 లో మరియ తల్లి పునీత సైమను స్టోక్ అనే ఆంగ్ల భక్తునికి దర్శనమిచ్చి తన ఉత్తరీయాన్ని ధరించే వాళ్ళు నరకానికి పోరని మాట ఇచ్చింది. ఈ ఉత్తరీయంతో పాటు తల్లి మరియ స్వరూపాలు ధరించడము, చిత్రా ప్రతిమాలు, ఇండ్లలో పెట్టుకొని పూజించడము క్రైస్తవ ఆచారము. వేద పండితులు " మరియ మాత భక్తులు నరకానికి పోరు తప్పకుండా రక్షణం పొందుతారు" అని ప్రకటించారు. గోదుమ రంగు ఉత్తరీయమును ధరించి మరియ మాత ప్రార్ధన సహకారముతో దేవుని దీవెనలను దండిగా పొందుటకు, మరియ మాత యెడల భక్తిని పెంపొందించుటకు కృషి చేస్తుంది.

## జపమాల

జపమాల ప్రార్ధన ద్వారా మనం క్రీస్తు ప్రభుని అనుసరింప ప్రయత్నించినపుడు మనం ప్రత్యేక విధముగా మనల్ని ఆ మరియ మాత మాతృత్వ రక్షణకు అప్పగించుకొంటున్నాము. ఆరవ పాల్ పాపుగారు జపమాలను గూర్చి ఈ విధముగా చెప్పారు, " జపమాల ప్రార్ధన, దైవార్చనా విధానాలకు తోడ్పడుతుందే కాని దీనిని యేమాత్రం అడ్డు రాదు. దైవారాధనలకు జపమాల ఒక చక్కటి, ఉత్తమోత్తమమమైన పరిచయ సాధనంగా ఉపయుక్తమౌతుంది. దైవారాధన సాంగ్యాలకు జపమాల ప్రతి ధ్వనియని చెప్పవచ్చు. దైవారాధనలలో ప్రజలు పూర్తి అర్ధవంతంగా పాల్గొని వారి జీవితాలలో మంచి ఫలితాలు పొందడానికి జపమాల సహకరిస్తుంది". జపమాల జపించి మరియ మాత పట్ల భక్తిన్ని పెంపొందించుకుంటూ, దేవుని దీవెనలను పొందాలని ప్రకటించారు.

## తీర్థయాత్ర

"మరియ మాత పట్ల భక్తి ప్రపత్తులు" ఈ విశ్వలేఖలో మరియ మాత భక్తి కార్యములోని తీర్థయాత్ర గూర్చి ఎంతో చక్కగా వివరిస్తుంది. మరియ మాతకు అంకితమైన దేవాలయలకు వెళ్ళి మరియ తల్లిని కొనియాడటం కూడా ఓ భక్తి మార్గముగా వర్ణిస్తుంటారు. శ్రీ సభ మరియ తల్లి పేరున ప్రదక్షణలు జరుపుతారు. మరియ మాత మనల్ని దేవుని వద్దకు నడిపిస్తారనే నమ్మకాన్ని కలిగిస్తుంది. మరియ మాత పుణ్య క్షేత్రాలను సందర్శించడం ద్వారా మానవుని హృదయంలో రగులుతున్న దైవీకమైన కోరికలు తీర్చబడుతున్నాయి.

## ముగింపు

మరియ మాత దేవుని తల్లిగా మనల్ని తన కమారుని దగ్గరకు నడిపిస్తుంది. మరియ తల్లి మధ్యవర్తిత్వ ప్రార్థన ద్వారా ఎన్నో మేలులు జరుగుతూనే ఉన్నాయి. అందుకే శ్రీ సభ మరియమాతను రక్షకుని మాతగా, వ్యాధి గ్రస్తులకు ఆరోగ్యమాతగా, పాపాత్ములకు శరణమా, అని వివిధ బిరుదులతో, గౌరవిస్తున్నారు. ఆరవ పౌలు పాపు గారు "మరియ మాత దైవ ప్రజలమైన మన తరుపున ప్రార్థిస్తుంది. దేవుని ప్రేమ, కృపావరాలు, ఆదరణ మనకు లభించాలని ప్రకటించారు". మరియ మాత పట్ల భక్తి కార్యములను అనుసరించుటకు కావలసిన మార్గ దర్శకాలను, పునరుద్ధీకరణ కార్యాలను గూర్చి క్లుప్తంగా తెలియజేశారు. మరియ మాత యెడల భక్తిని చాటుదాం. మన జీవితాలను వెలుగుతో నింపుకుందాం.




**భక్త యోహాను ప్రచురణలు**

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం
రామంతపురం, హైదరాబాదు - 500 013. ఫోన్ : 040-27201427, 27200370
e-mail: stjohnshyd2@gmail.com | www.stjohnseminaryhyd.org

Printed at : Jeevan Institute of Printing